ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్ర వారం, డిసెంబరు 05, 2008

ఆరవ సమావేశము, సంపుటము VII, నంబరు 5

సర్వధారి నామ సంవత్సర మార్గశిర శు. 7.

**FRIDAY, THE 5th DECEMBER, 2008**

**SIXTH SESSION, VOLUME VII, NO.5**

**14 AGRAHAYAN, 1930 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## శుక్ర వారం, డిసెంబరు 05, 2008

### విషయ సూచిక


1. ప్రకటన ః

విషయం: 4-12-2008 న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదింపబడిన బిల్లులు, వాటికి సవరణల గురించి.

2. సభా కార్యక్రమము ః

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

4. ప్రకటన ః

విషయం: కార్యక్రమ పట్టికలలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మొదలగు వాటి గురించి (అనుబంధము).

5. సంతాప ప్రతిపాదన ః

విషయం: ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.ఎమ్. గౌస్ గారి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేయడం గురించి.

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

7. ప్రత్యేక ప్రస్తావనలు ః

8. అర్జీల సమర్పణ ః

9. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు ః

విషయం: i) ఎస్.ఇ.జడ్‌లు, సంస్థలు, మరియు కోస్టల్ కారిడార్‌లకు ప్రైవేటు మరియు ప్రభుత్వ భూముల కేటాయింపు గురించి (అనుబంధము).

ii) రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మన రాష్ట్రానికి సంభందించిన వ్యక్తుల అనుమానాస్పద మరణాల గురించి (అనుబంధము).

10. 70 వ నియమం క్రింద ప్రభుత్వ దృష్టికి తేబడిన అంశాలు ః

విషయం: i) రుద్రంకోట - ఆర్లపెంట మధ్య ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ (పోలవరం) పథకంలో డిజైను మార్పు, ఇతర అవకతవకల గురించి.

ii) చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న అప్రంటీస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తక్షణ చర్యలను తీసుకోవలసిన ఆవశ్యకతను గురించి.

11. ప్రభుత్వ బిల్లులు ః

విషయం: i) 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (నాలుగవ సవరణ) బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

ii) 2008, ఆంధ్రప్రదేశ్ విద్య (సవరణ) బిల్లు.
(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

12. ఆరవ సమావేశపు గణాంగ వివరముల పట్టిక ః
(01-12-2008 నుండి 05-12-2008 వరకు)


* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్
## శుక్ర వారం, 05 డిసెంబర్, 2008
## ఆరవ సమావేశపు ఐదవ రోజు

*****

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

ప్రకటన

**04-12-2008 న ఆంధ్రప్రదేశ్ శాసన సభచే ఆమోదించబడిన బిల్లులు, వాటికి సవరణల గురించి**

MR. CHAIRMAN: I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 4th December, 2008."

1. The Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 (L.A.Bill No. 34 of 2008).

2. The Andhra Pradesh Education (Amendment) Bill, 2008 (L.A.Bill No. 35 of 2008) (with Official Amendment)".

The above Bills will be taken up today and the Amendments to the above Bills will be received before 11.30 A.M. today.

సభాకార్యక్రమము

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, అంగన్‌వాడి వర్కర్స్‌పై ఈ రోజు ఉదయం జరిగిన లాఠీఛార్జీపై అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. వాయిదా తీర్మానంపై చర్చకు అనుమతించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ చేరుపల్లి సీతారాములు గారు, ఆ విషయం నా దృష్టికి కూడా వచ్చింది. దానికి సంబంధించిన అంశాన్ని రూల్ 311 క్రింద చేర్చడం జరిగింది, ఎందుకంటే ఆ విషయం లా అండ్ ఆర్డర్ క్రిందకు వస్తుంది. గౌరవ హోం శాఖ మంత్రి గారు ఈరోజు మ.12.30 గంటలకు సభకు వస్తున్నారు. వారు సభలో ఆ విషయానికి సంబంధించి స్టేటుమెంటు ఇవ్వడానికి అంగీకరించారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, సభలో ప్రశ్నలకు సంబంధించి, గత శాసన మండలి సమావేశాల్లోగాని, ప్రస్తుత మండలి సమావేశాల్లో గానీ సభ్యులు వేసిన ప్రశ్నలు అడ్మిట్ అయిన తరువాత, అవి చర్చకు రాకుండా, వాయిదా వేసిన పక్షంలో దానికి సంబంధించిన సమాధానాలు వివిధ శాఖల నుండి అందడం లేదు. ¼ వంతు మాత్రమే సమాధానాలు అందుతున్నాయి. మిగితా ¾ వంతు సమాధానాలు అందడం లేదు. తరువాత చాలా ప్రశ్నలకు ఇంతవరకు సమాధానాలు

అందడం లేదు. దానిపై తమరు అన్ని ప్రభుత్వ శాఖలకు, సంబంధిత మంత్రివర్యులకు సమాధానాలు పంపే విషయంలో ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: I will direct the concerned Minister to communicate the answers to members concerned. He has got discussion in the other house . Now the question No. 2090.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

**CONSTRUCTION OF PROJECTS ON RIVER GODAVARI IN MAHARASTRA**

Q.No. 2 (2090)

Sarvasri Dadi Veerabhadra Rao, Anumula Revanth Reddy and B.Kamalaker Rao.

Will the Minister for Major Irrigation be pleased to state:

a) Whether it has come to the notice of the Government that the Maharastra Government is constructing 11 more projects on River Godavari up stream of Babli Project without permission from the Central Water Commission.

b) Whether the Government is aware that with the construction of the said projects, the farmers in Andhra Pradesh especially the Telangana region will be put to irreparable loss; and

c) If so, the steps taken in the matter.

MINISTER FOR MAJOR IRRIGATION (SRI. PONNALA LAKSHMAIAH)

a) Yes, Sir,

b) If the State of Maharastra draws more than 60 TMC allocated to them, the inflows into SRSP will be affected.

c) The State of Andhra Pradesh has taken up the matter with the Ministry of Water Resources, Central Water Commission and State of Maharastra at different levels to ascertain whether they are within the permitted utilization of 60 TMC.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ చుక్కా రామయ్య గారు, మీ సప్లిమెంటరి వివరించండి.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, బాబ్లీ కేసు విచారణకు వచ్చినప్పుడు, అందుకు సంబంధించి మన రాష్ట్రంలో ఆ విషయమై నియమించినటువంటి న్యాయవాదులు ఎంతవరకు సమర్థవంతంగా కేసును నిర్వహించారనేది, అందుపై సుప్రీమ్ కోర్టు జడ్జి గారి కామెంట్స్ ఏమి వున్నాయో వాటిని గౌరవ మంత్రి గారు చెప్పగలుగుతారా అని నేను మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ రెడ్డి వారి వెంకట్రామారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు allotment of water పై Maharastra and Andhra State under Nizam Sagar up to Pochampadu Project, మంత్రి గారు 60 టి.ఎం.సి.లని చెప్పడం జరిగింది, లేకపోతే 58 టి.ఎం.సి.లని నాకు గుర్తుంది. అయినా పర్వాలేదు, 60 టి.ఎం.సి.లు వున్న సామర్థ్యం మేరకు మహారాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకున్నారా? ఆ మేరకే వారు ఉపయోగించుకుంటున్నారా? వాళ్లు పరిధి మేరకే నిర్మాణం చేపడుతున్నారా, లేకపోతే వాళ్లు పరిధి దాటారా, అందుకు సంబంధించిన వాటర్ రెగ్యులేటరీ కమీషన్ వారి అనుమతి వుందా, లేదా? అనే విషయాలను గౌరవ మంత్రి గారు సభకు వివరిస్తే బాగుంటుందని నేను మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, మొదటిది, మొత్తం గోదావరి జలాల్లో మన రాష్ట్రం వాటా ఎంత? ఇప్పటి వరకు మనం ఉపయోగించుకున్నదెంత? ఇక రెండవది బాబ్లీ ప్రాజెక్టు విషయంలో మన రాష్ట్రానికి సంబంధించిన పార్లమెంటు సభ్యులు ఎవరైనా కోర్టులో కేసు వేస్తే, ఆ కేసులను మీరు ఇంప్లీడ్ చేయకండి, వాటిని రిజెక్టు చేయండి అని ఏమన్నా రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో వాదించిందా? ఒక వేళ వాదించాల్సి వస్తే ఎందు కోసం ఆ విధంగా వాదించాల్సి వచ్చిందో సమధానం తెలుపవలసిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా మూడవ అంశం రాష్ట్ర మంత్రిగారు కేంద్ర జలవనరుల శాఖా మంత్రి గారికి బాబ్లీ విషయమై ఏమైనా ఉత్తరం వ్రాయడం జరిగిందా?

ఉ. 10.10

ఒకవేళ లెటర్ వ్రాస్తే అందులో ఏ ఏ విషయాలు పొందుపరచారు? దానికి కేంద్ర మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఏమిటి? దానిమీద ఏమేమి చర్యలు తీసుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరిలో ఎలోకేట్ చేసిన వాటరే కాదు. It is a clear violation జాతీయ నీటి చట్టాల అన్నింటికి వయలేషన్. అది శ్రీరాంసాగర్ యొక్క సబ్‌మెర్జింగ్ ఏరియాలలో వస్తుంది. మన బోర్డర్‌కు not permitable limits లో వస్తోంది. అందులో సెంటర్ వాటర్ కమీషన్ నిబంధనల ప్రకారం మేం ఒన్ టి.ఎం.సి. ప్రాజెక్ట్‌లు కడుతున్నాం కదా అని ప్రతి చోటా ఒన్ టి.ఎం.సి.ల వాటర్ కడితే పోతుంది. ఇంత క్లియర్ వయలేషన్ ఉన్నప్పుడు ఇంకా దీని మీద ఎందుకింత చర్చ? మనము ఎందుకు చేయలేక పోతున్నాం. స్పష్టంగా, క్లియర్‌గా మనకు అనుకూలంగా ఉంది. ప్రాణహిత గోదావరిలో కలవక ముందు గోదావరిలో నీళ్లే లేవు. ఇదికూడా పోతే ఇక మిగిలింది ఏమి ఉంటుంది? అసలు దీంట్లో చర్చించేది ఏదీ లేనప్పుడు ఎందుకింత ఆలశ్యమవుతోంది?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్ష, మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు కట్టడం వల్ల, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా, నిజాం సాగర్ వాటర్ రాకపోవడం, రైతులకు నీరు అందకపోవడమనే ప్రమాదం ఉంది. అయితే కేంద్రంలో 60 టి.ఎం.సి.ల వాటర్ వినియోగిస్తున్నారు అని చెప్పి మహారాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించినప్పటికీ అసలు మొత్తం ఆనకట్ట కట్టి వాటర్ రాకుండా చేస్తున్న మాట వాస్తవమా? ముఖ్యమంత్రిగారు కేంద్రంలో మన ప్రధానమంత్రితో, మిగతా వారితో చాలా వరకు మనకు న్యాయం జరగడానికి ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవం. దానికి సంబంధించిన వివరాలు మీ ద్వారా మంత్రివర్యులు తెలియచేస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి అపోహ తొలగిపోతుంది. మన రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రయత్నం చేస్తోంది, ఏ విధంగా బాబ్లీ ప్రాజెక్టు వలన నష్టం లేదనే వివరాలు తెలియచేస్తే, రాష్ట్ర ప్రజలకు తెలుస్తుందని, మనకు న్యాయం జరుగుతుందన్న విషయాన్ని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చెన్నాడి సుధాకర్ రావు ః అధ్యక్షా, గోదావరి నది పైన బాబ్లీ ప్రాజెక్ట్ కాకుండా, 11 ప్రాజెక్టులు చూడడం కూడా జరిగింది. అది సి్.డబ్ల్యూ.సి. పర్మిషన్ ఉందా, లేదా? సి.డబ్ల్యూ.సి.కి మన ప్రభుత్వం ఏమైనా లెటర్ వ్రాసి చర్య తీసుకుందా? బాబ్లీ పై కేసుతో ఈ 11 ప్రాజెక్టుల మీద కూడా ఏమైనా కేసు వేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః గౌరవ సభ్యులు చుక్కా రామయ్యగారు, వెంకట్రామి రెడ్డి గారు, రేవంత్ రెడ్డిగారు, నాగేశ్వర్ రావుగారు, మోహన్ రెడ్డిగారు, సుధాకర్ గారు, ఈ ప్రశ్నకు అనుబంధంగా కొన్ని సమస్యలు ప్రస్తావించినారు. ముఖ్యంగా చుక్కా రామయ్యగారు, తరువాత మరొక సభ్యులు వెంకట్రామిరెడ్డి గారు, సుప్రీంకోర్టులో మన న్యాయవాదులు సరిగ్గా వాదించలేదనే మాట ప్రస్తావనకు తీసుకు వచ్చారు. ఇది వాస్తవం కాదు. సుప్రీంకోర్టులో ఇప్పటికి 7 క్లియరెన్సులు జరిగినాయి అధ్యక్ష. దీనికి పూర్వాపరాలు ఏమిటంటే Allocation of water 1490 TMC about 700 TMC is being utilised that is part of the history and all that. కానీ సుప్రీంకోర్టుకి వచ్చిన సందర్భంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున 'పరాశరన్' అని ఒక famous and eminent constitutional expert, Former Solicitor General గా వ్యవహరించిన అతను, గతంలోపల కావేరీ వాటర్ డిస్ప్యూట్ మీద తమిళనాడు తరఫున ఎగైనెస్ట్ కర్ణాటక, కేరళ, పాండిచ్చేరికి వ్యతిరేకంగా వాదించిన పెద్ద మనిషి వాదించారు. అదేవిధంగా 'ఎం. పెరియార్ ' తమిళనాడు తరఫున ఎగైనెస్ట్ కేరళ విజయవంతంగా న్యాయం చేకూర్చిన వ్యక్తి అధ్యక్ష. ఆయన దేశంలో అత్యంత పేరెన్నికగన్న న్యాయవాదిగా పరిగణించబడుతున్నారు. సుప్రీంకోర్టులో జడ్జిలు కూడా ఆయన సలహాలు, సూచనలు తీసుకునేటటువంటి పరిస్థితులు, మధ్య మధ్య డిస్కషన్స్‌లో కూడా ఏర్పడింది. నేను తేది 25-04-2007, 26-04-2007 ఈ రెండు రోజులు కూడా దాదాపు 9 గంటల వాదనలో మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆరు గంటలు ఆయనే వాదించారు అధ్యక్ష. మొత్తం ఇప్పటివరకూ 7 హియరింగ్స్‌లో 20 గంటల 40 నిమిషాలలో దాదాపు 14 గంటలు మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదించారు. ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను కొన్ని అపోహలు మాత్రం రాజకీయంగా సృష్టించబడుతున్నాయి. దురదృష్టం ఏమిటంటే పార్టీల తరఫున ఈ పిటీషన్లు వేసినవారు, వాళ్లు సమర్ధవంతంగా వాదిస్తున్నారనీ, రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదించే వాళ్ళు వాదించడం లేదనే మాట బాగా ప్రచారం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నారు అధ్యక్ష. అది మీరు చేస్తున్నారని కాదు, కొన్ని రాజకీయ పార్టీలు ఈ రకమైన వాదనలు ముందుకు తీసుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం సరైన దృష్టితో చూడడం లేదు, సరిగ్గా వాదించడం లేదు, నీరుగారుస్తున్నదనే ఆరోపణలకు ఊతమిచ్చే విధంగా వాదన చేస్తున్నారు అధ్యక్షా. ఇది వాస్తవం కాదు. ఇప్పుడు ఎవరైతే రాజకీయ పార్టీల తరఫున, టి.డి.పి. తరఫున. టి. ఆర్.ఎస్. తరఫున, అట్లాగే మన కాంగ్రేస్ పార్టీ తరఫున మధు యాష్కీ ఎం.పి. గౌడ్ గారు కూడా దాని మీద పిటీషన్ వేసినారు అధ్యక్షా. ఈ మొత్తంలో ఒకరోజు 10 నిమిషాలు, మరో రోజు 20 నిమిషాలు, మరో రోజు 10 నిమిషాలు, ఒకరోజు అయితే కోర్టుకే రాలేదు. మరో రోజు సీనియర్ అడ్వకేట్లు ఎవరూ రాలేదు, ఈ ముగ్గురి తరఫున కేవలం 10నిమిషాలు, 5 నిమిషాలు, 2 నిమిషాలు మాత్రమే అక్కడ వారి ప్రస్తావన వచ్చింది అధ్యక్ష. అంటే ఈ కేసు విషయంలో తమ వాదనలు వినిపించడానికి సుప్రీం కోర్టు దృష్టికి కూడా మేము వాదిస్తాము అని చెప్పలేనంత స్థాయిలో ఉన్న న్యాయవాదులు 14 గంటలు, 20 గంటలలో రాష్ట్రప్రభుత్వం తరఫున ఒక పేరెన్నికగన్న రాజ్యాంగ నిపుణుడు తరువాత సబ్‌జ్యుడిషియరీగా పనిచేసినతను విజయవంతంగా అంతరాష్ట్ర జల వివాదంలో ఇదివరకే వాదించిన ఒక పెద్ద మనిషిని అపకీర్తి తెచ్చే విధంగా ఈ రకంగా ఒక రాష్ట్ర ప్రభుత్వ వాదన చేస్తున్నారు. ఇంకా ఒక ముఖ్యమైన విషయం అధ్యక్షా, ఇక్కడ వీళ్ళు ఎవరైతే రాజకీయ పార్టీల తరఫున ప్రైవేటు దరఖాస్తులు పెట్టినారో, పిటీషన్లు వేసినారో, అవి మెయిన్‌టైన్ అవుతాయా కాదా అనే వాదనలు పూర్తి కాకముందే, రాష్ట్ర ప్రభుత్వం అన్ని కోణాలలో బాబ్లీ ప్రాజెక్ట్ ఇది న్యాయ పరంగా చెల్లదు, It is a legal Issue, ఇది ఒక ప్రాజెక్ట్ అంతర్భాగంలో మరో ప్రాజెక్ట్ కడుతున్నారు, దీనికి పేమెంట్, నష్టపరిహారం ఇచ్చినాము అనే విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావడంతో, ఈ అంశం సుప్రీంకోర్టులో వాదించాలా, లేదా అనే అంశాన్ని ఇంకా రాష్ట్ర ప్రభుత్వం తేల్చక ముందే రాష్ట్ర ప్రభుత్వం తరఫున గానీ,

రాజకీయ పార్టీల తరపున గానీ ఈ సుప్రీంకోర్టులో వేసిన అంశం, సుప్రీంకోర్టులో వాదించతగ్గదా లేదా అని నిర్ణయం కాకముందే ఈ న్యాయపరమైన అంశాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తుల దృష్టికి తీసుకుపోవడంతో వారు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా నేను ప్రస్తావిస్తున్నాను అధ్యక్షా. ఇటువంటి మధ్యంతర ఉత్తర్వులు సుప్రీంకోర్టులో అంతర్రాష్ట్ర జల వివాదంలో చాలా అరుదైన సంఘటనగా నేను గుర్తు చేస్తున్నాను. ఇది కూడా గోదావరి నది సామాన్య ప్రవాహాన్ని అడ్డుకోకుండా, ఏదైతే గేట్లు అమర్చకూడదని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారో, అది కూడా ఏదైనా గేట్ల నిర్మాణం చేపడితే అది కూడా పూర్తి బాధ్యత మహారాష్ట్ర ప్రభుత్వానిదే అనే మాట కూడా మధ్యంతర ఉత్తర్వులలో ఉన్నదనే విషయాన్ని కూడా గుర్తించమని కోరుతున్నాను. రాజకీయాలు వేరు, న్యాయపరంగా, పరిపాలనా పరంగా, చట్ట పరంగా, రాజ్యాంగ బద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వం ఏ ఏ చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకున్నది. దానికి ఉదాహరణ నా దగ్గర ఈ క్రోనలాజికల్ ఈవెంట్స్ ఇస్తుంది. దాదాపు 65 ఈవెంట్స్ ఈ మూడు సంవత్సరాల కాలంలో అనేక కోణాలలో వాదించి మొదటిసారిగా ఈ దేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిపివేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిన సంగతి కూడా ఇక్కడ ప్రస్తావించకతప్పదు అధ్యక్ష. ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడంలో ఎప్పుడూ కూడా, ఎక్కడా కూడా, ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడానికి, మన రాష్ట్రానికి రావలిసిన చివరి నీటి బొట్టును కూడా రావడానికి చేసే ప్రయత్నంలో రాష్ట్రం ఎప్పుడూ ముందంజలో ఉంటుందనే విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను అధ్యక్ష. అయితే ఇక్కడ ఒక విషయాన్ని దయచేసి గుర్తుంచుకోవాలి. ఇప్పుడు దీనిమీద రిప్లై కూడా అసెంబ్లీలో ఉంది.

ఉ.10.20

ఏది ఏమయినప్పటికీ, ఈ 11 ప్రాజెక్టుల విషయంలో గౌరవ సభ్యులు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చేసిందా అన్నారు. ఇది 65 అంశాలలో ఒక భాగం. గతంలో ప్రధానమంత్రి వద్దకు అఖిల పక్ష నాయకులను గౌ. ముఖ్యమంత్రి నాయకత్వంలో తీసుకువెళ్లినపుడే ఇది అందులో చొప్పించబడింది. 11 ప్రాజెక్టులను అక్రమంగా నిర్మాణం చేస్తున్నదని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, వివరాలు ఇవ్వమని కోరడం, వారు మొదటి రెండు సమావేశాలలో వివరాలు ఇవ్వకుండా దాట వేసిన విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా తెలియజే

అధ్యక్షా, ఇంటర్‌స్టేట్ రివర్ వాటర్ డిస్ప్యూట్ యాక్ట్ 1956లో వచ్చింది. దీనికి 2002లో అమెండుమెంటు తెచ్చారు. It is the duty of the Central Government to maintain data and information about river basins అని ఒక చట్టాన్ని సవరణ చేసి తెచ్చారు. దీనిని 2005 చివరలో కేంద్ర ప్రభుత్వం ఎఫెక్టివ్‌గా గుర్తించింది. దానికి అనుగుణంగా 2006 నుంచి ఈ కార్యక్రమం జరుగుతోంది. మనం ఎన్ని సార్లు ప్రయత్నించినా మహరాష్ట్ర ప్రభుత్వం సమాచారం ఇవ్వలేదు. అలాగే కేంద్ర జల వనరుల మంత్రిత్వ శాఖ మహరాష్ట్ర ప్రభుతాన్ని అభ్యర్ధించినా వారు పూర్తి సమా చారం ఇవ్వడం లేదని ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది కాబట్టే, చివరగా ఈ చట్ట సవరణ ద్వారా వచ్చిన అవకాశాన్ని మన రాష్ట్రమే మొట్టమొదటిసారిగా కేంద్ర ప్రభుత్వ చట్టం 9 ఎ ప్రకారం మహరాష్ట్ర ప్రభుత్వం సమర్పించినా సమర్పించకపో యినా కేంద్ర ప్రభుత్వమే సేకరించి, ఈ వివాదాన్ని నిలుపుదల చేయాల్సిందిగా కోరాము. ఈ దేశ చరిత్రలో మన రాష్ట్రమే మొదటిసారిగా 9 ఎ చట్ట సవరణ కింద కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేయడం జరిగింది. అందులో అనేక విషయాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున 17 మంది పార్లమెంటు సభ్యుల బృందాన్ని గతంలో తీసుకుపోవడం, అదే విధంగా ముఖ్యమంత్రుల సమావేశంలో గౌ.ముఖ్యమంత్రి గారు వారిని కోరడం, ఆ తర్వాత ప్రధానమంత్రిని అఖిలపక్ష నాయకు లతో కలవడం, ఆ తర్వాత వారు ప్రధానమంత్రిని స్వయంగా మళ్లీ కలిసి కోరిన మీదట, తర్వాత రెండు రోజులకే కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ నిర్మాణం ఆపివేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చినప్పటికీ కూడా నిర్మాణం కొనసాగు

తున్న దశలో చిట్ట చివరిగా దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టును ఆశ్రయించవలసిన పరిస్థితి వచ్చింది. మన వాదన చాలా నాయబద్ధంగా వుంది కనుక తుది తీర్పు మనకు అనుకూలంగా వస్తుందనే ఆశ వుంది. బాబ్లీతో బాటే మిగతా వాటిలో కూడా ప్రభుత్వం చట్ట పరంగా తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, సుప్రీం కోర్టు ఏమి వ్యాఖ్యానం చేశారు? ఈ విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తే వారు సుముఖంగా దానిపై రియాక్ట్ అయి, నేను కనుక్కుంటాను అన్నారు. వారు ఏమన్నారో నేను చెబుతాను. మీరు మహరాష్ట్ర తరపున వాదిస్తున్నారా లేక ఆంధ్రప్రదేశ్ తరపున వాదిస్తున్నారా అని స్పష్టంగా పిన్‌పాయింటెడ్‌గా అడిగేరు. ఆ విషయం చెప్పమని నేను అడిగేను. అదే చెప్పకుండా దాట వేశారు. వేరే విషయాలు చాలా చెప్పారు. చెప్పిన వాటికి ధన్యవాదాలు. ఈ విషయం మీద మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : గోదావరి జలాలలో మన రాష్ట్ర వాటాను ఉపయోగించుకున్నది ఎంత అని అడిగాను అది చెప్పలేదు. ఎంపీలు పిటిషన్ను వేస్తే ప్రభుత్వం దానిని తిరస్కరించమని చెప్పిందా లేదా అని అడిగితే దానికీ సమాధానం లేదు. మూడవది, గతంలో రెండు సార్లు మంత్రి గారిని స్వయంగా కలిసి మహరాష్ట్ర గవర్నమెంటు కడుతున్న ప్రాజెక్టుల వివరాలకు సంబంధించి మొత్తం ఎవిడెన్సు పట్టుకెళ్లి మంత్రి గారికి ఇచ్చాం అధ్యక్షా. దాని మీద కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి పిటిషన్ను ఇస్తున్నామన్నారు, దాని మీద చర్యలు తీసుకుంటున్నామన్నారు కానీ ఇంతవరకూ దాని మీద ఏం చర్యలు తీసుకున్నారో కూడా మంత్రి గారు చెప్పలేదు. మేము అడిగేది ఒకటే, ఎంపీల పిటిషన్నును తిరస్కరించమని ఒకవేళ చెబితే, మీ ఎంపీలు ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా వాదిస్తున్నారనుకుని ఒకవేళ ఆ రకంగా చెప్పినా, రేప్పొద్దున్న మహరాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా వాదిస్తున్నారనుకుని ఈ ఎంపిల పిటిషనును తిరస్కరించమని చెప్పారా? మంత్రి గారు చెప్పాలి. ఈ ముగ్గురు ఎంపీలు ఈ రాష్ట్రానికి చెందిన వారు. ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాల గురించి వాదించేవారు. వాళ్ల పిటిషనును ఈ ప్రభుత్వం ఎందుకు తిరస్కరించమని చెప్పేరు? మంత్రి గారిని స్పష్టమైన సమాధానం చెప్పమని చెప్పండి అధ్యక్షా.

MR. CHAIRMAN: Mr. Parasaran is an eminent Advocate. He was called by the A.P .State High Court as Amicus curiae in one of the cases. He is a senior Constitutional Lawyer. He was Attorney General also. In this case, he was engaged for our State.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఈ గోదావరి జలాల ఎలొకేషన్ ఎంత వాడుకున్నామనేది నేను మొదటే చెప్పాను. బచావత్ అవార్డు ప్రకారం మన వాటా 1480 టిఎంసి. ప్రస్తుతం 750 టిఎంసిల వరకూ వాడుకోవడం జరుగుతోంది. ఇందులో కేంద్ర జలవనరుల శాఖా మంత్రికి ఇచ్చిన వాటి గురించి ప్రస్తావించారు. మీరు చెప్పక ముందే, మేము వారికి దృష్టికి తెచ్చాము. 2005 మే నెల నుంచి ఉత్తరప్రత్యుత్తరాలు జరిపి, 65 పర్యాయాలు, ఆ ఈవెంట్స్ ఏమిటో చెప్పమంటే చెబుతాను.

('వద్దు వద్దు' అంటూ పలువురు సభ్యుల నుంచి అభ్యంతరాలు)

ఎందుకు వద్దు? ఏదో ఒక మాట అనేసి, లైవ్ టెలికాస్ట్ ఉందని, ప్రజలు చూస్తున్నారని ఏదో చిత్రీకరిస్తే సరా?

('లైవ్ టెలికాస్ట్ లేదండీ, కౌన్సిల్ ప్రొసీడింగ్సు అసలు టెలికాస్టే కావడం లేదు' అంటూ పలువురు సభ్యులు గట్టిగా అన్నారు.)

పోనీ రేపు వస్తుందని, ప్రభుత్వం చేయడం లేదని ఏదో చెప్పడానికి ప్రయత్నం చేస్తే మంచిది కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ టాపిక్ వచ్చింది కాబట్టి, లైవ్ టెలికాస్ట్ పెట్టించమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాం అధ్యక్షా.

శ్రీ బి. మోహన్ రెడ్డి : లైవ్ టెలికాస్టు వల్ల ప్రయోజనం లేదని అనుకుంటే అసెంబ్లీలో కూడా తీయించెయ్యండి. రెండు సభల్నీ సమానంగా చూడాలి కదండీ.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి, నీ కత్తికి రెండు వైపులా పదునే.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మనది పెద్దల సభ. మనకు లైవ్ టెలికాస్టు అవసరం లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సభ్యులు రేవంత్ రెడ్డి గారు అడిగిన దానికి ...

MR. CHAIRMAN : We will go to the next question. I have given ½ hour time. I will not give more than that.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, I will finish it within one minute. సుప్రీం కోర్టులో న్యాయవాదులను సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఈ రకంగా అన్నారని ఇక్కడ ప్రస్తావించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ మినీ హైడల్ ప్రాజెక్టు కింద ఏదైతే ఇచ్చారో, దాని మీద ఆత్మలింగారెడ్డి అనే ఆయన ప్రైవేటుగా ఇంప్లీడ్ అయ్యాడు సుప్రీం కోర్టులో. ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ రెండు విషయాలు. ఒకటి లీగల్ ఐటెమ్. రెండవది జల వివాదాల అంశం. జల వివాదాల అంశం మీద ప్రైవేటు వ్యక్తులు వేయకూడదని, రాష్ట్ర ప్రభుత్వాలే చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వు ఇచ్చింది, ఆత్మలింగారెడ్డి కేసులో అది ఒక విషయం.

రెండవది, సుప్రీం కోర్టులో జరిగిన సంభాషణ గురించి బయట మనం మాట్లాడుకోవడం గాని, లేదా దాని మీద చర్చించుకోవడం గాని, ప్రొఫెషనలిజమా లేక న్యాయబద్ధమా లేక సాంప్రదాయమా అనేది ప్రశ్నించు కోవాలి. తర్వాత, సుప్రీంకోర్టు జడ్జి తుమ్మిండు, లాయరు నవ్విండు, లేదా ఎవరో దగ్గిండు అని బయటకు వచ్చి ఈ మాటలు మాట్లాడితే ఇది న్యాయమా? వాటి గురించి మాట్లాడి, మీరు బాగా చేయడం లేదని చెప్పి, ప్రచారం పొందడానికి తప్ప, రాజకీయం చేయడం తప్ప, ఇంకోటి కాదు. ఇదెందుకు చెబుతున్నానంటే ...

శ్రీ దాడి వీరభద్రరావు : సభ్యులు మాట్లాడిన దానిని అపహాస్యం, వెటకారం చేస్తున్నారు. ఇది మంచిది కాదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను పూర్తిగా మాట్లాడేక చెప్పమనండి. ఇది వెటకారం కానేకాదు. వెటకారం చేయడం కాదు. I stand by that statement now also.

ఉ. 10.30

(అంతరాయం)

అల్‌మట్టి విషయానికి వస్తే మీ చరిత్ర బయట పడుతుంది. నన్ను పూర్తి సమాధానం చెప్పనీయండి. నేను వెటకారంగా మాట్లాడలేదు. వెటకారంగా చిత్రీకరించే ప్రయత్నం మీరు చేస్తున్నారు. నన్ను పూర్తి చేయనీయకుండా మధ్యలో మాట్లాడడం సాంప్రదాయం కాదు. I am not yielding.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు ఛైర్మన్ గారు మాట్లాడమని పర్మిషన్ ఇచ్చారు. రామయ్య గారు స్వయంగా ఆరోపణ చేయలేదు. సుప్రీంకోర్టు అడ్వకేట్‌ని ఉద్దేశించి 'నీవు ఆంధ్రప్రదేశ్ తరఫున మాట్లాడుతున్నావా? మహారాష్ట్ర తరఫున మాట్లాడుతున్నావా' అనే మాట సుప్రీం కోర్టు జడ్జీ గారు అడిగారు, దానికి సమాధానం చెప్పమని రామయ్య గారు అన్నారు. మనం చెప్పినట్లు వేరే ఆరోపణలు చేయడం లేదు. ఆయన చేసిన ఆరోపణనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు, సరైన సమాధానం చెప్పాలి కానీ మీరు చాకచక్యంగా మాట్లాడాననుకొని, అలా వ్యంగ్యంగా మీరు మాట్లాడతారా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అది వ్యంగ్యం కానే కాదు. అది మిమ్మల్ని బాధిస్తే నేను క్షమాపణ చెప్పుకొంటాను. నేను వాస్తవాలు చెప్పాను.

MR. CHAIRMAN: Let us not go into the performance of the Judges.

శ్రీ దాడి వీరభద్రరావు : అడ్వకేట్ నిజంగా మన తరఫున వాదన చేస్తున్నాడన్న భావన వారికి ఎందుకు కలుగలేదు?

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఆయన బాధపడితే, బాధపడవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కొన్ని రాజకీయ పార్టీలు బయట, ఇక్కడ మాట్లాడాయి సుప్రీం కోర్టు నుండి బయటకు రాగానే పత్రికా విలేఖరుల సమావేశాన్ని నిర్వహించి ఈ రకంగా ప్రచారం చేశారు. కాబట్టి, ఆ సమాచారం తెలిసింది కాబట్టే వారు మాట్లాడి ఉంటారు, లేకపోతే వారికి ఎట్లా తెలుస్తుంది? అంతేకదా!

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సుప్రీం కోర్టు న్యాయమూర్తి అలా అన్నారా లేదా.

MR. CHAIRMAN : It is a very delicate issue..

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఆత్మలింగారెడ్డి వర్సెస్ రాజోలీబండ మినీ హైడల్ పవర్ స్టేషన్ విషయం ప్రస్తావనలో కూడా ఒక సమాచారం అందింది. ఆ సమాచారాన్ని జలవివాదాల విషయంలో ప్రైవేటు వ్యక్తుల పిటీషన్స్ స్వీకరించబడవు అనేది అక్కడ చర్చకు వచ్చింది. ఆ విషయంలో మాట్లాడుతూ, ఈ సంభాషణ, ఏదైతే మీరు అనుకొంటున్నారో.....కానీ ఇక్కడ ఒక విషయం ప్రస్తావించాలి. ఈ రకంగా మాట్లాడేవారు 20 గంటలు, 17 గంటలు మాట్లాడి, మొదటి రెండు

హియరింగ్స్‌లో సుప్రీం కోర్ట్స్ మన వాదనలు విన్న తరువాత, మన వాదన న్యాయపరమైందని భావించకపోతే, మొట్టమొదటి సారిగా దేశంలో జల వివాదాల సమస్యల్లో ఇంటిరియం ఆర్డర్ వస్తుందా. Why do you ridicule the Advocate? Why do you talk about the discussions which are held in the Chambers and which are not recorded there? Is it fair? That is not proper.

MR. CHAIRMAN : Don't take too much time.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇది సాంప్రదాయం కాదు. ఇది చర్చకు రావాల్సిన అంశం కాదు.

(అంతరాయం)

MR.CHAIRMAN: What the Advocate referred to the performance inside the proceedings. That is the matter here. Let us not go too much into this issue.

శ్రీ దాడి వీరభద్రరావు : అడ్వకేట్ రిడిక్యూల్ చేస్తున్నారని వారు కామెంట్ చేశారు. అడ్వకేట్‌ని మీరు రిడిక్యూల్ చేస్తున్నారని వారు అన్నారు. ఆ వర్డ్‌కి మేము అభ్యంతరం తెలియజేస్తున్నాము. మేమెవ్వరం అడ్వకేట్‌ని రిడిక్యూల్ చేయలేదు. సుప్రీం కోర్టు జడ్జీ ఏమైనా అన్నారా, లేదా, అది మీ దృష్టికి వచ్చిందా?, లేదా? వస్తే వచ్చిందని, లేకపోతే లేదని చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఆత్మలింగారెడ్డి వర్సెస్ రాజోలీబండ మినీ హైడల్ పవర్ స్టేషన్‌పై వచ్చిన వాదనలో జల వివాదాలకు సంబంధించిన విషయంలో ప్రైవేటు వ్యక్తులకుఅవకాశం ఉండదనే వాదన వచ్చింది. అంతే కానీ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఈ లాయర్ గానీ, మన లాయర్ గానీ ఎప్పుడూ, ఎక్కడా మాట్లాడ లేదు. దాని విషయంలో విజయవంతంగా మాట్లాడినందుకే మొదటి సారిగా సుప్రీం కోర్టులో మన వాదనలు విన్న తరువాత, న్యాయపరమైన ఇంటీరియం ఆర్డర్స్ వచ్చిన విషయాన్ని మరుగున పెట్టి, అదేదో వారు మాట్లాడారని ఇక్కడ వాదించడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. దీనికి మిమ్మల్ని రిడిక్యూల్ చేశారని నేను అనలేదు. సుప్రీం కోర్టు బయటకు వచ్చి రాజకీయ పార్టీలు ఈ విధంగా మాట్లాడాయి, దాని ఆధారంగా చేస్తున్నారని అనే మాట, ఇంటీరియం ఆర్డర్స్ గురించి చెప్పాను.

(అంతరాయం)

As the Chairman has raised certain serious question keeping in view the agreement between the parties and settled the legal position regarding temporary injunctions, we are inclined to pass the following order . Now the state of Maharashtra may go ahead with the construction of Babli project, it shall not install the proposed the gate until further orders. (2) As the state of Maharashtra is permitted to proceed with the construction, it will not illumine equity by reason of the construction being carried on by it. ఇది ఇంటీరియం ఆర్డర్. ఈ ఆర్డర్ రావడానికి మహారాష్ట్ర తరపున వాదిస్తే ఇది వస్తుందా?

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, నా ప్రశ్నకు మంత్రి గారి నుండి సమాధానం రాలేదు.

MR. CHAIRMAN: You cannot allow more than 35 minutes for one question. Mr.Revenat Reddy, he will not answer. Whether you got it or not, the answer is given. Next Question , Question no. 8 on Chintalapudi Lift Irrigation.

(Interruptions)

SRI DADI VEERABHADRA RAO: Sir, I want to protest.

MR. CHAIRMAN: No. No. please sit down. No protests during question Hour.

## CHINTALAPUDI LIFT IRRIGATION PROJECT

Q.No. 8 (2084)

Sarvasri Puvvada Nageswara Rao,
Jalli Wilson,
Pochim Reddy Subba Reddy.

Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that the Chinthalapudi Lift Irrigation project was not proposed in the first instance under Jalayagnam;

b) If so, the reasons for which it has been included at this movement; and

c) the source from which water will be made available to this Chinthalapudi Lift Irrigation Scheme without completing Rajiv Sagar Project?

MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

a) Yes, Sir.
b) In view of the demand of ryots belonging to the drought prone upland areas situated above +40 mts. Contour (i.e.,) lands situated above Polavaram canal lying adjacent to river to provide irrigation facilities to their areas also by Lift Irrigation Scheme from Polavaram canal or from the river Godavari, the scheme had been sanctioned to provide irrigation facilities to 2,00, 366 acres of land in Chinthalapudi, Polavaram, Gopalapuram, Denduluru, Unguturu, Nuziveedu. The scheme is now included under Jalayagnam.

c) .Water to be made available from river Godavari by direct lift to the proposed Chinthalapudi, Lift Irrigation scheme and is not linked up with completion of Rajiv Sagar.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞాన్ని ఒక ప్రిస్టేజ్‌గా తీసుకొంది. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ జలయజ్ఞంలో మొదట ఇంక్లూడ్ కాలేదు. తరువాత ప్రభుత్వానికి ఆలోచన కలిగింది. చింతలపూడికి లిఫ్ట్ ద్వారా రెండు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడమనేది ప్రధానం. ఈ నీటిని ఎక్కడ నుండి లిఫ్ట్ చేస్తారు.

ఉ. 10.40

రివర్ గోదావరి నుంచి డైరెక్టుగా లిఫ్ట్ చేస్తామని చెబుతున్నారు. నేను మీ ద్వారా మంత్రి గారిని ఒక సిబ్సిక్వెంట్ ప్రశ్న అడుగుతున్నాను. రాజీవ్ సాగర్ కూడా ఎక్కడ నుంచి లిఫ్ట్ చేస్తున్నారు? రాజీవ్ సాగర్ స్కీం వుంది. దానికి సోర్సు

ఎక్కడ ?మీరు చింతల పూడికి గోదావరి నది నుండి డైరెక్టు లిఫ్ట్ అంటున్నారు. మరి రాజీవ్ సాగర్‌కు కూడా రివర్ గోదావరే కదా? నిన్న కూడా నేను అన్నాను. పోలవరం ప్రాజెక్టు కడితే ఇప్పుడు ఈ పాయింట్ ఆఫ్ రాజీవ్ సాగర్ ఎక్కడ నుంచి అయితే లిఫ్ట్ చేస్తారా అక్కడికి బ్యాక్ వాటర్స్ వచ్చి ఆగుతాయి. We have to take care about it. Then only ...తర్వాత యిక్కడ నీళ్లు ఎవయలబుల్ అవుతాయి. ఇప్పుడు ఇంకొక 50 కిలో మీటర్ల అవతల గోదావరి రివర్‌బెడ్‌కు ఇవతల చింతలపూడి వద్ద మరొక పథకానికి రీసెంట్‌గా ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేశారు. దీనికి నీళ్లు ఎక్కడవి అని అడిగాను. దానికి కూడా నీళ్లు గోదావరి నుంచే అని అంటున్నారు. నేను అడిగేది ఈ రివర్ గోదావరి నుంచే కదా రాజీవ్ సాగర్ నుంచి కూడా లిఫ్ట్ అయ్యేది? ఇది వేరే లిఫ్టు, అది వేరే లిఫ్టు అంటున్నారు. అయితే ఎక్కడైతే చింతల పూడికి నీరు లిఫ్టు చేస్తున్నారో ఆ ఊరు పేరేమిటి? ఏ పేరు మీద నీరు లిఫ్టు చేస్తారు? రాజీవ్ సాగర్‌కు ఏ ఊరు వద్ద నుంచి ఎక్కడ నుంచి లిఫ్టు చేస్తున్నారో చెబితే - ఆ పరిసర ప్రాంతాలలో చాలా సార్లు, ఆ నదిపై అక్కడకు ఇక్కడకు తిరిగిన వాళ్లం - మాలాంటి వారికి అయినా స్పష్టత ఉంటుంది కదండీ? ఎందుకంటే ఒక లిఫ్టు మీద ఆధారపడి యింకో లిఫ్టు చేస్తున్నారు. ఇది కట్టనే లేదు ఊహాజనితంగా మీరు యింకోదానికి శంకు స్థాపన చేస్తున్నారని, నేను దాని మీద ప్రశ్నించాను. అలాగే మన ప్రాణహిత దాని మీద కూడా ప్రశ్నిస్తున్నాను. ప్రాధమికమైన ప్రాజెక్టు అవకముందే సెకండరీ ప్రాజెక్టులను, దానిమీద ఆధారపడినదానికి అన్నిటికీ శంకుస్థాపనలు చేసుకుంటూ పోతున్నారు. ఇది న్యాయ సమ్మతం కాదని నేను అనుకుని ప్రశ్న వేశాను. ఈ యాంగిల్‌లో మీరు ఆన్సర్ చేస్తే మీకు మంచిది, ఆంధ్ర దేశ ప్రజలకు మంచిది, మాలాంటి వారికి కూడా ఎడ్యుకేట్ అవడానికి బాగుంటుంది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సభ్యులు పువ్వాడ నాగేశ్వర రావు గారు రాజీవ్ సాగర్ విషయం ప్రస్తావిస్తూ ఈ విషయం ప్రస్తావించారు. ఇది గోదావరి లోని వరద జలాలు 90 రోజులు పట్టిసీమ అనే ప్రాంతం నుంచి ఎత్తిపోతల ద్వారా దాదాపు 2 లక్షల 366 ఎకరాలకు వివిధ మండలాల్లో, చింతలపూడిలో 94 వేల 115 ఎకరాలు, పోలవరంలో 48 వేల 30 ఎకరాలు, గోపాల పురంలో 5 వేల 700 ఎకరాలు, దెందులూరులో 17 వేల 829 ఎకరాలు, ఉంగుటూరులో 12 వేల 692 ఎకరాలు, నూజివీడులో 22 వేల ఎకరాలు . మొత్తం 2 లక్షల 366 ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతోంది. మీరు అడిగింది గోదావరి నుండి పట్టిసీమ ఎత్తి పోతల ద్వారా - that is the place where the water will be lifted.

తర్వాత రాజీవ్ సాగర్ గురించి మీకు తెలుసు. అది పోలవరం ప్రాజెక్టులోని ఒక పార్ట్. అక్కడ 40 మీటర్ల స్థాయిలో నీరు తీసుకునే విధంగా ప్రతిపాదించబడింది. ఇంకా పాములపర్తి గ్రామం వద్ద ఈ రాజీవ్ సాగర్ ఎత్తిపోతల పథకం వుంది. ఈ రెండు విషయాలలో క్లారిఫికేషన్ మీకు ఇంకా ఏదైనా వుంటే మీ అందరి సమక్షంలో ఒక సమావేశం అరేంజ్ చేస్తాము. ఎందుకంటే బాబ్లీ మీద చర్చ వుంది. తప్పనిసరిగా దీనిపై చర్చ అరేంజ్ చేస్తాను.

శ్రీపువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, సోర్స్ ఆఫ్ వాటర్ మీద చాలా అభియోగాలున్నాయి, అనుమానాలున్నాయి. కాబట్టి...........

శ్రీ దాడి వీరభద్ర రావు: సార్ అదే చెబుతున్నానండీ. మహారాష్ట్ర ప్రభుత్వం అదనంగా నిర్మిస్తున్నటువంటి ఈ 12 ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలమయింది. కొన్ని విషయాలను అడిగేప్పుడు అడ్వకేట్ జనరల్ వేరే విధంగా, రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వున్నారేమో అనే అభిప్రాయం సుప్రీం కోర్ట్ జడ్జిలో వచ్చింది. దాని తాలూకు విషయం ఏమిటని మనం అడిగినప్పుడు డెరొగేటరీగా సభ్యులకు మనస్తాపం కలిగేలా, రాజకీయ పార్టీలను విమర్శించేలా మంత్రి గారు మాట్లాడారు. వీటికి నిరసనగా, వారి వైఫల్యానికి నిరసనగా మేం వాకౌట్ చేస్తున్నాము.

(గౌరవ టిడిపి మరియు ఇతర వామ పక్ష సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

<u>సర్వశిక్ష అభియాన్‌కు కేంద్ర ప్రభుత్వ నిధుల విడుదల</u>

ప్రశ్న . 1 (2070)

శ్రీ రుద్రరాజు పద్మరాజు :

గౌరవనీయులైన సర్వశిక్ష అభయాన్, వయోజన విద్య, పౌర గ్రంధాలయాలు, ఎస్.ఐ.ఇ.టి. శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) గత మూడు సంవత్సరాలు అంటే 2005-06,2006-07,2007-08 సంవత్సరాలలో సర్వ శిక్ష అభయాన్ కార్యక్రమం అమలు కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేసిందా?

ఆ) సదరు కార్యక్రమం ద్వారా గత మూడు సంవత్సరాల కాలంలో పాఠశాలలో చేర్చుకున్న పిల్లల సంఖ్య ఎంత?

సర్వశిక్ష అభయాన్, వయోజన విద్య, పౌర గ్రంధాలయాలు, ఎస్.ఐ.ఇ.టి. శాఖ మంత్రి ( శ్రీ ఎమ్. హనుమంత రావు )

అ) సర్వశిక్ష అభయాన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాలు సంవత్సరం వారీగా ఈ కింది విధంగా వున్నాయి.

| | |
|---|---|
| 2005-06 | రూ. 359.99 కోట్లు |
| 2006-07 | రూ. 418.61 కోట్లు |
| 2007-08 | రూ. 275.00 కోట్లు |

ఆ) సదరు కార్యక్రమం ద్వారా గత మూడు సంవత్సరాల కాలంలో పాఠశాలలలో చేర్చుకున్న పిల్లల సంఖ్య ఈ కింది విధంగా వుంది.

| | |
|---|---|
| 2005-06 | రూ. 1,90,005 కోట్లు |
| 2006-07 | రూ. 2,71,226 కోట్లు |
| 2007-08 | రూ. 1,34,013 కోట్లు |
| | రూ. 5,95,244 కోట్లు |

మొత్తం ఎలిమెంటరీ స్థాయిలో మన ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేటువంటి పిల్లలు 2005-06 సంవత్సరంలో 80 లక్షల 36 వేల 407 మంది పిల్లలున్నారు. అదే విధంగా 2006-07 సంవత్సరంలో 77 లక్షల 81

వేయి 414 మంది వున్నారు. 2007-08 సంవత్సరానికి గాను 73 లక్షల 3 వేల 608 మంది పిల్లలున్నారనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మ రాజు : సార్, సర్వ శిక్ష అభయాన్ కింద ఏ ఏ కార్యక్రమాలు జరుగుతున్నాయి? రెండవది కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయాలు తూర్పు గోదావరి జిల్లాలో ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా? మూడవ విషయం సివిల్ వర్క్స్ విషయంలో పేమెంట్సు విషయంలో జాప్యం జరుగుతోందనేది మా దృష్టికి రావడం జరిగింది. ముఖ్యంగా సకినేటి పల్లి మండలం, చింతలమోరి గ్రామంలో సర్వ శిక్ష అభయాన్ కింద తరగతి గదులను కట్టినటువంటి కాంట్రాక్టర్సు వారికి ఈ పేమెంట్సు ఇవ్వడంలో జాప్యం జరుగుతోందనే విషయం మా దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. వాటిని వీలైనంత త్వరగా పేమెంట్ చేస్తారా? ఈ మూడు విషయాలకూ సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఈ ఎస్.ఎస్.ఏ స్కీం కింద ఎన్ని పోస్టులు మనకు ఇచ్చారు? మీరు ఎంత జీతం మీద ఈ టీచర్సును అపాయింట్ చేస్తున్నారు? అలాగే, కీలకం అయింది ఈ రోజు దత్తత స్కీం అని ఒక స్కీం పెట్టి కొంత మంది ఎన్.ఆర్.ఐ లు పాఠశాలల నిమిత్తం మనకు డబ్బు ఇవ్వడం జరిగింది. ఆ డబ్బులు మీరు ఎక్కడ పెట్టారో ఏమో గాని ఇంతవరకూ ఒక్క స్కూలుకు కూడా వారు ఆశించినట్లుగా వసతులు ఇవ్వలేదు. అసలు ఈ డబ్బు వుందా? పోయిందా? ఏ అకౌంటులో వుందో చెప్పవలసిందిగా అడుగుతున్నాను. అలాగే ఎమ్.ఆర్.పిలు అని వేస్తున్నారు. వాళ్లు మండలానికి 10 మంది టీచర్సు వెస్టు గోదావరికి పోతున్నారు. మీరు నేరుగా రిక్రూట్ చేసుకుని రెగ్యులర్ టీచర్సును కదలించకుండా వుండండి. లేదా డిఎస్‌సి లను నోటిఫై చేసి వాళ్లను రిక్రూట్ చేస్తే స్కూలు దెబ్బతినకుండా వుంటుంది. అసలే టీచర్సు కొరత, దానితో ఎమ్ఆర్‌పిలుగా పోతే స్కూలు దెబ్బతింటున్నాయి. ఆ విషయం మీకు చెప్పాలనుకుంటున్నాను.

ఉ. 10.50

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్: అధ్యక్షా, ఎంఆర్‌సిలలో కంప్యూటర్ అసిస్టెంట్లని అదనంగా అపాయింట్ చేసారు. కాని వాళ్లకు ఇవ్వాల్సిన జీతభత్యాల విషయంలో జిఓఎంఎస్ నెం.2501 ప్రకారం నెలకు రూ.5500 ఇవ్వాలి. కాని ప్రభుత్వమే నెలకు రూ.3000 ఇవ్వమని సర్క్యులర్ పంపించింది. అది ఎంతవరకు సబబు? నెలకు రూ.5500 ఇచ్చే ఉద్దేశాలున్నాయా? ఆ మేరకు ఏరకంగా చర్యలు తీసుకుంటారో చెప్పాల్సిందిగా గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు బి-ప్రశ్నకు సమాధానం ఇస్తూ, అంటే వివరంగా అడగడంలేదు గాని, వారిచ్చిన ఎన్రోల్‌మెంట్ దాంట్లో, బడి బయట పిల్లలు ఎన్రోల్ అయినారని చెప్పారు. అందులో బాల కార్మికులు ఉన్నారా? ఉంటే ఎంతమంది ఉన్నారో చెప్పాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన వివరాల ప్రకారంగా సర్వశిక్షా అభియాన్ వచ్చిన తరువాత ఎంతమంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చేరుతున్నారు? ఎంతమంది ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్నారు? మంత్రిగారు ఇచ్చిన లెక్కల ప్రకారంగా ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న పిల్లల వివరాలు సరిగ్గాలేవు. మరియు, ఈ మూడు సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య తక్కువగా వున్నట్లు తెలుస్తుంది. అది ఎంతవరకు సమంజసమో చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారి వివరణలో 2005-06 నుండి ఈ సంవత్సరాంతం వరకు ఖర్చుపెట్టిన వాటి వివరాలను ఇచ్చారు. అయితే వాస్తవానికి గ్రాంట్స్ మంజూరై వెళ్లుతున్నాయి కాని, అవి వినియోగంలోకి రావడం లేదని చెప్పి, మా దగ్గర స్పష్టమైన ఆధారాలున్నాయి. మా విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు సోమా కంపెనీకి లేబరేటరీ ఎక్విప్‌మెంట్ కోసం రూ.50 వేల గ్రాంటు మంజూరు చేసారు. కాని, ఆ గ్రాంట్‌లోని రూ.15 వేలు ఖర్చుపెట్టి టీవి కొన్నారు, మిగిలిన రూ.35 వేలు ఖర్చు పెట్టే విషయంలో, ల్యాబ్ ఎక్విప్‌మెంట్స్ మీద విజిలెన్స్ వారి కంప్లెయింట్స్ ఉండడం వలన నేటివరకూ కూడా ఆ మిగిలిన డబ్బు అకౌంటులోనే ఉన్నది. మిగిలిన వారికి రాలేదు. కాబట్టి, దయచేసి, ప్రత్యేకమైన దృష్టిపెట్టి ఆ డబ్బు వినియోగంలోకి వచ్చేట్లు చూడాలి. డబ్బులైతే రిలీజ్ అవుతున్నాయి గాని, అవి వినియోగంలోకి మాత్రం రావడం లేదు, ఆ విషయాన్ని దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. హనుమంత రావు : అధ్యక్షా, సర్వశిక్షా అభియాన్ కార్యక్రమం ద్వారా జరుగుతున్న కార్యక్రమాల వివరాలు చెప్పమని గౌరవ సభ్యులు అడిగారు. అందరికీ విద్య అనే కార్యక్రమం క్రింద నూరు శాతం అందరూ చదువుకోవాలనేది ప్రధానమైన అంశంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమమిది. బాలికలందరూ చదువుకోవాలి. అందులో మన రాష్ట్రంలో బాలికా విద్య చాలా తక్కువగా వుంది కాబట్టి, దానికి కూడా ప్రత్యేకమైన పాఠశాలలు ఏర్పాటుచేసి, అందరూ చదువుకోవడానికి అవకాశం కల్పించే కార్యక్రమమే ఈ సర్వశిక్షా అభియాన్. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసిచేసే కార్యక్రమం. దీంట్లో ప్రధానంగా నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించడం, అలాగే పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం. అంటే యు.పి.స్కూళ్లగా మార్చడం. అలానే నూతన పాఠశాలలకు, ప్రస్తుతం వున్న పాఠశాలలకు విద్యా వాలంటీర్లను నియమించడం, పాఠశాలలకు నూతన భవనాలు, అదనపు తరగతి గదులను నిర్మించడం, బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం, మదర్సాలలో విద్యను బోధించుటకు సహకారాన్ని అందించడం, మండల విద్యా కేంద్రాలను నడిపించడం వంటివి చేస్తున్నాము.

అలాగే క్లస్టర్ రిసోర్స్ సెంటర్స్ విధానాన్ని కూడా ఏర్పాటుచేయడం, పాఠశాలలకు నిర్వహణ గ్రాంట్లు ఇవ్వడం, ఆర్‌బీసీల ద్వారా బడి బయట పిల్లలకు విద్యను అందించడం, ఎన్ఆర్‌బీసీల ద్వారా కూడా బడి బయట పిల్లలకు విద్యను అందించడం వంటి ఏర్పాట్లు చేయడం, అలానే ప్రాథమికోన్నత పాఠశాలల్లో కంప్యూటర్ ఆధారిత విద్యను అందించడం, ఉపాధ్యాయులకు శిక్షణనివ్వడం, రేడియో ద్వారా పిల్లలకు పాఠాలు వినిపించే కార్యక్రమాలను నిర్వహించడం, విద్యాపరంగా వెనుకబడ్డ 661 మండలాల్లో బాలికల విద్యాభివృద్ధి కోసం ఎం.పి.ఇ.జి.జి.ఎల్., ఎలిమెంటరీ స్థాయిలో బాలికా విద్యా కార్యక్రమాలను నడిపించడం. బాలికలందరూ పాఠశాలలో విద్యను కొనసాగించుటకై కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాలలను నడిపించడం, ఈ కార్యక్రమాలన్నింటినీ కూడా సర్వ శిక్షా అభియాన్ ద్వారా నిర్వహిస్తూ వుంటాము.

ఆ తరువాత కస్తూర్బా గాంధీ స్కూల్స్ అన్నీ కూడా 2001 జనాభా లెక్కల ప్రకారం లో-లిటరసీ రేటు వున్న ఏరియాల్లో స్థాపించడం జరుగుతూ వుంది. అందులో భాగంగా మంజూరైన 342 కస్తూర్బా గాంధీ స్కూళ్లను నడిపిస్తున్నాము. 2007-2008 విద్యా సంవత్సరంలో 24,551 మంది బాలికలు నమోదయ్యారు. గిరిజన బాలికల కోసం, 40 కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ప్రత్యేకంగా ప్రారంభించడం జరిగింది. అలాగే మైనారిటీలకు చెందిన బాలికల కోసం 25 కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సంవత్సరం నూతనంగా మళ్లా 53 కస్తూర్బా గాంధీ స్కూళ్లు శాంక్షన్ అవ్వడం జరిగింది. అలానే ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ పద్మరాజు గారు అడిగినదానికి గాను, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, హైదరాబాదు జిల్లాలకు సంబంధించి అవి లో-లిటరసీ ఏరియాలు కావు కాబట్టి కస్తూర్బా గాంధీ స్కూళ్లు శాంక్షన్ కాలేదు.

అసలు కెజిబివీలు నిజంగా ఎంత స్టాండర్డ్‌గా వుండేవో మనందరం కూడా తెలుసుకోవాల్సిన పరిస్థితి వుంది. 92 కెజిబివీ పాఠశాలల నుండి 1721 మంది బాలికలు పరీక్షలు వ్రాయగా, 1453 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో ఉత్తీర్ణులైనటువంటి బాలికల్లో 923 మంది ప్రథమ శ్రేణిలో, 328 మంది ద్వితీయ శ్రేణిలో పాసయ్యారు. అదేవిధంగా 23 పాఠశాలలు వంద శాతం ఫలితాలు సాధించాయి. అలాగే, 6 పాఠశాలలు వంద శాతం ప్రథమ శ్రేణి కూడా సాధించాయి. అంటే 84.4 శాతం బాలికలు ఉత్తీర్ణులవ్వడం జరిగింది. అలానే రాష్ట్రం మొత్తం మీద 889 మదర్సాలకు సహకారాన్ని అందిస్తున్నాము. 84,710 మంది విద్యార్థులు మదర్సాల్లో చదువుతున్నారు. 2,342 మంది విద్యా వాలంటీర్లను ప్రత్యేకంగా మదర్సాల్లో నియమించడం జరిగింది. అలానే మదర్సాల్లో చదువుతున్న పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది. దీనికి గాను ఇప్పటివరకు రు. 2 కోట్ల 71 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: మేము అడిగిన దానికి, గౌరవ మంత్రిగారు మొత్తం డిపార్టుమెంటుకు చెందిన వివరాలన్నీ చెబుతున్నారు.

శ్రీ ఎం. హనుమంతరావు : మరి రికార్డంటే, అడిగిన వివరాలన్నీ చెప్పాలి కదా, అన్ని సజావుగా జరుగుతున్నాయి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: ఇంక మేము అడగం సార్.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: భారతదేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో సర్వ శిక్షా అభియాన్‌కు ప్రత్యేకంగా మంత్రి లేరు, కేవలం ఈ ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే, ఒక మంత్రి ప్రత్యేకంగా వున్నారు. మీరు ప్రత్యేకంగా వుండి కూడా ఇట్లా చెబితే ఎట్లా సార్?

శ్రీ ఎం. హనుమంతరావు : టీచర్స్ కాన్‌స్టిట్యూయెన్సీకి సంబంధించిన సభ్యులున్నారు, అలాగే మిగిలిన సభ్యులందరూ వున్నారు. ఇది అందరి బాధ్యతగా మనందరం కూడా టేకప్ చేయాల్సిన అవసరముంది. దీనిలో వున్న లోపాలు ఏవైనా కూడా గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చినట్లైతే, ఆ లోపాలను సవరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: సార్, ఒక మీటింగ్ పెట్టండి.

శ్రీ ఎం. హనుమంతరావు : ఓ.కె తప్పనిసరిగా పెడతాము.

ప్రశ్న నెం.3 (1931)
శ్రీ బి.చెంగళ్ రాయుడు:
గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తిరుమల తిరుపతి దేవస్థానం బంగారాన్ని కరిగించి, శుద్ధి చేయడం కోసం బొంబాయికి పంపిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, 2003-04 నుండి 2007-08 వరకు సంవత్సరం వారీగా పంపిన బంగారం వివరాలు ఏమిటి, శుద్ధి చేయగా అందిన బంగారం నికర పరిమాణం ఎంత?
ఇ) ప్రక్రియలో లీకేజిలను నివారించడం కోసం తిరుమల, తిరుపతి దేవస్థానాలు ఒక కరిగించు యూనిట్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ జె.రత్నాకరరావు):
అ) అవునండీ.
ఆ) సంవత్సరం వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | సంవత్సరం | పంపిన బంగారం పరిమాణం కి.గ్రా. గ్రా.మి.గ్రా. | అందిన బంగారం పరిమాణం కి.గ్రా. గ్రా.మి.గ్రా. | కరిగించి శుద్ధి చేయగా వచ్చిన తరుగుదల కి.గ్రా.గ్రా.మి.గ్రా |
|---|---|---|---|---|
| 1. | 2003-04 - (1వ స్పెల్) ప్రాథమిక బంగారం, బంగారపు వస్తువులు, బంగారు ఆభరణాలు, రాగి పై బంగారం | 354.928.000 | 253.518.471 | 101.409.529 |
| 2. | 2003-04 - (2వ స్పెల్) బంగారం ఆభరణాలు, బంగారు వస్తువులు రాగి పై బంగారం | 185.007.400<br>006.791.000<br>153.924.500 | 154.440.254<br>005.757.083<br>072.125.804 | 030.567.146<br>001.003.917<br>081.798.696 |
| 3. | 2004-05 - (1వ స్పెల్) బంగారం ఆభరణాలు, బంగారు వస్తువులు రాగి పై బంగారం | 216.226.100<br>012.459.400<br>120.410.300 | 179.924.763<br>011.248.605<br>055.142.763 | 036.301.337<br>001.210.795<br>065.267.537 |
| 4. | 2004-05 - (2వ స్పెల్) బంగారం ఆభరణాలు, బంగారు వస్తువులు రాగి పై బంగారం | 198.619.900<br>007.379.000<br>233.789.000 | 165.535.306<br>006.183.257<br>120.066.417 | 033.084.594<br>001.195.743<br>113.722.583 |
| 5. | 2005-06 బంగారం ఆభరణాలు, బంగారు వస్తువులు రాగి పై బంగారం | 288.682.900<br>014.619.100<br>301.583.000 | 239.843.975<br>012.401.163<br>158.003.337 | 048.838.925<br>002.217.937<br>143.579.663 |

2006-07, 2007-08 సంవత్సరాలలో ముంబాయిలోని కేంద్ర ప్రభుత్వ మింటుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఎటువంటి బంగారాన్ని పంపలేదు.

ఇ) లేదండీ.

ఉ.11.00

తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన క్వశ్చన్సు చాలా మంది సభ్యులు ప్రస్తావిస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన విషయంలో స్పెషల్‌గా అటానమస్ బాడీ ఉంది. దానికి ఇ.ఓ ప్రభుత్వ పరంగా గవర్నమెంటు సెక్రటరీ మరియు కమీషనర్ ఉంటారు. వీళ్లందరు అక్కడ ట్రస్ట్ బోర్డులో రిజొల్యూషన్స్ పాస్ చేసిన తర్వాత అప్పుడప్పుడు కొన్ని విషయాలే మా దగ్గరకు వస్తాయి తప్ప మిగతావి రావు. అయినా ప్రపంచంలో ప్రఖ్యాతి గాంచిన దేవాలయాల గురించి మనం ఇక్కడ చర్చ చేసుకోవడం బాగుండదు. గౌరవ సభ్యులకు ఎవరికైనా ఏమైనా అభిప్రాయం ఉంటే నన్ను పిలిస్తే మీ చాంబర్‌కు వచ్చి మాట్లాడతాను అనేటటువంటి మాట తెలియజేస్తున్నాను.

<u>ఉద్యోగులలో ప్రతిభావంతులైన కళాకారులను గుర్తించుట</u>

ప్రశ్న నెం.4 (1926)
శ్రీ ఎం. వి. ఎస్. శర్మ

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వ ఉద్యోగులలో ప్రతిభ గల కళాకారులను గుర్తించి, ప్రోత్సహించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నదా;
ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి)

అ) లేదండి
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ: అధ్యక్షా, రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు పదకొండు లక్షల మంది ఉన్నారు. వారికి సంబంధించినటువంటి కళా సాంస్కృతిక అభినివేశాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత యజమానిగా ఈ రాష్ట్ర ప్రభుత్వ మీద ఉన్నది. దాని గురించి ఏ మాత్రం శ్రద్ధ పెట్టకపోవడం చాలా విచారకరమైన విషయం. జిల్లా స్థాయిలో వేలాది మంది ఉద్యోగులు ఈ కళా సాంస్కృతిక ప్రావీణ్యం కలిగిన వాళ్లు ఉన్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పుడైనా ఆలోచించి ఏదైనా ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాంస్కృతిక శాఖ ద్వారా ఈ ఉద్యోగస్థుల యొక్క సాంస్కృతిక పరమైనటువంటి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరుగుతుందా అనే విషయం ప్రస్తావన చేయడం, రాష్ట్రంలో అట్లాంటిది ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పి గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. మన

రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్ అనేది ఒక్కటి మాత్రం రిజిస్టర్డ్ బాడీ ఉంది. మన స్టేట్ ఎంప్లాయీస్‌కు సంబంధించి మన స్టేట్‌లో ఇదొక్కటే ఉంది. ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోషియేషన్ వాళ్లకు అది రిజిస్టర్డ్ అసోసియేషన్‌గా ఉంది కాబట్టి ప్రతి సంవత్సరం మనం సాంస్కృతిక శాఖ నిధుల నుంచి రూ.రెండు లక్షలు వాళ్లకు సాంస్కృతిక కార్యక్రమాలు చేయడానికి గ్రాంటుగా ఇస్తున్నాం. అయితే ఈ మొత్తాన్ని ఇంకా పెంచాలనే విజ్ఞప్తి మన ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్ నుంచి ప్రభుత్వానికి అందింది. బహుశా రాబోయే బడ్జెట్‌లో దీన్ని కొంత మేరకు పెంచి మన సెక్రటేరియట్ కల్చరల్ అసోసియేషన్‌కు ఇవ్వాలనేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది.

మన రాష్ట్రంలో ఉన్న ఇతర ఉద్యోగస్థులుగాని ఇతర ఏ సంఘాల వాళ్లుగాని ఈ విధమైన కల్చరల్ అసోసియేషన్‌గా ఎక్కడా రిజిస్టర్ చేసుకున్న బాడీ ఉన్నట్లుగా ప్రభుత్వానికి సమాచారం లేదు. వాళ్లు ఆ విధంగా ఎంప్లాయీస్‌తో కల్చరల్ అసోసియేషన్స్‌ను గాని వాళ్లు రిజిస్టర్ చేయించుకుని జిల్లాల వారీగా ప్రభుత్వానికి ఆ నివేదికలను పంపగలిగితే తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ఎంప్లాయీస్ అసోషియేషన్స్‌కు కూడా సాంస్కృతిక శాఖ కొంత నిధులను వెచ్చించడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, చాలా సంతోషం. రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రిగారు చక్కని వివరణ ఇచ్చారు. నేను మీ ద్వారా ఒక చిన్న ప్రశ్న వేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2004 వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు సాలీనా సాంస్కృతిక బడ్జెట్ ఎంత ఉందో దయచేసి మంత్రిగారు చెప్పాలి. అదే విధంగా ఈ సాంస్కృతిక శాఖకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి, సెక్రటేరియట్ ఎంప్లాయీస్‌కు సంబంధించినటువంటి కొంత నిధిని కూడా వారు ఏర్పాటు చేస్తామన్నారు. మరి 2004 ముందు ఎంత చేశారు? ఇప్పుడు ఎంత చేశారు?

అదే విధంగా కళాకారులకు పెన్షన్స్ ఈ మధ్య కాలంలో పెంచినట్లు నాకు తెలిసింది. 2004 సంవత్సరానికి ముందు ఎన్ని కళాకారుల పెన్షన్స్ ఇచ్చారు. 2004 తర్వాత ఎన్ని పెన్షన్స్ ఇచ్చారు అనేది దయచేసి సంబంధిత మంత్రిగారు చెప్పవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రి గారిని అడిగేది ఏమిటంటే ఎంప్లాయీస్ ఏదైనా ఒక పరిషత్‌కు వెళ్లడానికి కాని వారు నేర్చుకున్న కళ ఉన్నచోటనే ప్రదర్శించడానికి వెళ్లేటప్పుడు కాని వారికి ఏమైనా సెలవులు కేటాయిస్తున్నారా? అదే విధంగా వెళ్లడానికి రావడానికి బస్ చార్జీలు గాని, రైలు చార్జీలు గాని ఇవ్వడానికి ప్రభుత్వం ఏమైనా ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచనలో ఉందా?

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నది ఏమిటంటే సెక్రటేరియట్ అసోసియేషన్‌కు ప్రతి సంవత్సరం కొంత డబ్బు ఇస్తారు. టీచర్లలో కూడా ఎంతో మంది కళాకారులు ఉన్నారు. ఎంతో మంది కళాకారులను తయారు చేసేటటువంటి ఉపాధ్యాయులు ఉన్నారు. ఉపాధ్యాయ సంఘానికి కూడా కళాకారులను తీర్చి దిద్దడానికి డబ్బు క్రియేట్ చేస్తే కొత్త పద్ధతి ప్రవేశపెట్టినట్లుగా ఉంటుందని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి సాంస్కృతిక శాఖకు సంబంధించినటువంటి బడ్జెట్ వివరాలు అడిగారు. 2004-2005 చివరి సంవత్సరం గత ప్రభుత్వం హయాంలో రూ.9.79 కోట్లు ఈ రాష్ట్రంలో సాంస్కృతిక శాఖ బడ్జెట్. 2008-2009 ఈ సంవత్సరం యొక్క బడ్జెట్ రూ.25.19 కోట్ల

రూపాయలకు పెంచి సాంస్కృతిక శాఖ ద్వారా అనేక రకాలైనటువంటి ప్రభుత్వ సంక్షేమ కార్యకమాలను ప్రచారంలోనికి తీసుకురావడానికి సాంస్కృతిక శాఖ ఎక్కువగా పని చేయడం జరుగుతోంది.

రెండవది సెక్రటేరియట్ ఎంప్లాయీస్‌కు గతంలో ఇస్తున్నది ఎంత, ఇప్పుడు ఇస్తున్నది ఎంత అనేది అడగడం జరిగింది. 2004-2005 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోషియేషన్‌కు రూ.యాభై వేలు ఆనాడు ఇవ్వడం జరిగేది. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఈ సంవత్సరం అంటే 2008-2009 కి కూడా ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కల్చరల్ అసోషియేషన్‌కు రూ.రెండు లక్షల చొప్పున గ్రాంటు ఇవ్వడం జరుగుతోంది.

మూడవది ఓల్డ్ ఏజ్ ఆర్టిస్ట్స్ పెన్షన్స్ గురించి అడగడం జరిగింది. 2004-2005 సంవత్సరంలో రూ.మూడు వేల పెన్షనర్స్ ఉన్న వృద్ధ కళాకారులకు రూ.ఒక కోటి ఎనభై లక్షలు కేటాయిస్తుంటే ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం మేరకు మరొక ఏడు వేల పెన్షన్లను ఇచ్చి సాచురేషన్ కాన్సెప్ట్‌ను ఈ కల్చరల్ శాఖకు కూడా తీసుకువచ్చి ఇవ్వాళ మా దగ్గర ఉన్న పెండింగు అప్లికేషన్స్‌ను అన్నింటికి కూడా పరిపూర్ణంగా ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లందరికి కూడా ఇవ్వాలని నిర్ణయించారు.

ఉ. 11.10

గతంలో ఇస్తున్న మూడు వేలు, ఇప్పుడు ఇస్తున్న ఏడువేలు మొత్తం పదివేల మందికి రూ.4,20,00,000 లు ఈ రోజువరకు పెంచి రాష్ట్రంలో రూ.6 కోట్లు వృద్ధ కళాకారుల పెన్షన్‌గా ఇవ్వడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నవారు ఏదన్నా కార్యక్రమాలలో పాల్గొంటున్న సందర్భంలో వారికి లీవ్ కన్సెషన్ ఇవ్వాలని ప్రస్తావించారు. ఇది డైరెక్ట్‌గా నాకు సంబంధించింది కాకపోయినా, కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు ఇటువంటి ఫోరమ్స్, ఇటువంటి కార్యక్రమాలలో అధికారికంగా టీమ్సుగా వెళ్లేప్పుడు ప్రభుత్వం సెలవులు కేటాయించడం జరుగుతుంది. రైల్వేలో కూడా 75 శాతం మేరకు చార్జీలలో కన్సెషన్ కూడా ఈ టీములకు ఇవ్వడం జరుగుతున్నదని మీద్వారా తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Qn. No.2053 is deemed to have been answered.

**<u>SUPPLY OF SUPER FINE RICE AT SUBSIDISED RATES</u>**

Q.No. 5 (2053) Sri Kanukula Janardhan Reddy

Will the Minister for Food and Civil Supplies be pleased to state:

a) Whether it is a fact that the Government is contemplating to supply super fine rice at Rs. 20/- per Kg in the State;

b) Whether it is also a fact that though the Millers in the State have accepted the Government decision, they are not coming forward to supply the super fine rice at Rs. 20/-per kg.

c) If so, the action taken in this regard;

d) The steps taken to unearth the huge stocks held illegally by some rice millers to create artificial scarcity and price hike?

MINISTER FOR FOOD, CIVIL SUPPLIES (SRI KASU VENKATA KRISHNA REDDY).

a) Presently, best quality superfine rice is being sold at Rs. 20/- and below per kg and the commitment in this regard has been taken from the rice millers in the State.

b) No, Sir

c) Does not arise. So far over 60,000 MTS of super fine rice has been milled and supplied within the State in the last 2 months.

d) Inspection of rice mills by the enforcement officials and task forces with officials of Revenue/Civil Supplies, Legal Metrology and Vigilance and Enforcement Departments are being conducted to ensure compliance of the Provisions of the A.P. Rice Procurement (Levy) Order, 1984 and the A.P.Scheduled commodities Dealers (Licensing, Storage and Regulation) Order, 2008 and to seize the commodity for violations like hoarding of stocks in excess of the prescribed limits for creating artificial scarcity to induce price hike.

**104 మరియు 108 సేవల నిర్వహణ**

ప్రశ్న నెం. 6 (2015)

సర్వశ్రీ
రెడ్డివారి రెడ్డపరెడ్డి,
గిడుగు రుద్రరాజు,
కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్,

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ ఇ . ఎం . ఆర్ . ఐ (108 ) సర్వీసులు అవసరమైన వ్యక్తులకు మంచి వైద్య సహాయాన్ని సమకూరుస్తున్న విషయం వాస్తవమేనా ?

ఆ అవసరమైన వ్యక్తులకు సహాయం అందించడానికి తగినన్ని వాహనాలు లభ్యంగా ఉన్నాయా ?

ఇ అయితే, రాష్ట్రంలో ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో సేవలను అందిస్తున్న వాహనాల సంఖ్య ఎంత ?

ఈ 108 సర్వీసులు కోసం రోజుకు అందుతున్న ఫోన్‌కాల్స్ సంఖ్య ఎంత ? వాటిలో హాజరైన కాల్స్ సంఖ్య ఎంత ?

ఉ అన్ని జిల్లాల్లోను 104 సర్వీసులను నిర్వహించేందుకు ఎంతకాలం పడుతుంది ?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (శ్రీ సంభాని చంద్రశేఖర్).

అ అవునండీ .

ఆ అవునండీ .

ఇ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 652 అంబులెన్స్‌లు ఉన్నాయి . త్వరలోనే అదనంగా మరో 150 అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడమవుతుంది .

ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న వాహనాల సంఖ్య 32 . ఏర్పాటుచేస్తున్న 150 అంబులెన్స్‌లో 10 తూర్పు గోదావరి జిల్లాలో వినియోగించడమవుతుంది .

ఈ రోజుకు సగటున 60,000 ఫోన్‌కాల్స్ అందుతున్నాయి . వాటిలో దాదాపు అన్ని కాల్స్‌కూ హాజరవడం జరుగుతున్నది .

ఉ ప్రస్తుతం 100 వాహనలతో 4 జిల్లాల్లో అంటే, శ్రీకాకుళం, మహబూబ్ నగర్, ఆదిలాబాద్లు కడప జిల్లాల్లో పైలట్ ప్రాతిపదికపై ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీసులు ( ఎఫ్ . డి . హెచ్ . ఎస్ ) – 104 సేవలను అమలు చేయడమయింది. 25 .11 . 2008 తేదీ నాటికి నిజామాబాదు, నల్గొండ, చిత్తూరు జిల్లాలకు కూడా పాక్షికంగా ఈ సేవలను వర్తింపజేయడమయింది . 31 . 12. 2008 తేదీ నాటికి అదనంగా మరో 375 మొబైల్ హెల్త్ యూనిట్లతో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఈ సేవలను వర్తింపజేయాలని ప్రతిపాదించడమయింది .

శ్రీ రెడ్డివారి రెడ్డిపరెడ్డి : ఈ సర్వీసు ఏ విధంగా ఆర్గనైజ్ చేస్తారో చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ ఎస్ . చంద్రశేఖర్ : 104 మొబైల్ వెహికల్స్ ఏదైతే ఉన్నాయో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మెరుగైన, మరింత సమర్థవంతమైన ఆరోగ్యసేవలు అందించాలని ప్రభుతల్వం ఒక మంచి లక్ష్యంతో వాటిని రాష్ట్రం మొత్తంమీద 475 వాహనాలను పెట్టాలని ఆలోచన చేయడం జరిగింది . దీనితోపాటు రాష్ట్రప్రభుత్వం గిరిజన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదప్రజల ముంగిటికి వైద్యసేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో పబ్లిక్, ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్‌లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి . మొదట 100 వాహనాలు ప్రవేశపెట్టాము . డిసెంబరు 31 చివరి వరకు మొత్తం 475 వాహనాలు ప్రవేశపెట్టడం జరుగుతుంది . ప్రతి గర్భిణీ స్త్రీ ని పరిక్షించడం, రిస్క్ ఎమర్జన్సీ ప్రెగ్నెన్సీ కేసులు ఉంటే హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లడం, దానివలన ఎంఎంఆర్ తగ్గించడం జరుగుతుంది . చిన్నపిల్లలను పరీక్షించడం వారిని మానీటర్ చేయడం, ఇన్‌ఫ్యాంట్ మరణాలు నివారించడం, లో బర్త్ వెయిట్ నివారించడం పిల్లల్లో వచ్చే వ్యాధులను తగ్గించడం జరుగుతుంది . గ్రామస్థాయిలో బిసి, షుగర్ వంటి వ్యాదులు ల్యాబ్ ఇనుస్ట్రుమెంట్స్ ద్వారా గుర్తించి వారి ఆరోగ్య కార్యక్రమాలు మెరుగుపరచడం జరుగుతుంది. ప్రతి వాహనం, ప్రతి గ్రామానికి వెళ్లి నాలుగుగంటలు సర్వీసు చేయడం జరుగుతుంది . రోజుకు రెండు గ్రామాల చొప్పున ఒక వాహనం 56 గ్రామాలు కవర్ చేయడం కూడా జరుగుతుంది . ఇందులో అల్ట్రా సోనోగ్రఫీ, ల్యాబ్ డయాగ్నొస్టిక్ వంటి ఆధునిక పరికరాలు ఉంటాయి . ఆగస్టు 22వ తేదీన నాలుగు జిల్లాల్లో ప్రవేశపెట్టామని ముందే తెలియజేశాను . దీంట్లో ఒక్కొక్క వాహనం ఖర్చు రు . 25 లక్షలుగా ఉంటుంది . 475 వాహనాలకు గాను రు . 100 కోట్లు ఖర్చుచేయడం జరుగుతుంది .

శ్రీ రెడ్డివారి రెడ్డప రెడ్డి : అధ్యక్షా, 104, 108 లకు సంబంధించి రాష్ట్రంలో చాలామంది ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు లభ్యంగా వున్నారు . వారి సర్వీసులు వాడుకునేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తుందా? అదేవిధంగా 104కు సంబంధించి ఫార్మాసిస్ట్‌ల ఎంపిక ప్రక్రియ ప్రారంభించబడిందా? ప్రారంభించితే పార్మాసిస్ట్‌లను ఏ బేసిస్

మీద స్క్రీనింగ్ చేశారు? థర్డ్‌పార్టీ మీద తీసుకుంటుదా లేక ప్రభుత్వం నేరుగా తీసుకుంటుందా? 104కు సంబంధించి మండల హెడ్‌క్వార్టరు నుండి ఎన్ని కిలోమీటర్ల రేడియస్ ఉంటుంది . 108కు ఎన్ని కిలోమీటర్ల రేడియస్ ఉంటుంది ? హైవేల మీద యాక్సిడెంట్స్ జరిగినపుడు ఎన్ని కిలోమీటర్ల వరకు రిస్క్ కవరేజ్ చేస్తున్నారు? మెడికల్ కేర్ లభ్యమయ్యే వరకు తీసుకుని వెళుతున్నారా లేక పేషెంటును హాస్పిటల్ వరకు తీసుకుని పోతున్నారా చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ కె . దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, 108 సర్వీసులు సుదూరంగా ఉన్న గ్రామాలకు సర్వీసులు అందించలేకపోతున్నారనే అపప్రథ ఏదైతె ఉందో దానిని అధిగమించడానికి వీటిని ప్రారంభించారు అనేది నేను పత్రికలలో చదివిన అంశం. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కాకుండా ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి . అవి కాకుండా ఈ 104 సర్వీసులు నెలకు ఒకసారి ఒక్కొక్క గ్రామానికి వెళ్లి స్క్రీనింగ్‌చేసి, ఐడెంటిఫై చేసి, కాల్ సెంటర్లో మాట్లాడి అక్కడే మెడిసెన్స్ ఇస్తారని చదవడం జరిగింది . మూడు కిలోమీటర్ల రేడియస్‌కు పైబడిన గ్రామాలకు ఉంటుందని చెప్పారు . ఇది జరిగితే చాలా గ్రామాలు కవర్ అయ్యే అవకాశం ఉంది కాబట్టి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను .

మిస్టర్ ఛైర్మన్ : ప్రాక్టికల్‌గా ఎట్లా పనిచేస్తుంది తెలపాలని రెడ్డపరెడ్డిగారు అడిగారు . Recently last month I was called to attend one organization. There I saw one accident. Within 10 minutes the injured person was taken to nearest hospital. Practically we went to see that organization which is being run with the help of Government.

శ్రీ ఎస్ చంద్రశేఖర్ : అధ్యక్షా, 95 శాతం గవర్నమెంట్, 5 శాతం మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ సప్లయి వారిది. శాలరీస్, డ్రగ్స్, వెహికల్ మేనేజ్‌మెంట్ మొత్తం గవర్నమెంట్‌లో ఉంటుంది. ఆర్ఎంపి, పిఎంపిల గురించి గౌరవసభ్యులు అడిగారు . వారిని మొట్టమొదటిసారిగా 90 వేల మంది రాష్ట్రప్రభుత్వం గుర్తించి మొదటి ఫేజులో ఒక 48 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చి తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మాసిస్ట్‌లు, మేనేజ్‌మెంట్ కూడా వారిదే కనుక వారు సెలక్ట్ చేస్తుంటారు. ప్రభుత్వానికి సంబంధం లేదు. జీతాలు ప్రభుత్వం ఇచ్చే ఏర్పాటు చేస్తుంది.

ఉ. 11.20

మేనేజ్‌చేసేవరకు వారిది, జీతాలను మాత్రం ప్రభుత్వం ఇచ్చే ఏర్పాటు వుంది. గౌరవ సభ్యులు తెలియజేసినట్టు, రాష్ట్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లేని, వైద్య సౌకర్యాలు లేని ప్రతి మూడు కిలోమీటర్ల దూరం నుండి, పదహేను వందల హ్యాబిటేషన్ వున్న ప్రతి గ్రామానికి ఫిక్స్‌డే పెట్టి, అక్కడకు వెళ్లి, వారికి వైద్య సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.

**1987 దేవాదాయ ధర్మాదాయ చట్టం నుండి చిన్న ఆలయాలను మినహాయించుట**

ప్రశ్న నెం. 7 (1939) శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) సుప్రీంకోర్టు ఉత్తరువు ప్రకారం చట్టం పరిధి నుండి చిన్న దేవాలయాలను మినహాయిస్తూ 1987 దేవాదాయ చట్టాన్ని 2007 లో సవరించిన మాట నిజమేనా;

ఆ) అయితే, సదరు సవరణ ప్రకారం మినహాయించిన దేవాలయాల సంఖ్య ఎంత;

ఇ) మాచవరం మండలం, పిల్లుట్ల గ్రామంలోని స్వయంభు నీలకంఠేశ్వర స్వామి దేవాలయం జి.వి.జి.కె. ట్రస్టు, గురజాల మండలం గోగులపాటి గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయం, గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలంలోని పెద్దగార్లపాడు దేవాలయం కలిగివున్న భూముల వివరాలేమిటి; సదరు భూముల విషయంలో అందిన ఆదాయం వివరాలేమిటి?

దేవాదాయ శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ జె.రత్నాకర్‌రావు).

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. అయితే, ధర్మాదాయ, మత సంస్థ లేదా దేవాదాయానికి సంబంధించి చట్టంలోని 29 విభాగం ప్రకారం, వార్షికంగా 2 లక్షల రూపాయలకు తక్కువ ఆదాయం కలిగివున్న 6వ విభాగంలోని 'సి' ఖండం క్రింద ప్రచురితమైన జాబితాలో చేర్చిన వాటికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును నియమించాల్సిన అవసరం లేదు.

ఇ) భూములు, వాటి ఆదాయ వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| వరుస సంఖ్య | సంస్థ పేరు | సంస్థ కలిగివున్న భూమి విస్తీర్ణం ఎకరాలు-సెంట్లు | | 2007-08లో భూముల పై వచ్చిన ఆదాయం |
|---|---|---|---|---|
| 1. | జి.వి.జి.కె.ఎస్టేట్స్ పిల్లుట్ల గ్రామం మాచవరం మండలం గుంటూరు జిల్లా | మాగాణి | 60-10 | 95,200 + 46 ½ వరి బ్యాగులు |
| | | మెట్ట | 106-89 | |
| | | పచ్చికబీడు భూమి | 165-33 | 1,58,700<br>1,03,000 |
| | | | 332-32 | 3,56,900+ 46½ వరి బ్యాగులు |
| 2. | శ్రీ నీలకంఠేశ్వరస్వామి దేవాలయం గోగులపాడు గ్రామం గురజాల మండలం గుంటూరు జిల్లా | | 63-49(మెట్ట) | ఏమీ లేదు రైతు కూలి సంఘం అనధికారికంగా స్వాధీనం చేసుకున్న కారణంగా |
| 3. | శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం గోగులపాడు గ్రామం గురజాల మండలం గుంటూరు జిల్లా | | 78-68 | ఏమీ లేదు రైతు కూలి సంఘం అనధికారికంగా స్వాధీనం చేసుకున్న కారణంగా |
| 4. | శ్రీ సీతారామస్వామి దేవాలయం పెద్దగార్లపాడు గ్రామం దాచేపల్లి మండలం గుంటూరు జిల్లా | | 57-81 | ఏమీ లేదు రైతు కూలీ సంఘం అనధికారికంగా స్వాధీనం చేసుకున్న కారణంగా |
| 5. | శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం పెద్దగార్లపాడు గ్రామం దాచేపల్లి మండలం గుంటూరు జిల్లా | | 49-47 | ఏమీ లేదు రైతు కూలీ సంఘం అనధికారికంగా స్వాధీనం చేసుకున్న కారణంగా |
| 6. | శ్రీ సోమలింగేశ్వరస్వామి దేవాలయం పెద్దగార్లపాడు గ్రామం దాచేపల్లి మండలం గుంటూరు జిల్లా | | 30-06 | ఏమీ లేదు రైతు కూలీ సంఘం అనధికారికంగా స్వాధీనం చేసుకున్న కారణంగా |

అధ్యక్షా, 'ఇ' ప్రశ్నకు సంబంధించి, ఏమైనా ముఖ్యమనుకుంటే, ఆ విషయాన్ని నా దృష్టికి తీసుకువస్తే నేను సమాధానం చెప్పుటకు సిద్ధంగా వున్నాను. ప్రశ్నలో చాలా దేవాలయాలకు వుండే భూమి వివరాలను, దేవాలయానికి వచ్చే ఆదాయం వివరాలు అడిగారు, వాటికనుగుణంగా సమాధానం వివరంగా ఇవ్వడం జరిగింది. ఇంకా ఏమైనా అడగవల్సి వుంటే అడిగేదని గౌరవ సభ్యులకు మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: అధ్యక్షా, స్పెసిఫిక్‌గా అడుగుతాను. జి.వి.జి.కె. ఎస్టేట్స్‌లో మీరు చూపినదాని ప్రకారంగా 166 ఎకరాలు మెట్ట గాని, మాగాణికి సంబంధించిన భూమి వుంది. ఆ 166 ఎకరాలకు గానూ మంత్రి గారు చూపిన స్టేటుమెంటు ప్రకారం ఫలసాయం/ఆదాయం చూస్తే, కౌలుకు ఇస్తేనే ఎకరానికి ఎనిమిది వేల రూపాయల చొప్పున మినిమమ్‌గా వుంది. అట్లాంటప్పుడు 166 ఎకరాలకు ఆ లెక్క ప్రకారంగా ఎంత ఆదాయం వస్తుందో, అదే విధంగా ఆదాయం కూడా సరిగా వస్తుందో లేదో కూడా వారినే పరిశీలించవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి గారు, ఇప్పటికే సమయం గడచిపోతున్నది.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: అధ్యక్షా, దేవాలయ భూములు అన్యాక్రాంతమైపోయి, అసలు ఆదాయం లేనటువంటి రోజుల్లో, ఆ అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు, మీరు ఆ అంశానికి సంబంధించి చిన్నచూపు చూడడమనేది చాలా విచారించవలసిన విషయం. గౌరవ మంత్రిగారు చాలా సింపులుగా దేవాలయాలకు ఆదాయం వస్తుందని, అన్నారు. నేను రావడం లేదని నిరూపించడానికి సిద్ధంగా వున్నాను. ఆ నిరూపణకు కూడా నిలవడానికి సిద్ధంగా వుండాలని నేను కోరుతున్నాను. గతంలో జి.వి.జి.కె. ఎస్టేట్స్‌కు సంబంధించి జి.వి.జి.కె. ట్రస్టు క్రింద వారు నిర్వహించేటప్పుడు 250 మంది అనాథలు అక్కడ విద్యనభ్యసించేవారు. అలాంటిది ఈరోజున కేవలం అది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీతాలకు, క్లర్కుల నిర్వహణకు మాత్రమే సరిపోతుంది. భూమి అంత కూడా నిరూపయోగమౌతున్నాయి. అలాంటప్పుడు ధర్మంతో చేసేటటువంటి ధర్మదాతల విషయమేమిటి? ఇకముందు ఇలా జరిగినట్లైతే, ధర్మదాతలు ఎవరైనా తమ భూములను ఇవ్వడానికి ముందుకు వస్తారా? అన్యాక్రాంతంగా వున్నటువంటి దేవాలయ భూములను కూడా స్వాధీనపరచుకుంటుంటే, మనం కళ్లు మూసుకుని చూస్తూ, అలాగే దేవాలయ భూములను ఎవరో స్వాధీనపరచుకున్నారని చెబుతూ వుంటే దేవాలయాల నిర్వాహణే భారంగా పరిణమిస్తోందని, దేవాలయాలు ఎలా గడవాలని, తమరికి తెలియజేసుకుంటున్నాను. అలాగే శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, గోగులపాడు గ్రామం, గురజాల మండలం, గుంటూరు జిల్లా నందు అర్చకునికి రూ.1,200/-లు జీతం క్రింద ఇస్తున్నారు. రూ.1,200/-లతో అతని కుటుంబం ఎలా గడుస్తుందో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. ఇది విచారించవలసిన విషయమా? ఆలోచించాల్సిన విషయమా? లేకా నిర్ణయం తీసుకోవాల్సిన విషయమా? మీరే నిర్ణయించండి. గౌరవ మంత్రి గారు అన్ని సక్రమంగా జరుగుతున్నాయని తెలిపారు కాబట్టి, నేను మీ ద్వారా పై విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, ప్రత్యేకంగా అన్నీ సక్రమంగా జరుగుతున్నాయని నేను ఎప్పుడు, ఎక్కడా చెప్పలేదు. వారు తెలిపిన దేవాలయాలకు సంబంధించి, శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించి దీర్ఘకాలికంగా ఎంత ఆదాయం వస్తుందంటే, వాస్తవంగా ప్రభుత్వ ఆధీనంలో వున్నటువంటి భూమి యందు, చాలా భాగం రైతు కూలీ సంఘాల వారు భూమిని స్వాధీనపరచుకున్నారు. కబ్జా చేసుకున్నారు. ఆ విషయంలో ప్రభుత్వానికి సంబంధించి కేవలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, పూజారి మాత్రమే వుంటారు. వాళ్లు అడ్డగించడానికి ప్రయత్నం చేసిననూ

ఫలితం కనిపించడం లేదు. ఆ విషయంలో కోర్టు కొంత వరకు ప్రభుత్వానికి అనుకూలంగా వున్నది. ఈ విషయం కోర్టు ద్వారానే పరిష్కారమౌతుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేగాక కొంత భూమి గృహాల కోసమై హౌసింగ్ శాఖ వారికి కూడా అప్పగించడం జరిగింది. హౌసింగ్ శాఖ వారు కమిటీల ద్వారా భూమి పంపిణీ చేస్తున్నారు. ఆ కమిటీల్లో మాకు సభ్యత్వం ఇవ్వకుండా, వేరే వారికి సభ్యత్వం ఇచ్చి, రూ. 50,000/-లకు గానూ రూ.25,000/- లకే ఇచ్చిన విషయమై ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని సంప్రదించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం ఏ ఒక్క ఎకరం భూమిని విడచిపెట్టడానికి కూడా సిద్ధంగా లేదు. ఆ విషయంలో ఇప్పటికే పోలీసు శాఖ సహకారం తీసుకోవడం జరిగింది. అయిననూ కాలయాపన జరుగుతున్నది. ఈ విషయాలన్నీ గౌరవ సభ్యులకు తెలిసిన విషయాలే. ఇందుకు రాష్ట్ర హైకోర్టును సంప్రదించి కేసు వేయడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. ఏదైనా స్పెసిఫిక్‌గా అంశానికి సంబంధించి వ్రాతపూర్వకంగా గౌరవ సభ్యులు ఇచ్చినట్లైతే, ప్రభుత్వం వెంటనే సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చి, చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: అధ్యక్షా, దేవాలయాలకు సంబంధించిన చిన్న ప్రశ్న వేయదలచాను.

MR.CHAIRMAN: I am not allowing any body. Now the time is already 11.20 A.M. Please take your seat. Question hour is over.

శ్రీ సింగం బసవపున్నయ్య: అధ్యక్షా, దేవాదాయ శాఖ మంత్రి గారు సభలో వున్నారు కాబట్టి వారికి చిన్న మనవి. దేశంలో జగత్ ప్రసిద్ధి గాంచిన తిరుపతి నందలి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రసాదాన్ని సభ సమావేశాల్లో ప్రభుత్వం తరుపున సభ్యులకు సరఫరా చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రసాదాన్ని సమావేశాలప్పుడు సభ్యులకు అందజేయాలని కోరారు. ప్రసాదం విషయంలో నేను కూడా నగదు చెల్లించి ప్రసాదం కొనుగోలు చేయాల్సి వుంటుంది. వచ్చే సమావేశాలకు తప్పకుండా ఆ ప్రయత్నం చేస్తాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: అధ్యక్షా, జి.వి.జి.కె. ఎస్టేట్స్‌కు సంబంధించి వంశపారంపర్య ధర్మకర్తలు వున్నారు. వారికైనా ఎస్టేట్స్‌కు సంబంధించిన భూములను ప్రభుత్వం అప్పగించమని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అందుకు సంబంధించి శ్రీ గుర్రం వేణుగోపాలకృష్ణా రెడ్డి గారు 440 ఎకరాల భూమిని ధర్మం చేశారు. వంశపారంపర్య ధర్మకర్తలు వున్నారు. వారికి అప్పజెప్పమని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు: అధ్యక్షా, ప్రభుత్వం అందుకు సిద్ధంగా వున్నాం, కానీ అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు ప్రభుత్వం తట్టుకోలేకున్నది. రైతు కూలీ సంఘాల వారు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. వారు వెలిబుచ్చినటువంటి విషయం వాస్తవమే. ప్రభుత్వం కూడా ప్రయత్నం చేస్తోంది. తప్పకుండా ప్రయత్నం చేయడం జరుగుతోంది. అదే విధంగా పూజారి జీతానికి సంబంధించిన విషయాన్ని సభ్యులు ప్రస్తావించారు. తప్పకుండా వ్రాతపూర్వకంగా వ్రాసి పంపినట్లైతే చర్యలు గైకొనబడతాయని తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రి గారిని వంశపారంపర్య ధర్మకర్తలకు భూమిని అప్పగించమనండి.

శ్రీ జె.రత్నాకర్ రావు: అధ్యక్షా, అప్పగించడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ న్యాయపరంగా కొన్ని ఇబ్బందులున్నాయి.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: లీగల్‌గా ఏమి ఇబ్బంది వుండదు. నేను మీ దగ్గరకు వచ్చి వ్రాతపూర్వకంగా ఇస్తాను.

శ్రీ జె.రత్నాకర్ రావు: సరే, మీరు వ్రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వండి. నేను పరిశీలిస్తాను.

MR. CHAIRMAN: Question No. 8 (2084), already answered by the Major and Medium Irrigation Minister.

**AMOUNT SANCTIONED FOR FDR WORKS**

Q. No. 9 (2072)

SRI R.Venkatrama Reddy:

Will the Hon'ble Minister for Minor Irrigation be pleased to state:

a) The district wise details of the amount sanctioned for the FDR works during Khariff season of 2008-09 in the State;

b) The details of the amount spent for the works during the above period in the State in general and in Nizamabad in particular ?

MINISTER FOR MINOR IRRIGATION (SRI MAGANTI VENKATESWARA RAO).

a) An amount of Rs.1500.00 lakhs has been sanctioned for FDR works during Khariff season 2008-09 in 14 Districts. A statement of District wise sanctions is placed on the Table of the House.

District wise amount sanctioned for FDR works during Khariff Season 2008-09

| S.No. | District | Amount sanctioned for Immediate Restoration of FDR Works (Rs.in Lakhs) |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. | Srikakulam | 107.25 |
| 2. | Vizianagaram | 318.03 |
| 3. | Visakhapatnam | 1.00 |
| 4. | West Godavari | 11.35 |
| 5. | Krishna | 45.55 |
| 6. | Khammam | 265.23 |
| 7. | Warangal | 308.90 |
| 8. | Nalgonda | 257.50 |
| 9. | Karimnagar | 31.75 |
| 10. | Adilabad | 19.60 |
| 11. | Nizamabad | 15.45 |
| 12. | Medak | 58.35 |
| 13. | Guntur | 9.20 |
| 14. | Ranga Reddy | 34.55 |
| | T O T A L | 1483.71 |

b) Payments for the immediate restoration of F.D.R. works taken up in the Flood damaged districts including Nizamabad District are in progress.

శ్రీ ఆర్.వెంకట్రామారెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, రెగ్యులర్ కాంట్రాక్టర్లకైతే బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరిగినా ఫర్వా లేదు. లోకల్‌గా ఫ్లడ్ డ్యామేజి పనులు చేసిన చిన్న, చిన్న రైతులకు బిల్లుల చెల్లింపులో అరు నెలల వరకు పరిష్కారం కాక, ఆలస్యం జరుగుతున్నది. చిన్న మొత్తాల్లో అంటే రూ. 20,000/- లేదా రూ.30,000/- ల లోపు బిల్లుల విషయంలో ఆలస్యం కాకుండా ఇబ్బందులు కల్గకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. చిన్న మొత్తాల చెల్లింపు విషయంలో ఆలసత్వం చూపకుండా వెంటనే చెల్లించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ మాగంటి వెంకటేశ్వర రావు: అధ్యక్షా, సాధారణంగా ఫ్లడ్స్ పనులకు సంబంధించి పనులను పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు అప్పగించడం జరగదు. చిన్న చిన్న పనులను రైతులకే అప్పగించడం జరుగుతోంది. పనులను సత్వరమే చేసిన వారికి బిల్లుల చెల్లింపు విషయంలో ఆలస్యం జరగడం లేదు. ఏమైనా వుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో ఫ్లడ్స్ డ్యామేజస్‌కు సంబంధించి మొత్తం 276 ట్యాంకులు దెబ్బతిన్నాయని గుర్తించడం జరిగింది. అందు విషయమై ఇప్పటికే దాదాపు రూ.15.00 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా ఇప్పటికీ దాదాపు రూ.90.00 లక్షల వరకు ఖర్చు పెట్టడానికి ప్రతిపాదనలు సిద్ధంగా వున్నాయి. ఏది ఏమైనప్పటికి రైతులకు ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాల్లో ఎక్కడ కూడా ప్రభుత్వం ఆలసత్వ దోరణి ప్రదర్శించకుండా చర్యలు గైకొని, బిల్లులు కూడా త్వరగా చెల్లించే కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్.వెంకట్రామారెడ్డి: అధ్యక్షా, బిల్లులు చెల్లించడం లేదని నా దృష్టికి వచ్చింది. అందు విషయమై త్వరగా ఆదేశాలు సంబంధిత అధికారులకు ఇప్పించవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మాగంటి వెంకటేశ్వర రావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయమేమిటంటే రైతులకు బిల్లులు త్వరగా చెల్లించండి. వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పనులు చేసిన వాటికి త్వరలోనే బిల్లులు చెల్లించడం జరుగుతోంది. ఇప్పటికే ఆ ప్రక్రియ ప్రాసెస్‌లో వుంది. దాని వల్ల ఇబ్బంది పడనక్కర్లేదు. మీరు చెప్పినట్లుగా మీ జిల్లాలో వున్న సమస్యే మిగితా రాష్ట్రంలో వున్న అన్ని జిల్లాలో వుంది. తప్పని సరిగా పరిశీలించి త్వరగా బిల్లులు చెల్లించే ఏర్పాటు చేస్తానని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## మద్యం అమ్మకాలపై ఆదాయం

ప్రశ్న నెం.10 (2096)

డా.మసాల పద్మజ, శ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి.

గౌరవనీయులైన మద్య నిషేదం, ఆబ్కారీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో వైన్ షాపులు, బార్‌లు, బెల్టు షాపుల సంఖ్య ఎంత;

ఆ) వైన్ షాపులు, బార్‌ల కోసం లైసెన్స్ ఫీజు ద్వారా ఆర్జించిన ఆదాయమెంత; 2004 సంవత్సరం నుండి సారాయి అమ్మకాలపై అమ్మకం పన్ను ద్వారా ఆర్జించిన ఆదాయం ఎంత;

ఇ) బెల్టు షాపులను మూసివేసేందుకు జారీ చేసిన ఉత్తరువులను ఎంత మేరకు అమలు పరిచారు?

MR. CHAIRMAN: Minister for Revenue on behalf of the Minister for Excise & Prohibition.

మద్య నిషేదం, ఆబ్కారీ శాఖ మంత్రి గారి తరుపున రెవిన్యూ శాఖ మంత్రి గారి సమాధానం (శ్రీ ధర్మాన ప్రసాదరావు).

అ) రాష్ట్రంలో ప్రస్తుతం 6596 ఎ4 షాపులు (రిటైల్ అవుట్‌లెట్లు), 1359 బార్‌లు నడుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆబ్కారీ చట్టాల క్రింద లిక్కర్ బెల్టు షాపు ఏర్పాటుకు అవకాశం లేనందున బెల్టు షాపులు ఏమీ లేవు.

ఆ)

| వరుస సంఖ్య | సంవత్సరం | ఎ4 షాపులు/బార్‌లు నుండి కౌలు మొత్తం/లైసెన్స్ ఫీజు (రూ.కోట్లలో) | అమ్మ కం పన్ను/వ్యాట్ ద్వారా ఆర్జించిన ఆదాయం (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1. | 2004-05 | 482 | 1741 |
| 2. | 2005-06 | 813 | 1984 |
| 3. | 2006-07 | 1085 | 2517 |
| 4. | 2007-08 | 1146 | 3226 |
| 5. | 2008-09 (ఏప్రిల్-అక్టోబరు) | 1272.35 | 2097.35 |

ఇ) 2008-09 (అక్టోబరు వరకు) సంవత్సరానికి 6658 అక్రమ సారాయి అమ్మకం కేసులను కనుగొనడమయింది. 6351 మంది వ్యక్తులను అరెస్టు చేయడమయింది.

ఉ. 11.30

డా.మసాల పద్మజ: అధ్యక్షా, గతంలో కాంగ్రేసు ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంచెలంచెలుగా మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత దానికి విరుద్ధంగా ఎక్కడ చూసినా కూడా మద్యాన్ని ప్రోత్సహిస్తున్నట్టుగా మద్య పాన దుకాణాలు వెలిశాయి. ఈ రకంగా రాష్ట్రంలో మంచి నీటి సౌకర్యం లేని గ్రామాలు చాలా వున్నాయి కానీ, మద్య పాన దుకాణం లేని గ్రామాలు లేవు. రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలకు ఈరోజు ఎంతెంత నిధులు ఖర్చు పెడుతున్నారో, అంతకు మూడింతల నిధులను మద్య పానం ద్వారా ప్రభుత్వానికి రాబట్టడానికి చూస్తోంది. అలాగే 2008-09వ సంవత్సరానికి మద్యపానం ద్వారా దాదాపు రాష్ట్రానికి రూ. 12000.00 కోట్ల ఆదాయం రాబట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం వుంది. ఈ మధ్య కాలంలో కల్తీ మద్యం త్రాగడం కారణంగా రాష్ట్రంలో చాలా మంది అనారోగ్యం బారినపడి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ వ్యవహార శైలి మాత్రం అందుకు భిన్నంగా వుంది. ఏమిటంటే బాగా కల్తీ మద్యం త్రాగి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచండి, త్రాగడం వలన గుండెకు గానీ, కిడ్నీలకు సంబంధించిన వ్యాధులు వచ్చినట్లైతే, మీకు అందుబాటులో 'ఆరోగ్య శ్రీ' పథకం వుంది. ఆ పథకం క్రింద తెల్ల రేషన్ కార్డు వుంటే, కార్పొరేట్ వైద్యం అందిస్తోందనే రీతిలో ప్రభుత్వం వుంది.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడేటప్పుడు అధికార పార్టీ సభ్యులు అడ్డుతగులుతున్నారు. నా హక్కులకు భంగం కల్గకుండా చూడాల్సిన బాధ్యత మీపైన వుంది. నా యొక్క సప్లిమెంటరీని కొద్ది నిమిషాల్లో ముగిస్తాను. అలాగే బెల్టు షాపులు లేనే లేవని సమాధానం సభకు గౌరవ మంత్రి గారు ఇచ్చారు. గతంలో రెండు నెలల క్రితం గౌరవ ముఖ్యమంత్రి గారే స్వయంగా నెల రోజుల వ్యవధిలో బెల్టు షాపులు తీసేయాలని ఆదేశించారు. దానిని బట్టి గౌరవ మంత్రి గారి సమాధానం చూస్తే, సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రి గారే సత్యదూరమైన మాటలను, విషయాలను చెప్పారని భావించాలా? లేకపోతే గౌరవ మంత్రి గారు సభకు ఇచ్చిన సమాధానం తప్పుడు సమాధానంగా భావించాల్సి వుంటుంది. కాబట్టి దీనిపైన క్లారిఫికేషన్ ఇవ్వాల్సిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను.

(అంతరాయం )

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నేను అనుకుంటున్నాను ఏమిటంటే ఏ ప్రభుత్వం కూడా మద్యం సేవించాలని ప్రజలకు చెప్పే విధంగా వుండదనేదే నా అభిప్రాయం. మద్యం వలన ప్రభుత్వానికి మంచి జరుగుతుందని భావించినవాళ్లం కాదు, అలాగే ఈ ప్రభుత్వం కాదు. ప్రపంచవ్యాప్తంగా మద్యం వలన ప్రజలకు నష్టం జరుగుతుందనేది అందరు అంగీకరించే నిజం. గడిచిన కాలంలో కూడా కొన్ని రాజకీయ పార్టీలు మద్యాన్ని నిషేధిస్తామని చెప్పడం, అధికారంలోకి వచ్చాకా దాన్ని అమలు చేయలేక మళ్లీ మొదలు పెట్టడం, మొదలు పెట్టిన తరువాత వచ్చిన పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం రెవిన్యూ పెంచుకోవాలనే ఉద్దేశంతో కొన్ని ప్రయత్నాలు జరగడం మనందరం చూశాం. గతంలో ఆ విషయంలో అనేక విమర్శలు కూడా వచ్చాయి. అయితే నేడు ఈ ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశం ఏమిటంటే మద్యాన్ని క్రమేపి తగ్గించే విధంగా చేయాలని, అందుచేత విషయాన్ని చూస్తే, గౌరవ సభ్యురాలైన డా.మసాల పద్మజ గారికి కూడా చెబుతున్నాను. ఏమిటంటే గత సంవత్సరపు గణాంకాలను చూసినట్లైతే, ఈ ప్రభుత్వం మద్య పానం విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి వుందా లేదనేది స్పష్టమౌతోంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఇంతకు ముందు ప్రభుత్వం అధికారంలో వున్న 2003-04 సంవత్సరానికి సంబంధించిన లెక్కలను చూస్తే, లిక్కర్ షాపులు, రిటైల్ ఔట్‌లెట్‌లు రాష్ట్రంలో 7,118 వుండేవి. అలాగే బార్లు 1,418 వుండేవి. ఈ రెండు కలిసి మొత్తం 8,536 బార్లు, రిటైల్ ఔట్‌లెట్లు రాష్ట్రంలో వుండేవి. ఇది అధికారికంగా గత తెలుగు దేశం ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి, మద్య పాన అమ్మకాలను ప్రోత్సహించిన సంఖ్య. ఇప్పుడు చూస్తే, ఐదు సంవత్సరాల తరువాత, సహజంగా సభ్యులు చేసిన ఆరోపణ నిజమైతే సంఖ్య 8,000 నుండి 16,000లకు పెరగాల్సింది. కానీ ఇక్కడ 7,951కి తగ్గినాయి. అక్కడే ప్రభుత్వ విధానం సభ్యులకు స్పష్టంగా అర్థమౌతోంది. ఇక అదే విధంగా తగ్గిస్తోందనే విషయానికి వస్తే, ప్రభుత్వానికి క్లారిటి వుంది. ప్రభుత్వంపై ఆరోపణలు చేసి అభాసుపాలు చేయాలనే మాట్లాడుతున్నారు తప్ప, నిజంగా విమర్శలకు ఇందులో తావు లేదు. గతంలో 2007-08లో అక్రమంగా బెల్టు షాపులు పెట్టి, అమ్మకాలు కొనసాగించే వారిపైన పెట్టిన కేసుల సంఖ్య 5,366, అందులో అరెస్టు అయిన వారి సంఖ్య 5,241. అదే విధంగా 2008-09 సంవత్సరానికి తీసుకుంటే అక్టోబరు వరకు 6,658 కేసులు నమోదుకాగా, అందులో 6,566 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇది కేవలం ఏడు మాసాలకు సంబంధించిన సంఖ్య. అంటే రెట్టింపు దిశగా అక్రమంగా మద్యం అమ్మే వాళ్లపై కేసులు నమోదుచేసి అరెస్టు చేయడం జరిగింది. ఎక్సైజ్ చట్టం ప్రకారం అసలు బెల్టు షాపులు అనేదానికి అవకాశం లేదు. ఉదాహరణకు దొంగతనం విషయానికి వస్తే, లా అండ్ ఆర్డర్ మంత్రి గారిని రాష్ట్రంలో దొంగతనాలు జరగడం లేదా అని ఎవరైనా అడిగితే, చట్ట ప్రకారంగా దొంగతనానికి అవకాశం వుండదు. దొంగతనం జరిగినప్పుడు కేసులు నమోదు చేస్తాంటారు. అనుమానాస్పద వ్యక్తులను అరెస్టు చేస్తుంటారు. అధికారుల దృష్టికి రానివి, ఫిర్యాదులు అందకుండా వుండేటివి, అక్రమంగా నడిచేవాటిని పట్టుకోలేకపోవడమనేది అక్కడక్కడ నడుస్తుంటాయి. అదే విధంగా ఇక్కడ కూడా, రాష్ట్రంలో బెల్టు షాపులు లేవని నేనడం లేదు. మీ ఆరోపణలను నేను వ్యతిరేకించడం లేదు. బెల్టు షాపు వుండేదగ్గర, ఆ విషయం అధికారుల దృష్టికి వచ్చినప్పుడు, అధికారుల తనిఖీల్లో కనుగొనడం జరిగితే, ఇంకా ఇతర సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి వస్తే ఎవరిని ఉపేక్షించడం లేదు. ప్రభుత్వం కూడా రెండు విషయాల్లో చాలా స్పష్టంగా వుంది. ఏమిటంటే అక్రమాలు జరిగిన పక్షంలో సంబంధిత అధికారులు కఠినమైనటువంటి చర్యలు తీసుకోవల్సిందిగా శాఖా కమీషనర్ నుండి అధికారులందరికి, కంట్రోలింగ్ చేసే జిల్లా అధికారులకు టైమ్ టు టైమ్ ప్రకారం ఆదేశాలందాయి. తరువాత దశల వారిగా మద్య పానాన్ని తగ్గించాలనేదే, త్రాగుడు మాన్పించాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఆ ప్రయత్నమే ప్రభుత్వం చేస్తోంది.ప్రభుత్వం ఆదాయం పెంచుకోవాడానికి ప్రయత్నం చేస్తోందనే మాట నిజం కాదు.

ప్రభుత్వం రాబడి పెంచుకోవాలనే ఉద్దేశం వున్నా, అవసరం వున్నా కూడా, మద్యంపైనా ఆధారపడాలనేది ప్రభుత్వ ఆలోచన కాదని, పరిస్థితి లేదని ఇంతకు ముందు చెప్పినట్టుగా, తగ్గిన లెక్కల ప్రకారం నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక ఒకవైపు మద్యపానాన్ని డిస్‌కరెజ్ చేయడానికి గానూ, ఈ సంవత్సరం కూడా మద్యపానానికి సంబంధించి రూ.10,000 కోట్లు బడ్జెట్ నందు కేటాయించడం జరిగింది.

మ. 11.40

ఎందుకంటే, ఇది డిక్రీజ్ చేస్తున్న సందర్భం, మీరు చూస్తే. ఇక ఒక వైపు మద్యపానాన్ని డిస్కరేజ్ చేయడానికి ఈ సంవత్సరం కూడా బడ్జెటులో రూ.15 కోట్లు పెట్టడం జరిగింది. రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోనూ కొన్ని కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. వాటి కోసం నిధులు కూడా విడుదల చేయడం జరిగింది. ఒక ప్రచారం కూడా సాగుతోంది. ఒకేసారి ఈ మద్యపానాన్ని మనం మానిపించడంలో గతంలో ఫెయిల్ కావడం జరిగింది. ఒక్కొక్క పార్టీ ఒక్కొక్క విధంగా దీనిని ఉపయోగించుకోవడం జరుగుతోంది. ఇట్లా జరుగుతోందని ప్రభుత్వం మీద నెట్టడం కోసం ప్రయత్నం చేయడం. వాళ్లు లాస్ట్ టైమ్ చేస్తే అది ప్రజలకు ప్రయోజనకరంగా వుందని చెప్పే ప్రయత్నం. నేను చూశాను. గతంలో నేను అపోజిషన్‌లో ఉన్నపుడు కూడా మాట్లాడేను.

ఒక ప్రధానమైన పత్రిక రాష్ట్రంలో ఎడిటోరియల్‌లో రాసింది. అప్పుడు విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రి గారు వుండే వారు. ఇప్పటిలాగే అప్పుడు కూడా మద్యపానం ఉండేది. ఉంటే ఆనాటి పొలిటికల్ పార్టీలు నిషేధం పెట్ట మని కోరాయి. కొన్ని ఉద్యమానికి ప్రారంభం చేస్తే, కొన్ని ఊపిరి పోయడం జరిగింది. ఒక పత్రిక దానికి నాయకత్వం వహించడం జరిగింది. మద్యపానం వల్ల సమాజం ఎంత నిర్వీర్యం అయిపోతోంది అన్న విషయం మీద ఆ పత్రిక పోరాటం చేస్తున్నపుడు నేను చాలా అభినందించాను. నిజంగా ఈ సమాజంలో ఇలాంటి రుగ్మత తొలగించడం కోసం ఎంత పట్టుదలగా ఎంత కమిటెడ్‌గా చేస్తున్నాడని ఆశ్చర్యపోయాను. తర్వాత భాస్కర రెడ్డి గారి ప్రభుత్వం పోవడం, తెలుగుదేశం ప్రభుత్వం రావడం జరిగింది. రాను రాను మళ్లీ తెరిపించి, నేను చెప్పిన సంఖ్యకు తీసుకువెళ్లే పరిస్థితి ఏర్పడింది. మద్య పాన నిషేధం పెట్టి, ఎత్తేసిన సందర్భంలో ఇదే పత్రిక మళ్లీ ఎడిటోరియల్‌లో ఏం రాసిందంటే, సరైన సమయంలో సముచిత నిర్ణయం తీసుకుందట ప్రభుత్వం. ఏ నిర్ణయం అయినా మద్యపానానికి సంబంధించి ఒక సమయంలో చెడ్డ నిర్ణయం, మరొక సమయంలో మంచి నిర్ణయం అవుతుందాండీ? ఒక ప్రభుత్వం పోస్తే హానికరం, ఇంకో ప్రభుత్వం పోస్తే అది ఆరోగ్యకరం అని రామోజీరావు గారికి ఎట్లా కనిపించిందో మరి. ఇట్లాంటి రాజకీయాలకి ఈ విషయంలో మనం వెళ్లడం సముచితం కాదని నా అభిప్రాయం. ఇది స్లోగా తగ్గించే ప్రయత్నం చేద్దాం. ఇది ఒక ప్రభుత్వం వల్లనే సాధ్యం అవుతుందని కాదు. సమాజాన్ని అంతటినీ మనం చైతన్యపరచాలి. ప్రభుత్వం ఆలోచన ఏమిటంటే, రానురాను ఈ మద్య పానానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి అవసరమైన నిధులను పెంచుతూ, మరింత ఎక్కువ మందిని ఉద్యమంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం స్లోగా ప్రయత్నం చేస్తుంది. చివరకు మనమందరం ఆశించిన పరిస్థితి రాష్ట్రంలో రావాలని కోరుకుందాం. ప్రయత్నిద్దాం. తప్పకుండా సుదీర్ఘ కాలంలో విజయం సాధిస్తామని నమ్ముతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : మద్యపాన నిషేధ ప్రచార కమిటీ చేస్తున్న ప్రచారం వల్ల ఏమైనా లాభం కలిగిందా? రెండవది, బెల్టు షాపులనేవి ప్రతి చోట ఉన్నాయి. చాలా ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యమంత్రి గారి దృష్టికి తేవడం జరిగింది. వారు అన్నిటినీ కూడా మూసి వేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కంప్లయింట్ వచ్చిన వాటినే చేస్తామని మీరు చెప్పడం జరిగింది. జిల్లా స్థాయిలో ఈ బెల్టు షాపుల నిరోధానికి అఖిల పక్షంతో ఒక కమిటీని వేస్తారా? నిజంగా మీకు ఈ బెల్టు షాపుల నిషేధంపై చిత్తశుద్ధి వుంటే, ఆ విధంగా చర్యలు తీసుకోవాలి. లేకపోతే లైసెన్సులు ఇచ్చెయ్యండి. డబ్బయినా వస్తుంది.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, నాకు ఒక మాట చెప్పాలని ఉంది. రాజశేఖర రెడ్డి గారు ఉచిత విద్యుత్తు మీద తొలి సంతకం చేసి, దానిని ఇప్పుడు కూడా కొనసాగిస్తున్నారు. అదే విధంగా కీర్తిశేషులు, గౌరవనీయులు ఎన్.టి.రామారావు గారు మద్యపాన నిషేధం మీద తొలి సంతకం చేశారు. కాని రాను రాను రెవెన్యూ పెరగడం లేదని, రిజిస్ట్రేషను ఫీజులు పెంచి, అన్ని ఛార్జీలు పెంచి, పెంచి, చివరకి మద్య నిషేధాన్ని తుంగలోకి తొక్కి, మద్యపానాన్ని అమలు చేశారు. అది సభలో అందరూ తెలుసుకోవాలని చెప్పాను అధ్యక్షా.

ప్రకటన

కార్యక్రమ పట్టికలలో చేర్చబడని నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మొదలగు వాటి గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that as per the practice in vogue answers to 25 Starred Questions, 1 Unstarred Questions and 5 Short Notice Questions which were not included in the lists till 05-12-2008 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

**(అనుబంధం)**

I am also to announce to the House that in respect of the Starred, Unstarred and Short Notice Questions and Notices under Rule-70 and Rule-311 admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

Now, Tea-Break for 15 minutes

(The House then adjourned at 11-47 AM for Tea-Break for 15 minutes)

మ. 12.10

( సభ టీ విరామానంతరం మ. 12.10ని.లకు తిరిగి సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.ఎమ్. గౌస్ గారి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేయడం గురించి

మిస్టర్ ఛైర్మన్ : ''ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ ఎస్.ఎమ్. గౌస్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ ఎస్.ఎమ్. గౌస్ గారు ఆగస్టు 30వ తేదీన 1928వ సంవత్సరంలో హనుమంతునిపాడు గ్రామము, ప్రకాశం జిల్లాలో జన్మించారు. వీరు 1981–83 సంవత్సరంలో స్థానిక సంస్థల నుండి రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా ఎన్నికైనారు. వీరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా సేవలందించారు. వీరు మైనార్టీ కులాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2008 సంవత్సరము అక్టోబరు 2వ తేదీన మరణించారు. వీరి వయస్సు 80 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Report and Memorandum of the Andhra Pradesh Public Service Commission for the year 2005-2006, as required under Clause (2) of Article 323 of the Constitution of India.

2. A copy of the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year ended 31st March, 2008, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

3. A copy of the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2008, as required under Section 19(A) of Comptroller and Auditor General's (DPC) Act 1971 and Constitution of India.

4. A copy of the Report of the Comptroller and Auditor General of India (Finance & Appropriation Accounts) for the year ended 31st March, 2008, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

5. A copy in each of the Consolidated Audit and Review Reports on the Accounts of Zilla Parishads, Mandal parishads for the years 1998-99 to 2004-2005 (7 years) and Consolidated Audit and Review Reports on the Accounts of Zilla Parishads, Mandal Parishads etc., for the years 1989-90 to 2004-05 (16 years), as required under Article 11(2) of the Andhra Pradesh Audit Act, 1989.

6. A statement on quarterly Review of the trends in receipts and expenditure in relation to the budget for the first quarter ending 30th June, 2008 of the financial year 2008-09, as required under Section 11(1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.

7. A copy of the 87th Annual Report and Accounts of the Singareni Collieries Company Limited for the 2007-08, in compliance with Section 619-A of the Companies Act, 1956

8. A copy of the Report of the Commissioner of Inquiry of Justice Sri P. Ramakrishnam Raju, Retired Judge, High Court of Andhra Pradesh to inquire into certain illegal Sales and Registration transactions in Sy.No. 613 (New 119) 664 and 721 in Nadergul Village, Saroornagar Mandal, Ranga Reddy District together with the Memorandum of Action Taken Report thereon as required under Section 3 of the Commissioner of Inquiry Act, 1952.

## ప్రత్యేక ప్రస్తావనలు

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, కడప జిల్లా, ఆడెపూర్, వెలుగు ఏ.పి. రెసిడెన్షియల్ స్కూల్ లో ఆహారం భోజనం చేసిన తరువాత ఒక గంటకే బాలికలకు విరేచనాలు వచ్చి చాలా బాధపడిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థినులను హాస్పటల్‌కి తీసుకువెళ్లకుం డా అక్కడే ఉంచి వారికి వైద్య సౌకర్యం కల్పించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని అడుగుతున్నాను. వెంటనే 108 సర్వీసులను ఉపయోగించుకొని, దగ్గరలో ఉన్న ఆసుపత్రికి ఎందుకు తీసుకు వెళ్లలేకపోయారు? ఇది బాధాకరమైన విషయంగా నేను తెలియజేస్తూ, దయచేసి సంబంధిత మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నాను.

Sri B. KAMALAKER RAO : Sir, this is related to Papers laid on the table item No. 5. 16 years Consolidated Audit reports are submitted here. You know that Public Accounts Committee does not have any mechanism to pursue these matter there. In such a situation, there is no use of getting these reports without pursuing them. There is such mechanism developed in Maharastra. Maharastra Government has constituted a Legislative Committee. I would request the Government through you to constitute a Legislative committee to pursue these matters, because they are related to Zilla Parishads and Mandal Parishads. As a special case, I would request the Government to constitute a Legislative Committee.

MR.CHAIRMAN : Presentation of Petitions.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ఏజన్సీ ఏరియాల్లో ఉపాధ్యాయ నియామకాల్లో అచ్చం పేట, అమ్రాబాద్ ప్రాంతాల్లోని ఐదు మండలాల్లో బలమూరు, లింగాల, కొల్లాపూర్ లలో ఆ జీఓ నెం.3 కి వ్యతిరేకంగా చాలా స్కూళ్లలో నియామకాలు జరిగాయి. రాబోయే 2008 డి.ఎస్.సి.లో అక్కడ ఉన్న నాన్ ట్రైబల్ ఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్ చేసి ట్రైబల్ ఉపాధ్యాయులనే రిక్రూట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ప్రత్యేక డి.ఎస్.సి అయినా కండక్ట్ చేయాలి లేక ఆ ప్రాంతములోని డిఎస్‌సిలో స్పెషల్‌గా మెన్షన్ చేసైనా రిక్రూట్‌మెంట్ చేయాలని కోరుతూ పటీషన్‌ని పంపిస్తున్నాను.

(పిటీషన్‌ని పంపడమైంది.)

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో పాకాల గ్రామంలో ఫిబ్రవరిలో కురిసిన వర్షాలకు సంబంధించి ఎన్యుమరేషన్‌కి సంబంధించిన లోపాలు జరిగాయి. బాధితులు రిప్రజంటెషన్‌ని పంపించారు. అది మీకు పంపిస్తున్నాను.

(పిటీషన్‌ని పంపడమైంది)

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : అధ్యక్షా, గుంటూరు నగరంలో పెద్ద మసీదు అని ఉంది. దానికి సుమారు 450 ఎకరాల భూమి గత రెండు శతాబ్దాలుగా ఉంది. దీంట్లో రెండు వందల ఎకరాలు ప్రత్తిపాడు వద్ద మల్లాయిపాలెంలో ఉంది. 280 ఎకరాలు గుంటూరు ప్రక్కనే శారదా కాలనీలో ఉంది. కొన్ని స్వార్థపర శక్తులు వీటిని ఆక్రమించి అమ్మడానికి

ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మసీదు నిర్వహణ ఈ భూముల ద్వారానే జరుగుతుంది. ఈ ఆక్రమించే వారి ప్రయత్నాలను అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికి సంబంధించిన పిటీషన్‌ను తమరికి పంపిస్తున్నాను.

(పిటీషన్‌ని పంపడమైంది)

శ్రీ కె. జార్జివిక్టర్ : అధ్యక్షా, జూనియర్ ఎయిడెడ్ కళాశాలల్లో 1997వ సంవత్సరం నుండి 2003 వరకు 63 మంది లైబ్రేరియన్స్‌ని, అలాగే ఫిజికల్ డైరెక్టర్స్‌ని నియమించి ఉన్నారు. ఇందులో 58 మందిని మాత్రమే నియమించబడ్డారు. మొత్తం అందరూ కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ పోస్టులో నియమించబడ్డారు. కానీ 58 మందికి మాత్రమే జీతాలు వస్తున్నాయి. ఐదుగురికి మాత్రం గత ఆరు సంవత్సరాల నుండి జీతాలు రావడం లేదు. దీనికి సంబంధించి న్యాయం చేయాలని పిటీషన్‌ని పంపిస్తున్నాను.

(పిటీషన్‌ని పంపడమైంది)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, ' నెడ్‌క్యాప్' సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలో అనేక పథకాల్ని మనం యింప్లిమెంట్ చేస్తున్నాము. ఈ సంస్థ ద్వారా పవర్ జనరేషన్ చేసే ప్రాజెక్టులు వాటి సాంక్షనింగ్ విషయంలో చాలా పెండింగ్ ఉంది. సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా వస్తున్న సబ్సిడీ, ఆ కంపెనీలకు అందించడంలో సరైన సమయంలో రెస్పాండ్ కావడం లేదు. ఆ ప్రమోటార్స్ అందరూ కూడా ఒక అసోసియేషన్‌గా ఏర్పడి నెడ్‌క్యాప్‌కి ఎన్ని సార్లు రిప్రజంట్ చేసినా ఫలితం రానందున మన ద్వారా న్యాయం చేయమని పిటీషన్‌ని ఇచ్చారు. కాబట్టి, నెడ్‌క్యాప్ ద్వారా రిక్వెస్ట్ చేయడం వల్ల సంబంధిత పిటీషన్‌ని మీ ద్వారా అందిస్తున్నాను.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, గుంటూరు ఒకటి నియోజకవర్గంలో రాజీవ్ గృహకల్పకు సంబంధించిన ప్రోగ్రాం చాలా స్లోగా నడుస్తోంది. చాలా మంది అల్పాదాయ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అప్లికేషన్స్ పెట్టుకొన్నారు. డిపాజిట్స్ కూడా చేశారు. దీనికి సంబంధించి ఎటువంటి యాక్టీవిటీ ప్రారంభం కాలేదు. ఈ అంశానికి సంబంధించిన పిటీషన్‌ని తమరి ద్వారా పంపిస్తున్నాను. చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ని పంపడమైంది)

శ్రీ వరద రామారావు: తెర్లాం గ్రామంలో 1993వ సంవత్సరంలో ఆర్.టి.సి. బస్సు కాంప్లెక్స్ ప్రయాణీకుల సౌకర్యార్థం నిర్మించబడింది. ఆ బస్సు కాంప్లెక్స్‌ను ఇటుకలు తయారు చేయు వారికి నెలకు రూ.1500ల చొప్పును లీజుకు ఆర్.టి.సి. వారు ఇవ్వడం వల్ల ఆర్.టి.సి. బస్సుల్లో ప్రయాణ నిమిత్తం వచ్చే ప్రయాణీకులు ఎండాకాలం, వర్షాకాలాల్లో తలదాచుకొనే పరిస్థితులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశానికి సంబంధించిన పిటీషన్‌ని తమరి ద్వారా పంపిస్తున్నాను. చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ని పంపడమైంది)

MR. CHAIRMAN : Mr. Varadarama Rao, I have admitted your petition.

SRI RUDRA RAJU PADMA RAJU: Dr.I chitti Babu is a Medical Officer in A.P.S. R.T.C. Injustice has been done to him. In this regard he approached the higher authorities numerous times. He also approached to National Commission for scheduled caste. Scheduled Caste Commission also recommended for immediate action. But the action is delayed I request the Government through you to take immediate action in this regard.

MR.CHAIRMAN: We are going to take matters under Rule 311

## 311 వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు

### i) ఎస్.ఇ.జడ్ లు, సంస్థలు మరియు పోస్టల్ కారిడార్‌లకు ప్రయివేటు మరియు ప్రభుత్వ భూముల కేటాయింపు గురించి

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ రోజు ఒక నోట్ ఇచ్చారు. ఏ.పి.ఐ.ఐ.సి.కి సంబంధించిన విషయాలు చెప్పడం జరిగింది.

మ. 12.20

టోటల్‌గా లాస్ట్ టైం మంత్రి గారు చర్చలో వచ్చినప్పుడు అన్నారు. కావాలంటే మొత్తం జీవోలు ల్యాండ్స్ ఎలాటెడ్ వివరాలు మీకు పంపిస్తానని చెప్పడం జరిగింది. కనీసం మొత్తం భూములు ఎన్ని కేటాయించారు? ఎంతెంత అమౌంటు దేని వల్ల వచ్చింది? ఆక్షన్స్ ఎన్ని వేశారు? ఎంత అమౌంటు వచ్చింది? ఆ వివరాలు అన్నీ కూడా డీటెయిల్డుగా మాకు ఒక నోట్ యిచ్చి వుంటే మాకు హెల్ప్‌ఫుల్‌గా వుండేది. ఇందులో చాలా అసమగ్రంగా వుంది. ఐ.ఐ.సి తాలూకు కొన్ని రిపోర్ట్సు మాత్రమే వున్నాయి. మిగిలిన సంస్థల తాలూకు ఏమీలేవు. దీనిని రెక్టిఫై చేసుకునే టైం కూడా లేదు. తర్వాత అయినా సభ్యులకు మంత్రి గారు ఈ ఫ్యాక్ట్స్ అన్నిటినీ కూడా సభ్యులకు పంపిస్తే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను.

రెండవది ల్యాండ్సుకు సంబంధించిన విషయాలలోకి రేవంత్ రెడ్డి గారికి అనుమతి యివ్వవలసిందిగా కోరుతున్నాను. ముందుగా కోస్టల్ కారిడార్ గురించి గతంలో చాలా సార్లు చర్చకు వచ్చింది. దాని ఫలితంగా ఇటీవలే జీవో 34 ని రద్దు చేశామని ప్రకటించడం జరిగింది. దాని మీద నోట్ ఇందులో రాలేదు. మొన్న ఒక ప్రశ్నకు సమాధానంగా జీవో 34 ని రద్దు చేశాము. ప్రతిపాదనను ఉపసంహరించుకోవడం జరిగిందని చెప్పడం జరిగింది. అంటే ఆవేళ చర్చ జరగలేదు. అందుచేత మీరు ఇప్పుడు మాట్లాడమని తమరు చెప్పడం జరిగింది. అయితే, స్పష్టంగా కోస్టల్ కారిడార్ ప్రతిపాదన జీవో ఉపసంహరించుకున్నారా లేదా అన్నది కావాలి. అసలు ఈ జీవో 34 అనేది కేవలం ఎపిఐఐసి కి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయడానికి వీలు కలిగిస్తూ, వాళ్లను ఆథరైజ్ చేసినటువంటి ఆర్డరు మాత్రమే. ఆ ఆర్డరును రద్దు చేశారు. అయితే, కారిడార్‌ను ఉపసంహరించుకున్నట్లుగా ఏ విధమైన ఆర్డరూ మీరు యింతవరకూ చేయలేదు.

తర్వాత 373 జీవోను ఇష్యూ చేశారు. సుమారు కాకినాడ నుంచి విశాఖపట్నం వరకూ ఫస్ట్ ఫేజ్ కింద 603 స్క్వేర్ మీటర్సు, 110 గ్రామాలను నోటిఫై చేస్తూ ఇసిపిఐఆర్ పెడుతున్నట్లుగా మీరు కోస్టల్ కారిడార్‌లో యిచ్చారు. అందులోనే దీనికి తగినటువంటి ప్రాసెస్ చేయడానికి ఒక స్పెషల్ డెవలెప్‌మెంట్ అథారటీని ప్రభుత్వం క్యాన్సిల్ చేసింది. దీనిని నిజంగా ఉపసంహరించుకుంటే, 273 ను కూడా ఉపసంహరించుకోవాలి. కాని దానిని యింకా

కొనసాగిస్తున్నారు. అంటే దాని ఎమ్.డిని ప్రెసిడెంట్ గాను, ఛైర్మన్ గాను వుడా వైస్ ఛైర్మన్ ని దీనికి వైస్ ఛైర్మన్ గాను నిర్ణయించి చేయడం జరిగింది. దానిని మీరు రద్దు చేయడానికి సిద్ధంగా వున్నారా?

మూడవ విషయం 23-6-2008 న వుడా ఒక నోటిఫికేషన్ యిచ్చింది. ఇందులో విశాఖ జిల్లాలో 89 గ్రామాలు, ఈస్టు గోదావరి జిల్లాలో 21 గ్రామాలు మొత్తం 110 గ్రామాలు. వీటన్నిటినీ కూడా నోటిఫై చేస్తున్నామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అందులోనే ఈ గ్రామాలలో ఏదైనా డెవలప్మెంట్ చేయాలనుకుంటే, వాటికి అంటే, ఇల్లు కట్టుకోవాలన్నా, లే అవుట్ వేసుకోవాలన్నా, ఇ.సి.పి.ఐ.ఆర్ అథారటీకి పర్మిషన్‌కు మీరు అప్లై చేయాలన్నారు. తర్వాత ఈ గ్రామాలలో ల్యాండ్సును అమ్మడం గాని, కొనడం గాని చేయకూడదు అనేటువంటి ఆదేశాలు జారీ చేశారు. తర్వాత ఆగ్రామాలకు సంబంధించిన జిల్లా డి.పి.ఓ లకు , మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్.జె.డి లకు, రాని మునిసిపల్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ఆర్.జె.డి లకు కూడా ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి లే అవుట్స్ గాని, బిల్డింగ్స్ గాని ఆ ప్రాంతాలలో ఎలవ్ చేయవద్దని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రిజిస్ట్రేషన్స్ కూడా బ్యాన్ చేయడం జరిగింది. ఇవన్నీ కూడా నోటిఫికేషన్సులోనే వున్నాయి. కాబట్టి ఆ నోటిఫికేషన్‌ను మీరు రద్దు చేస్తే తప్ప వాటికి క్లియరయ్యే పరిస్థితి ఏమాత్రం లేదు. దానిని రద్దు చేస్తారా?

తర్వాత, 30-7- 2008 లో 525 జీవోను ఇష్యూ చేశారు. అందులో నాలుగు జిల్లాలు అంటే 34 మండలాలు, 931 గ్రామాలు సుమారుగా 3 లక్షల 85 వేల 251 హెక్టార్సు భూమిని సేకరిస్తున్నట్లుగా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇందులో ఎక్స్‌టెన్షన్ వుడా లిమిట్స్‌ని శ్రీకాకుళం జిల్లా నుంచి ఈస్టు గోదావరి జిల్లా వరకు వుడా తాలూకు పరిధిని పెంచుతూ ఒక జీవోను ఇష్యూ చేశారు. గతంలో విశాఖ, విజయనగరానికి పరిమితమైన వుడా ఈ రోజు నాలుగు జిల్లాలకు ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో 4 మండలాలకు, విజయనగరం జిల్లాలో 12 మండలాలకు, ఈస్టు గోదావరిలో ఒక మండలానికి, విశాఖపట్నంలో 10 మండలాలకు ఎక్స్‌టెండ్‌చేస్తూ మీరు జీవో ఇచ్చారు. అదికాక ఆముదాలవలస, శ్రీకాకుళం, తుని మూడు మునిసిపాలిటీలను కూడా ఇందులో కలపడం జరిగింది. దీనికి వాళ్లు ఇచ్చిన రీజన్ అడ్మినిస్ట్రేటివ్‌ది కాకుండా,విసిపిఆర్ అన్నది మేం పెడుతున్నాం కాబట్టి దానికి అనుకూలంగా వుండేట్లుగా మేం దీనిని ఎక్స్‌టెండ్ చేశామని. మీరు కోస్టల్ కారిడార్‌ని ఉపసంహరించుకుంటున్నామని చెప్పారు కాబటి, ఈ 525 జీవోను మీరు ఉపసంహరించుకుంటారా? ఉపసంహరించుకోకపోతే ఉన్న ప్రమాదం ఏమిటంటే ప్రతి చిన్న గ్రామంలో కూడా, అంటే మొత్తం 931 గ్రామాలు, 34 మండలాలు, 3 వేల852 స్కైర్ కిలోమీటర్సు గల దూరంలో వుడా పరిధి పెంచారంటే సామాన్య ప్రజలు ఎవరూ కూడా దీనిలో ఒక ఇల్లు కట్టుకోవడం గాని, దానిని అభివృద్ధి చేసుకోవడానికి వీలు లేని పరిస్థితి తీసుకు వచ్చారు. ప్రతి దానికి వుడా వద్దకు వెళ్లి పర్మిషను తీసుకు రావలసిన పరిస్థితి వచ్చింది. ఇది ప్రజలకు చాలా ఇన్‌కన్వీయంట్‌గా వుండేటువంటి పరిస్థితి వచ్చింది. కాబట్టి దీనిని రద్దు చేస్తారా?

రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి మొత్తం 96 లక్షల టన్నుల బియ్యం వుంటే, ఈ 9 జిల్లాలలో 67 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతున్నాయి. వాటిని మనం నష్టపోయే పరిస్థితి యిప్పుడు ఏర్పడుతుంది. అంటే రాష్ట్రంలో పండే పంటలో మూడూ బై నాలుగు భాగం పంట ఈ 9 జిల్లాలలో పండుతోంది. కాబట్టి ఈ జీవోను మీరు ఉపసంహరించుకోకపోతే మిగిలినటువంటి కందులు, పెసలు కాక వోన్లీ బియ్యం పంట ఉత్పత్తి నష్టం జరిగి, బియ్యానికి కరువు రావడమే కాకుండా, ఆహార భద్రతకి లోపం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ధరలు బాగా పెరిగిపోయాయి. భవిష్యత్తులో యింకా బియ్యం కరువు అయ్యేట్లయితే, దీనిని కంట్రోలు చేయడం కష్టం . భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఆహార భద్రత కరువు అవుతుంది. కాబట్టి, దీనిని తప్పనిసరిగా ఉపసంహరించుకోవాలి.

అలాగే 80 లక్షల మంది మత్స్యకారులకు అపకారం జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి, ఈ పిసిపిఆర్ వల్ల అనేక రకాల నష్టాలు వుంటున్నాయి. దానివల్ల ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగే పరిస్థితి వుంది. నిన్ననే భోపాల్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి యానివర్సరీ జరిగింది. దాని మూలంగా ఈ రోజుకు కూడా చాలా దారుణంగా వున్న పరిస్థితులున్నాయి. ఈ రోజుకు కూడా పెట్రోలుకు సంబంధించి పొల్యూషన్ అక్కడున్న వారి బాడీలలో చేరిపోయిన పరిస్థితి వుందని ఈ నాటికీ ఆర్టికల్సు వస్తున్నాయి. కాబట్టి యిలాంటివి జరుగుకుండా మనం నిరోధించాల్సిన అవసరం వుంది.

అలాగే ఈ కోస్టల్ కారిడార్‌కు సంబంధించి మనం సాగు నీటిని అక్కడ ఏర్పాటు చేయబోయే పరిశ్రమలకు కేటాయిస్తున్నట్లుగా మీరిచ్చిన పిసిపిఆర్ ప్రాజెక్టులో తెలియపరచడం జరిగింది. ఎపిఐఐసి తాలూకు రిపోర్టులో ఉంది. ఏలేరు ఎడమ కాలువ నుంచి 385 మిలియన్ లీటర్సు ప్రతి రోజూ ఆ పరిశ్రమలకు యివ్వడానికి ప్రతిపాదన చేశారు. గోదావరి పైప్ లైన్సు ద్వారా 385 మిలియన్ లీటర్సు నీరు ప్రతి రోజూ యివ్వడానికి నిర్ణయం చేశారు. సామర్లకోట కాలువ నుంచి 220 ఎమ్ఎల్‌డి , పోలవరం ఎడమ కాలువ నుంచి 1848 ఎమ్ఎల్‌డి , విశాఖపట్నం ఇండస్ట్రియల్ వాటర్ సప్లై కంపెనీ నుంచి 95 ఎమ్ఎల్‌డి, గోదావరి– కాకినాడ పిసిఆర్ నిమిత్తం గోదావరి వాటర్‌ని 100 ఎమ్‌జిడి ఇవ్వడానికి, మొత్తం 3 వేల 33 ఎమ్ఎల్‌డి ప్రతి రోజూ యివ్వడానికి ప్రతిపాదన చేయడం జరిగింది. దాని కొరకు రాష్ట్రపతికి రాయడం జరిగింది. కాబట్టి వీటన్నింటినీ కూడా మీరు ఉపసంహరించుకుంటున్నారా? దీని వల్ల సాగు నీటికి యిబ్బంది ఏర్పడుతుంది. అలాగే దీనిలో మంచి నీటికి కూడా డ్రా చేయవలసిన పరిస్థితి వుంది. రాబోయే కాలంలో తీసుకునే డిమాండులో మంచినీటికే యిబ్బంది వచ్చే పరిస్థితిలో ఈ రోజు సాగు నీటికి , మంచి నీటికి ఉపయోగపడే ఈ ప్రాజెక్టుల తాలూకు వాటరును ఈ కోస్టల్ కారిడార్ నిమిత్తం డైవర్టు చేయడానికి మీరు చేసినటువంటి ప్రతిపాదనలు అన్నింటినీ కూడా మీరు ఉపసంహరించుకోవాలి. మేం కోస్టల్ కారిడార్‌ను ఉపసంహరించుకుంటున్నాము, బోట్లు తప్ప మరేమీ చేయబోమని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా ప్రకటన చేశారు. ఆ ప్రకటనను అనుసరించి మీరు యిప్పుడు నేను ప్రస్తావించినటువంటి ఈ ఉత్తర్వులన్నింటినీ కూడా రద్దు చేస్తారా లేదా తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, వారు ఇతర ల్యాండ్సు గురించి మాట్లాడుతున్నారు. సంబంధిత మంత్రి గారు వచ్చేస్తున్నారు. కబురు పెట్టాము. ఈ కోస్టల్ కారిడార్ కు ఎక్స్‌క్లూజివ్‌గా ఒక మినిస్ట్రీ వుంది. డీటెయిల్డుగా వారికి సమాధానం దొరుకుతుంది. ఈ ల్యాండ్సుకు సంబంధించి, ల్యాండ్సు ఎలాట్‌మెంట్సుకు సంబంధించి ఇందులో మెయిన్ సబ్జెక్ట్. మన స్టేట్‌లో రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్ అంటే ఎలాట్‌మెంట్స్ వాటికి సంబంధించి నేను చూసుకుంటాను. అందుకని వాటికి సంబంధించి ఇతర సభ్యులను మాట్లాడించినట్లైతే బాగుంటుంది. వారికి నేను రిప్లై ఇచ్చేస్తాను. ఇందాక సభ్యులు మాట్లాడిన దానికి సంబంధించి రిప్లై యివ్వడానికి కబురు పెట్టడం జరిగింది. అసెంబ్లీలో వారికి బిజినెస్ వుంది. వారు దానిని మానుకుని వారు వచ్చేస్తున్నారు. వారికి సమాధానం వచ్చేస్తుంది. నిన్న మీరే చెప్పారట. ఈ రెండూ వేరు వేరుగా చేద్దామని పోస్టు అయిన ప్రశ్నల సందర్భంలో చెప్పారట.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నేను ఎందుకు మాట్లాడాను అంటే రెవిన్యూ మినిస్టరు గారు చెప్పగలరని. లేదూ, ఆ మినిస్టరు గారు వచ్చిన తర్వాత మరొకసారి నన్ను మాట్లాడమంటారా?

మిస్టర్ ఛైర్మన్: భూ కేటాయింపుల గురించి. రేవంత్ రెడ్డి .

మ. 12.30

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర భూ-కేటాయింపుల మీద 311 క్రింద చర్చ. ఈ రాష్ట్రంలో సారవంతమైన నేల కలిగిన చిన్నసన్నకారు రైతులకు అందులో ఎస్ఇజెడ్లను నెలకొల్పదలచిన వారికి మధ్య ఇప్పుడు దేశంలోనూ, రాష్ట్రంలోను భూ-పోరాటం జరుగుతోంది. ఇది ఎందుకు చెప్పాల్సివస్తుందంటే, మహబూబ్‌నగర్ జిల్లా, జెడ్‌చర్లలో, పోలేపల్లి ఎస్ఇజెడ్‌కు వెయ్యి ఎకరాలను ఈ ప్రభుత్వం సేకరించి ఇస్తే, గతంలో కూడా ఈ చర్చ వచ్చినప్పుడు మంత్రిగారు 200 మందికి ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం జరిగింది. కాని వాస్తవానికి అక్కడ ఇచ్చిన ఉద్యోగాలు ఏమిటంటే, ఎస్ఇజెడ్లను కేటాయించిన కంపెనీలు కాంపౌండ్ వాల్స్ కడుతున్నారు, అది కూడా వారంలో 5 రోజులు, 8 1/2కు ఒక్క 5 నిమిషాలు లేటుగా వచ్చినా, ఆ కూలీలను కూలికి కూడా తీసుకోవడం లేదు. అంటే రైతులు వాళ్లకున్న ల్యాండ్ మొత్తాన్ని ఎస్ఇజెడ్ల పేర్ల మీద కంపెనీలకు కేటాయిస్తే, సొంత భూములలో వ్యవసాయం చేసుకుంటూ గౌరవంగా బ్రతుకుతున్న రైతులను రోడ్డు మీద పడేసి, ఈరోజు ఆ కంపెనీలకు సంబంధించిన కాంపౌండ్ వాల్స్ కట్టేటువంటి పని చేస్తున్నారు. ఆ రైతులు ఈవిధమైన అవమానం భరించలేక కేవలం ఆ ఒక్క పోలేపల్లి గ్రామంలో ఇప్పటికి 41 మంది రైతులు చనిపోయారు. వారి వివరాలు కూడా ఉన్నాయి. తమరి ద్వారా మంత్రిగారికి తరువాత పంపిస్తాను. మేము ఎస్ఇజెడ్లను వ్యతిరేకించడం లేదు. ఎస్ఇజెడ్ల విషయంలో మనం చైనాను ప్రామాణికంగా చేసుకొని, ఈ రాష్ట్రంలో, దేశంలో ఎస్ఇజెడ్లను కేటాయిస్తున్నామని, ప్రభుత్వం కొన్ని సందర్భాలలో చెప్పడం జరిగింది.

అయితే, చైనా ఎక్కడా కూడా ఎస్ఇజెడ్లను కేటాయించి కంపెనీలకు ప్రభుత్వ భూములపై ఓనర్‌షిప్ ఇవ్వలేదు, లీజుకు మాత్రమే ఇస్తుంది. రెండవది, ప్రభుత్వమే భూములను ఐడెంటిఫై చేసి పంటలకు యోగ్యంకాని, రైతులకు సంబంధం లేని భూములను తీసుకొని, చిన్నచిన్న ఏరియాలుగా కాకుండా, పెద్ద ఏరియాలను వందల, వేల ఎకరాలను తీసుకుని ఎస్ఇజడ్‌లకు కేటాయించిన తరువాత, ఈ కంపెనీలు అక్కడకి వెళ్లి అక్కడ infrastructure create చేసుకొని, ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో ప్రత్యేకమైన ఆర్థిక మండళ్లను అక్కడ పెడుతున్నారు. దాని ద్వారా చైనాలో ఆ దేశ ఆదాయం పెరిగింది. కానీ, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఏదైనా ఒక కంపెనీ, మొదట ఆ కంపెనీయే ల్యాండు ఐడెంటిఫై చేసుకుని, ఒక ప్రపోజల్ తీసుకువచ్చి ప్రభుత్వం ముందు పెడుతుంది. దాన్ని అప్రూవల్ చేయించుకొని వెళ్లి, ఆ ల్యాండ్ టేకోవర్ చేసుకుంటుంది. ఇక్కడ ప్రభుత్వం వారికి ల్యాండును ఇచ్చేంతవరకే బాధ్యతగా తీసుకుంటున్నారు కాని, ల్యాండు కేటాయించిన తరువాత నిజంగా ఆ ల్యాండులో ఎస్ఇజడ్‌లేమైనా వస్తున్నాయా? కంపెనీలు స్టార్ట్ చేసారా? ఉద్యోగాలేమైనా ఇచ్చారా? ఇవ్వకపోతే వారి మీద తీసుకోవాల్సిన చర్యలేమిటనే దానికి మెన్‌గాని, మెకానిజం గాని ప్రభుత్వం దగ్గర లేదు. ఈవిధంగా జరుగుతున్న దానిమీద సుప్రీంకోర్టు ఒక తీవ్రమైన వ్యాఖ్య చేసింది, ప్రత్యేక ఆర్థిక మండళ్ల వల్ల దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముంది. ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వం తన ఆస్తులను అమ్ముకోవడం వల్ల దేశానికి ఒరిగేదేమీ లేదు. సెజ్‌ల పేరిట ఆస్తులను విదేశీ సంస్థలకు అప్పగిస్తున్నారు. దీంతో భారతదేశంపై విదేశీ అజమాయిషీ పెరిగే ప్రమాదం లేకపోలేదు. అంటే ఎంత ప్రమాదకరమైన పరిస్థితిలోఈ రాష్ట్రం, ఈ దేశం పడుతుందనేది తెలుస్తుంది. విదేశీ కంపెనీల వాళ్లకు ప్రొడక్షన్‌కు సంబంధించినంత కాకుండా, వాళ్లు అడిగినంత ల్యాండు కేటాయించడం వల్ల ఈ రోజు ఈ దేశంలో, రాష్ట్రంలో ఏ రకమైన పరిస్థితి వస్తుందో, సుప్రీంకోర్టు చెప్పిన ఒక విషయాన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా కాగ్ కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఒక కామెంట్ చేసింది. పరిశ్రమలకు ప్రత్యేక ఆర్థిక మండళ్లకు భూ కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల, ప్రభుత్వ ఖజానాకు రు. 300 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని, కాగ్ 2007 వ సంవత్సరానికి సంబంధించిన నివేదికలో దుయ్యబట్టింది. అంటే ఈ రకంగా ప్రభుత్వం చేస్తున్న విధానాలను, ప్రభుత్వ సంస్థయైన కాగ్ తప్పుపడితే కూడా ఈ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోలేదు. అదేవిధంగా ఏఎల్‌సీ చట్టం మేరకు భూములను స్వాధీనం చేసుకుని, వాటిని పేదలకు కేటాయించమని కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సు చేసింది. కానీ, ప్రభుత్వం ఏఎల్‌సీ పరంగా స్వాధీనం

చేసుకున్న భూములను అమ్మేవిధంగా చట్టాన్ని సవరణ చేసారు. ఈ చట్ట సవరణ వల్ల ఈ రోజు పేదలకు కేటాయించడానికి భూములు మిగలకపోగా, భూముల అమ్మకాల వల్ల ప్రజలకు భూమిని ఎక్కడా కేటాయించే పరిస్థితి లేకుండా పోతోంది.

అధ్యక్షా, ముఖ్యంగా ఇంకొక పాయింటు చెప్పదలుచుకున్నాను. హైదరాబాదు నడిబొడ్డున పాత గాంధీ మెడికల్ కళాశాలను హైదరాబాదు కలెక్టరేట్ కోసం కేటాయించమని అడిగితే, ఈ ప్రభుత్వం తిరస్కరించి, ఫైవ్‌స్టార్ హోటళ్లకు మసాజ్ సెంటర్లకు కేటాయించడం జరిగింది. అంటే ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చూస్తుంటే, సెజ్‌ల మీద, మసాజ్ సెంటర్ల మీదున్నంత ప్రేమ సామాన్య రైతుల మీద గాని, ప్రజల అవసరాల మీద గాని లేదని తెలుస్తోంది. ఇక ఎక్కువ వివరాల్లోకి నేను పోదలుచుకోలేదు. నేను ముఖ్యంగా ప్రభుత్వాన్ని మూడే మూడు ప్రశ్నలడుగుతున్నాను. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం అమ్మిన భూములు గాని, కేటాయించిన భూములు గాని ఎన్ని? వాటి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఆదాయమెంత? అదేవిధంగా ఎస్ఇజడ్‌ల పేరు మీద ఏదైతే కేటాయించారో ఆ భూములను తీసుకున్న కంపెనీలు ఇస్తామన్న ఉద్యోగాలెన్ని? ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు? ఈ రోజు వరకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు? భవిష్యత్తులో ఎన్ని రోజుల్లో ఎంత మేరకు ఉద్యోగాలు కల్పిస్తారనేది చెప్పాలి అధ్యక్షా. అదేవిధంగా, వీటన్నింటిపై చర్చించడానికి, ఇప్పటివరకు జరిగిన అన్ని ట్రాన్సాక్షన్లను పరిశీలించడానికి అన్ని పార్టీలతో ఒక సభా సంఘాన్ని వేయడానికి ప్రభుత్వమేమైన సిద్ధంగా వుందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః రఘునాథరెడ్డి గారూ, పాయింట్స్ చెప్పండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, భారతదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో ఏ రాష్ట్రంలో జరగనంతగా, ఈ రాష్ట్రంలో ప్రభుత్వ భూముల అమ్మకం జరుగుతోంది. నాకు తెలిసిన సమాచారం ప్రకారం చెబుతున్నాను, మంత్రిగారు కరెక్ట్ చేయొచ్చు. 2006-2007 సంవత్సరంలో రు. 3,000 కోట్ల భూములు అమ్మిన మాట వాస్తవమా? 2007-20008 లో రూ. 5,200 కోట్ల ప్రభుత్వ భూముల అమ్మకం జరిగిందా? 2008-2009 వ సంవత్సరంలో రూ. 12,500 కోట్ల టార్గెట్ పెట్టుకున్నారా? మొత్తం మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని వేల ఎకరాలు, ఎన్ని కోట్లకు అమ్మారు? దీంట్లో ఒక ప్రమాదం వుంది అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ ః క్వశ్చన్ అడగండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః అధ్యక్షా, నేను క్వశ్చనే అడుగుతున్నాను. ఇక భవిష్యత్తులో ఎమ్మార్వో ఆఫీసు, ఎండీఓ ఆఫీసు, పోలీస్ స్టేషను, లైబ్రరీ బిల్డింగు, జూనియర్ కాలేజీలు, షాదీకానాలు, హాస్టల్ బిల్డింగులకు దేనికీ కూడా ఒక సెంటు భూమి కూడా మిగలకుండా వుండే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. ఈ సభలో చేతులెత్తి నమస్కారం చేస్తున్నాను, మా రెవిన్యూ మంత్రి గారున్నారు. ఇకనైనా ప్రభుత్వ భూముల అమ్మకాన్ని నిలిపివేస్తారా, లేదా? ఇది ఖచ్చితంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది ఒడిసిలో నల్లమల నియోజకవర్గంలో, అనంతపురం జిల్లాలో ఒక సైన్సు సిటీ పెడతామని పెద్ద ఆర్భాటం చేసారు. 65 వేల ఎకరాల్లో లక్షా పది వేల కోట్ల పెట్టుబడితో, 20 లక్షల ఉద్యోగాలిస్తామని బాగా ఆర్భాటంగా ప్రకటనలు చేసారు. దాని పరిస్థితి ఏమైంది? ఎస్.ఇ.జడ్.ల కోసం భూసేకరణ జరుగుతోంది. కానీ అసైన్డ్ భూములను ఆక్రమిస్తున్నారు. ప్రైవేట్ భూముల పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ భూముల పరిస్థితి ఏమిటి? అక్కడ సోలార్ సిటీ

అంటున్నారు, సైన్స్ సిటీ అంటున్నారు. ప్రజలు అనేక రకాల సందేహాలతో, ఆందోళనలతో సతమతమైపోతున్నారు. దాని విషయమేమిటి? ఏం పెట్టబోతున్నారు, ఎంత సేకరిస్తున్నారు? మూడవది అధ్యక్షా. ఇంతవరకు 56 ఎస్ఇజడ్‌లు నోటిఫై అయ్యాయి అన్నారు. 15 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని అన్నప్పటికీ, వాస్తవంగా 6,958 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించిన మాట వాస్తవమా, కాదా? ఈ ఎస్ఇజడ్‌లకు భూములు కేటాయించినప్పటికీ, ఎవ్వరు కూడా, (ఆ సంస్థలు) వారి కార్యక్రమాలను చేపట్టలేదు. మరి అటువంటి భూములను వెనక్కు తీసుకునే ఆలోచన వుందా? అలాంటివి ఎన్ని గుర్తించారు? వీటికి స్పష్టంగా మంత్రి గారు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

మ. 12.40

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, 311 ను బేసికల్లీ ఒక ప్రభుత్వ పాలసీస్‌కు సంబంధించి మాట్లాడినట్లుగా గౌరవ సభ్యులు మాట్లాడినట్లు నాకు అర్థమైంది. దీంట్లో నాలుగు, అయిదు డిపార్టుమెంట్లకు సంబంధించిన ప్రశ్నలు ఉన్నాయి. ఉదాహరణకు ఇండస్ట్రీస్‌కు సంబంధించి కోస్టల్ కారిడార్ సెపరేట్‌గా ఒక అంశం ఉంది. అలాగే అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి సంబంధించిన ఒక అంశం ఉంది. దీని గురించి పెద్దలు వీరభద్రరావు గారు మాట్లాడారు, ఇండస్ట్రీస్‌కు సంబంధించి రేవంత్‌రెడ్డి గారు మాట్లాడారు. భూముల అమ్మకం గురించి రఘునాథరెడ్డిగారు మాట్లాడారు. ఈ విధంగా డిఫరెంట్ ఇష్యూస్ మీద మీరు మాట్లాడుతున్నారు. బేసికల్లీ నేను చేప్పేది ఏమిటంటే భూముల అమ్మకం విషయం మీద లాస్ట్ టైం ఒక చర్చ జరిగింది. చాలా డీటైల్డ్ రిప్లై నలుగురు, అయిదుగురు మినిస్ట్రీస్ కలిపి రిప్లై ఇవ్వడం జరిగింది.

భూముల అమ్మకం అనేది బయట తీసుకునే నిర్ణయం కాని, మీ ఆబ్‌సెన్స్‌లో తీసుకునే నిర్ణయం కానే కాదు. ప్రభుత్వంలో ఒక విధానంగా ఇది శాసన సభలో చర్చించి తీసుకున్నటువంటి నిర్ణయం. మీకు ప్రాథమికంగా ఒక అవగాహన ఏర్పడాలని నేను కోరుతున్నాను. భూముల అమ్మకం వ్యవసాయ ఉత్పత్తుల మీద పడిపోతుంది అనేటటువంటి భావన కరెక్ట్ కాదు అని నేను కోరుతున్నాను. దేశంలోని వివిధ రాష్ట్రాలతో మనం సరిపోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉండేటటువంటి విస్తీర్ణం చాలా రాష్ట్రాలకంటే ఎక్కువ మనకు రెండు లక్షల డెబ్బై అయిదు వేల స్క్వేర్ కిలో మీటర్ల ఎక్స్‌టెంట్ మనకు ఉంది. మనం చేస్తే సుమారు ఆరు లక్షల ఎకరాల భూమి మనకు వస్తుంది. ఇంకా ఇరిగేషన్ పొటెన్షియాలిటీ ఆరు కోట్ల నుంచి మూడు కోట్ల వరకు తీసుకురావడానికి అవకాశం ఉంది. ల్యాండ్ చాలా ఎక్కువ ఉంది. అయితే తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లో అడాప్ట్ చేసిన స్టైల్ మనకు సరిపోదు. మన ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు ప్రత్యేకంగా స్టడీ చేసి సైంటిఫిక్‌గా అన్ని ఆలోచనలు చేసి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

వ్యవసాయానికి అవసరమైన భూమి ఉంది, ఇంకా సాగులోకి తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నం కూడా మీరందరు చూస్తూనే ఉన్నారు. ఇప్పటికే పదిహేడు లక్షల ఎకరాలు కొత్తగా చేరింది. ఇంకా చేస్తున్నటువంటి ప్రయత్నం వల్ల ఇంకొక ఎనభై లక్షల ఎకరాలు రానున్న కాలంలో రావడానికి అవకాశం ఉంది. వ్యవసాయ భూమి ఆంధ్రప్రదేశ్‌లో తగ్గిపోతుందని ఎవరూ ఆవేదన చెందవలసిన అవసరం లేదు. రెండవది పక్కన ఉండే స్టేట్స్‌లో ఉండేటటువంటి స్ట్రేటజీ ఆంధ్రప్రదేశ్‌కు పరిమితం కాదు. మీరు పశ్చిమ బెంగాల్‌ను తీసుకుంటే మనలో సగం ల్యాండ్ ఉండదు. వాళ్లెందుకు ఇండస్ట్రీస్‌ను ప్రమోట్ చేస్తారు? ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రెండ్ ఏమిటి? ఒక్క వ్యవసాయం మీద ఆధారపడకుండా ఉండేటట్లుగా ఉంటేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయనేటటువంటిది మనం తీసుకున్న నిర్ణయం. ఆ మేరకు వ్యవసాయం నుంచి డైవర్సిఫై చేసేటటువంటి కార్యక్రమాన్ని మనం చేస్తున్నాం. లక్కీగా మనకు ల్యాండ్ ఉంది, చేయగలిగిన దమ్ము ఉన్న ప్రభుత్వం మనకు ఉంది, అవసరమైన సపోర్టునిచ్చే కేంద్ర ప్రభుత్వం మనకు

ఉంది. ఇటువంటి పరిస్థితులలో ఉపయోగించుకోవడానికి మీరందరూ అభినందించాలే తప్ప దాన్ని విమర్శించడం కరెక్ట్ కాదని మీకందరికీ నేను మనవి చేస్తున్నాను.

రెండవది ప్రభుత్వానికి సంబంధించి లాస్ట్ ఇయర్ బడ్జెట్‌లో రూ.12 వేల కోట్లు ల్యాండ్స్ అమ్మడం ద్వారా సేకరించాలనే నిర్ణయం తీసుకున్నాం, మీకందరికీ తెలుసు, మనందరం చర్చించుకోవడం కూడా జరిగింది. అయితే ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మాంద్యం వల్ల గాని దేశంలో వస్తున్న పరిస్థితుల వల్ల గాని భూములు పెద్ద యెత్తున అమ్మకం జరిగే పరిస్థితులు లేవు. సరైనటువంటి ప్రైస్ వచ్చే పరిస్థితులు కూడా లేవు. అందుచేత దాన్ని కొంచెం స్లోడౌన్ చేశాం. నేను నిర్వహిస్తున్నటువంటి డిపార్టుమెంటులో ఉండే పరిమితి ఏమిటంటే ప్రభుత్వ భూములను గవర్నమెంటు ఏజెన్సీస్‌కు అలాట్ చేయడం జరుగుతుంది. APIIC, HUDA, URBAN DEVELOPMENT AUTHORITIES వీటన్నింటికి భూములు ఇవ్వడం జరుగుతోంది. In-turn ఆ సంస్థలు ప్రభుత్వానికి భూముల అమ్మకం ద్వారా రెవెన్యూని సమకూరుస్తుంటాయి. ఇది ప్రైవేట్ వ్యక్తులు చేసే వ్యవహారమే కాదు. ఇంకా సిస్టమేటిక్‌గా చేయడానికి Deccan Infrastructure Limited, హౌజింగ్ బోర్డుకు సంబంధించి ఒక సబ్సిడరీ సంస్థను ప్రభుత్వం ప్రమోట్ చేసింది. ఇంకా సిస్టమేటిక్‌గా ఇట్లాంటి ల్యాండ్స్ అమ్మడంలోను, జాయింట్ వెంచర్స్ ప్రమోట్ చేసి లాభదాయకంగా ప్రభుత్వానికి వచ్చే విధంగా ఒక ఏర్పాటు కూడా ప్రభుత్వం చేసింది. దానికి సుమారు ఆరు వేల ఎకరాలు కేటాయించడం జరిగింది. ఇవన్నీ ప్రభుత్వ ఆజమాయిషీలో ఉన్నాయి. అన్నిటికంటే సభ్యులు గమనించాల్సింది భూమి అనేది అమ్మకం ద్వారా ఎక్కడికో పట్టుకుపోయేది కాదు అని మీకందరికీ మనవి చేస్తున్నాను. భూములు అమ్మకం ద్వారా మరింత ఇన్‌వెస్ట్‌మెంటు సేకరించి కొంత మందికి ఎంప్లాయ్‌మెంటు కల్పించి ఎకనామిక్ యాక్టివిటీని పెంచేది. దీన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. భూమిని మరింత ఉపయోగకరంగా, మరింత ప్రయోజనకరమైన ఉపయోగించే పద్ధతి ఈ ప్రభుత్వం అనుసరిస్తోంది. లాస్ట్ టైం కూడా దీని మీద చాలా డీటైల్డ్ చర్చ జరిగింది. ఇప్పుడు దీని గురించి స్పెసిఫిక్‌గా మీరు అడుగుతున్నారు. అలాట్‌మెంట్స్‌కు సంబంధించి 24 రూల్స్ ప్రకారం 24(6) క్రింద గవర్నమెంటు భూమి అలాట్ చేస్తుంది. అలాట్ చేసినప్పుడు ఉండే కండీషన్స్ ఏమైనా వైలేట్ చేసి ఉంటే ఆ సంబంధిత డిపార్టుమెంట్లు వైలేషన్ చేసినటువంటివి వెనక్కి తీసుకుంటాయి. అట్లాంటి కేసులు కూడా కొన్ని వేల సంఖ్యలో మన రాష్ట్రంలో ఉన్నాయి. మీ దృష్టిలో ఇటువంటి సంస్థలు ఎక్కడైనా వచ్చి ఉంటే , సంబంధిత డిపార్టుమెంటు ఎక్కడైనా నిర్లక్ష్యం చేసినట్లు మీ దృష్టికి వస్తే తెలియ చేయండి. చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి పూర్తిగా అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి గారు ఇంకొకటి చెప్పారు, ఇప్పటికీ ఆయన కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. ఈ దేశంలో వస్తున్న సెజ్ భూములు అవేవో ప్రైవేటుగా పూర్తి గా అన్ని హక్కులతో ఇచ్చేస్తున్నట్లుగా ఆయన భావిస్తున్నారు అది కరెక్ట్ కాదు. మన రాష్ట్రంలో కూడా సెజ్‌లకు కేటాయించిన భూమి వారు ఇష్టం వచ్చినట్లుగా ఉపయోగించడానికి వీలు లేదు. రియల్ ఎస్టేట్ చేయడానికి అంతకన్నా వీలు లేదు. అందుచేత ఆ అనుమానాలు మీకు అవసరం లేదు. పూర్తి హక్కులు కలిగి ఉంటాయి. లీజ్‌కు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. ట్రాన్సరబుల్ రైట్స్ వాళ్లకు లేవు.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డిః భూములను లీజ్‌కు ఇచ్చే అవకాశం ఉంది కాని ప్రభుత్వం ఇక్కడ సెజ్‌లకు కేటాయించే వారికి లీజ్‌కు ఇస్తుందా లేక ఓనర్‌షిప్ సర్టెన్ కండీషన్స్‌తో ఇస్తుందా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః మీరు కూడా ఆలోచించాలి. పోలేపల్లిని గురించి మీరు ప్రస్తావన చేశారు. పోలేపల్లిని ఎవరు అక్వైర్ చేశారు? మీ తెలుగు దేశం ప్రభుత్వం అక్వైర్ చేశారు. కాంపెన్‌జేషన్ ఎంత ఇచ్చారు? రూ.13 వేలు ఇచ్చారు. ఏ పద్ధతిలో ఇచ్చారు, ఏం ఆలోచించకుండా చేశారు. కొంత మంది చనిపోయారు, కొంత మంది బాధ పడుతుతున్నారంటే తప్పనిసరిగా బాధ పడతారు. మీరు సమగ్రంగా ఆలోచించకపోవడం వల్ల వచ్చిన ఇబ్బంది. మేం

చేస్తున్నటువంటి దాంట్లో చాలా లిబ్రల్‌గా చేయడం జరిగింది. డివోటీ క్రింద అట్రాక్ట్ అయిన భూములు తీసుకుంటే ఈ ప్రభుత్వం జి.ఓ విడుదల చేసింది. దాని ప్రకారం ప్రైవేటు ల్యాండ్సుకు ఇచ్చినటువంటి కాంపెన్‌జేషన్‌నే సొలేషన్ కాకుండా ఇచ్చే పద్ధతిని ఇక్కడ పెట్టాం. అన్ని ప్రాంతాలలో చాలా లిబ్రల్‌గా చేస్తున్నాం, ఎవరికి నష్టం లేకుండా చేస్తున్నాం. ఇది చాలా వైడ్ సబ్జెక్టును మీరు ఒక నిమిషంలోనో రెండు నిమిషాలలోనో చెప్పాలంటే ఇది సాధ్యం కాదు.

ప్రతి డిపార్టుమెంటు కొన్ని సేల్ ట్రాన్‌జాక్షన్స్ జరిపింది. వారు కొంత జమ చేస్తున్నారు. ఇంకా జమ చేయవలసినవి కొన్ని ప్రాసెస్‌లో ఉన్నాయి. కొన్ని లిటిగేషన్స్‌లో ఉన్నాయి, కొన్ని కోర్టుల్లో పెండింగు ఉన్నాయి. అన్ని వివరాలు ఒకొక్క దానికి విడదీసి అడిగితే చాలా డీటైల్డ్‌గా సమాధానం కూడా వస్తుంది మరియు మీకున్న అనుమానాలు కూడా వివరించడానికి అవకాశం ఉంటుంది. భూములు అమ్మడం అనేది ఒక విధాన నిర్ణయం. ఇది మీ అందరితో చర్చించి శాసన సభలో ప్రకటించినటువంటిది. ప్రభుత్వం నేడు తీసుకున్న అనేక కార్యక్రమాలకు ఈ ఆదాయాన్ని జోడించడం జరిగింది. భూమి అనేది ఎక్కడికీ వెళ్లేది కాదు. మరింత వినియోగంలో పెట్టేటటువంటి పద్ధతిని ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. భూమిని ఒక ఇండస్ట్రీకి గాని ఒక సంస్థకు గాని ఎక్కడైనా కేటాయించినప్పుడు ఆ భూమి అక్కడ ఇన్‌వెస్టుమెంటు క్రిందికి వస్తుంది. సర్వ హక్కులు మనం కోల్పోయిన పరిస్థితులు ఎక్కడా లేవు అని మీకు మనవి చేస్తున్నాను. ఆ కండీషన్స్ ఎక్కడైనా వైలేట్ అయితే తీసుకునే పద్ధతులను APIIC దాన్ని అమలు చేస్తుంది. ఎక్కడైనా రెవెన్యూ డిపార్టుమెంటు నేరుగా ఇచ్చి ఉంటే, ఎక్కడైనా వైలేషన్స్ ఉంటే అవి కూడా రెవెన్యూ డిపార్టుమెంటు తీసుకుంటుంది. అందుచేత ఈ విషయంలో అభివృద్ధికి అడ్డుపడే అంశం లేదు. పదే పదే ఇది మాట్లాడి దీన్ని డిస్‌కరేజ్ చేసే కార్యక్రమం వద్దు అని మీకు మనవి చేస్తున్నాను. ఇది ట్రాన్స్‌పరెంట్‌గా ఉంది. ఏ రకమైన ఆక్షన్స్ అయినా గ్లోబల్ లెవల్ టెండర్సును పిలుస్తారు. పార్టిసిపేషన్ అంతా బాగుంది. ఇప్పుడిప్పుడు అమ్మకాలు కూడా జరగడం లేదు. అందుచేత కారు చౌకగా ఇతరులకు కట్టబెట్టే కార్యక్రమం ఎక్కడా ఉండకూదని చెప్పి మొన్ననే ఒక ఫైనాన్స్ బిల్ తీసుకువచ్చాం. భూములు అమ్మే కార్యక్రమం రెవెన్యూ డిపార్టుమెంటు చేయదు. భూములు అమ్మే సంస్థలు ఏవనగా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్, హౌజింగ్ బోర్డు, అలాగే APIIC అది డిఫరెంటుగా చేస్తుంది. భూమి అలాట్ చేసే వరకు ప్రభుత్వం చేస్తుంది. అలాట్ చేసేది విధానపరమైన నిర్ణయం అని నేను మనవి చేస్తున్నాను. ఇది వెనక్కి తీసుకునే ప్రశ్నే లేదు. దీంతో ఈ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ముడిపడి ఉందని నేను భావిస్తున్నాను. భూమి అనేది ఎక్కడికో పట్టుకుపోయే వస్తువు కాదు. భూమి అమ్మకం మరింత వినియోగంలో పెట్టడానికి, ప్రయోజనకరమైన పనికి పెట్టడానికి ఉపయోగపడే నిర్ణయం. అందుచేత ఇది ప్రయోజనకరమైనదని భావిస్తున్నాం. ఇది వెనక్కి వెళ్లేటటువంటి అంశం ఉత్పన్నం కాదు. డిపార్టుమెంటు వైజ్ అమ్మకాలకు సంబంధించి గత రెండు సంవత్సరాలుగా చేసేటటువంటి కార్యక్రమం.

భూముల అమ్మకం అనేది కూడా టి.డి.పి సభ్యులు ఆలోచించాలి. భూముల అమ్మకం ఎవరు ప్రవేశపెట్టిన కార్యక్రమం? ఎందుకు మీరు వ్యతిరేకిస్తున్నారు, మీరే కదా మొదలు పెట్టింది. మీరు స్టార్ట్ చేసి ఎఫిషియంట్‌గా చేయలేకపోయారు. ఇప్పుడు మేం ఎఫిషియంట్‌గా చేస్తున్నాం. అందుచేత ఇది అప్పుడు మంచి, ఇప్పుడు చెడ్డది కాదు కదా? పిసిపిఆర్‌కు సంబంధించి, కోస్టల్ కారిడార్‌కు సంబంధించి సంబంధిత మినిస్టర్ ఉన్నారు. వారు వివరాలు చెప్పిన తర్వాత క్లారిఫికేషన్స్ ఏమైనా అడిగితే చెబుతాను.

(అనుబంధం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, మంత్రిగారు ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్నాం అని చెబుతున్నారు. ఇందులో వైలేషన్స్ ఉంటే మీరు మా దృష్టికి తీసుకువస్తే మేం కూడా చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

మ. 12.50

నేను వయొలేషన్ అని చెప్పడంలేదు. ఎవరికి కేటాయించారు? దేనికి కేటాయించారు? మేము నేరుగా ఇవ్వడంలేదని అన్నారు. ఉడా, ఐ ఐ సి వారు ఇస్తారు. వారు ఏమి చేసుకుంటారో మాకు తెలియదు అనే పద్ధతిలో మీరు మాట్లాడుతున్నారు .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఎలాట్ చేస్తుంది. డే టుడే యాక్టివిటీ కన్సరన్ డిపార్ట్‌మెంట్ మేనేజ్ చేయడం జరుగుతుంది. మీరు ఎలాట్‌మెంట్ కోసం ప్రశ్నించినపుడు, ఏ డిపార్ట్‌మెంట్‌కు ఎంత ఎలాట్‌మెంట్ ఇచ్చారో చెప్పగలదు . ప్రతి కేసుకు సంబంధించి కావాలంటే మరొక ప్రశ్న రూపంలో వస్తే, ఎలౌ చేస్తే మరింత సమాచారం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది .

శ్రీ దాడి వీరభద్ర రావు : వుడా, ఐ ఐ సి ప్రభుత్వ ఏజెంట్లు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు వారిని ఏజెంట్లుగా ఉంచినపుడు వారు సక్రమంగా కేటాయించారా లేదా, అనేది పరీక్ష చేయాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. భూమి ఎక్కడకూ పోదు అంటున్నారు. వైజాగ్ భూమి హైదరాబాద్‌కు పోదు, హైదరాబాద్ భూమి రాజమండ్రికి పోదు. ఎవరికి కేటాయించారు, ఎప్పుడు కేటాయించారు వంటివి ఒక నోట్‌పెడితే బాగుండేది. ఇందులో వెరిఫై చేయడానికి గానీ, మరొకదానికి గానీ బాగుండేది. మీ తాలూకు ట్రాన్స్‌పరెన్సీకి మేము డౌట్ పడాల్సిన పరిస్థితి ఉంది. గతంలో చెప్పారు. పంపుతామని అన్నారు. పంపలేదు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : ఇ గవర్నెన్స్ గా గవర్నమెంట్ ఒక జివో ఇష్యూ చేస్తే వెంటనే నెట్‌లో పెట్టే అవకాశం ఉంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : నెట్‌లో రావడంలేదు.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : నెట్‌లో కాకుండా జివో విడుదల చేసే పద్ధతే లేదు. స్పెసిఫిక్‌గా అడిగితే నేను తప్పకుండా సప్లయి చేస్తాను.

శ్రీ ఎం. వెంకట రమణారావు (మౌలికవసతుల కల్పన శాఖ మంత్రి) : అధ్యక్షా, సముద్రమార్గానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 1100 కిలోమీటర్ల తీరప్రాంతం వుంది. సహజంగా ఉన్న వనరులు గానీ, సహజ ఉత్పత్తులు గానీ, సహజ సంపద గానీ ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కాన్సెప్ట్ వలన జిల్లాకు ఒక పోర్ట్‌గా, రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే తీరప్రాంతం మొత్తం పార్లర్ జోన్‌గా తయారుచేయాలనే ఆలోచనతో కోస్టల్ కారిడార్ రూట్ తయారుచేస్తూ, దానికి కనెక్టివిటీ ఇవ్వాలనే ఆలోచనతో ఈ కారిడార్ ఏర్పాటుకు తీరప్రాంతంలో ఉన్న పరిస్థితులు, స్థితిగతులు, ఈ కారిడార్ ఏర్పాటుచేయడం వలన తీరప్రాంతాలు అభివృద్ధి చెందుతాయా లేదా అనే విషయం అధ్యయనం చేయడానికి ఇవ్వబడినదే జివో నెం. 34. దీనిపైన రకరకాలుగా ప్రతిపక్షాలు, దీనిని పొలిటికలైజ్ చేసి చాలా కామెంట్స్ చెయడం, వీటిద్వారా ప్రజలలో సరైన అవగాహన లేకపోయిన కారణంగా కొన్ని ప్రాంతాలలో భయాందోళనలు వచ్చినమాట వాస్తవం. ప్రజల ఆలోచనలు దృష్టిలో పెట్టుకుని, అధ్యయనం స్టేజ్‌లో ఉన్న కోస్టల్ కారిడార్ జివోను ప్రభుత్వం రద్దు చేసింది . కోస్టల్ కారిడార్ పేరుతో ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ఎకరం కూడా భూసేకరణ చేయలేదు. ఇంతే కాకుండా దీనికి సంబంధించి పిసిపి గురించి మాట్లాడారు . దీనికి సంబంధిత శాఖ ద్వారా వేరే ఫాంలో వస్తే

ఆ శాఖ ద్వారా సమాచారం తెలుసుకోడానికి వీలుంటుంది. కోస్టల్ కారిడార్‌కు సంబంధించి ప్రభుత్వం ద్వారా స్పష్టమైన వివరాలు గౌరవసభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, ఈ కోస్టల్ కారిడార్ ప్రతిపాదన పూర్తిగా విరమించుకుంటున్నారా? స్పష్టంగా విరమించుకున్నాము అని చెప్పలేదు. జివో 34 విరమించుకుంటున్నాము అన్నారు . ఎపి ఐ ఐ సి సర్వే చేయడానికి ఆథరైజ్ చేసిన జివో రద్దు చేశారు. కోస్టల్ కారిడార్ రోడ్ తప్ప మిగిలిన ప్రతిపాదనలు రద్దు చేసినట్లు నిర్ణయించారా? చేస్తే 2 జివోకు అనుబంధంగా జివో 373 విడుదల చేశారు . దీని ద్వారా స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ కానిస్టిట్యూట్ చేయడం జరిగింది . దానిని రద్దు చేస్తారా? దాని పర్యవసానంగా హుడాలో ఒక నోటిఫికేషన్ ఇచ్చారు . దాని వలన రిజిస్ట్రేషన్లు రద్దుచేశారు, డెవలప్‌మెంట్ పర్మిషన్లు రద్దుచేశారు, లే అవుట్లు డెవలప్ చేయడం రద్దు చేశారు . వీటిని పునరుద్ధరిస్తారా ? కోస్టల్ కారిడార్ పెట్టడం వలన ఈ 525 జివో ద్వారా వుడా లిమిట్‌ను పెంచడం జరిగింది . అందుకని మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌ను క్వశ్చన్ చేయకుండా మిమ్ములను అడిగాము . మీరు విరమించుకున్నాము అంటే ఆటోమ్యాటిక్‌గా రద్దవుతుంది . మీ తాలూకు ప్రతిపాదనలను బట్టి ఇండస్ట్రీస్, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్స్ జివోలు ఇచ్చారు . ప్రతిపాదన రద్దయితే ఆటోమ్యాటిక్‌గా రద్దవుతుంది . దానికి క్లారిటీ ఇవ్వండి. కోస్టల్ కారిడార్ విరమించుకున్నామని స్పష్టంగా చెబితే దానికి అనుబంధంగా వచ్చిన జివోలు రద్దు అవుతాయా లేదా క్లారిటీ ఇవ్వండి .

శ్రీ ఎం . వెంకట రమణా రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన అనేక అంశాలు ఇందులో ముడిపడి వున్నాయి . నేను స్పష్టంగా చెప్పాను . జివో 373కి గానీ, సెపరేట్ అథారిటీకి గానీ కోస్టల్ కారిడార్‌తో ఎటువంటి సంబంధం లేదు . అట్లాగే కారిడార్‌కు సంబంధించినంతవరకు ప్రభుత్వం ఇచ్చిన జివో రద్దుచేసిన తరువాత కారిడార్ ప్రస్తావన, దానికి సంబంధించిన అంశం రానే రాదు . దానికి రిలేటెడ్‌గా ఉంది కాబట్టి జివో 373 ఇతర యాస్పెక్ట్స్‌కు సంబంధించిన అంశాలకు, కారిడార్‌కు ఎటువంటి సంబంధం లేదు . టిసిపిఆర్‌కు సంబంధించిన వివరాలు కావాలంటే సంబంధిత శాఖ ద్వారా వివరాలు తెప్పించుకోవాలని మీద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, చాలా గ్రామాలలో ఆపివేశారు . ఆ గ్రామాలలో ఇబ్బందిపడే పరిస్థితి వస్తుంది . కోస్టల్ కారిడార్ రద్దు చేసుకున్నారు కాబట్టి ......

శ్రీ ఎం . వెంకట రమణా రావు : జివో 34 తో వచ్చిన అంశం తప్ప మిగిలిన అంశాలు ఇందులో రావు .

శ్రీ దాడి వీరభద్ర రావు : కోస్టల్ కారిడార్ రోడ్ తప్ప మిగిలిన ప్రతిపాదనలు రద్దు చేసుకున్నారా ? స్పష్టంగా చెప్పండి .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, నెల్లూరు నుండి శ్రీకాకుళం వరకు ఉన్న మారుమూల ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి , అధ్యయనం చేయడానికి జివో 34 ద్వారా అపాయింట్ చేశాము . దానిపైన ప్రతిపక్షాలు ఒకరకమైన యాజిటేషన్ ప్రారంభించారు . మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నా దీనివలన ప్రజలలో భయోత్పాతాలు క్రియేట్‌చేసి ఆస్తులు తీసుకుంటున్నామనే అభిప్రాయం కలిగించారు . కోస్టల్

కారిడార్ భూములను సేకరించడానికి ఉద్దేశించబడింది కాదు . మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటీ ఇచ్చి వారి ఆస్థుల విలువ పెంచి వారికి ప్రయోజనం కలిగించేందుకు ఈ ప్రయత్నం చేయడం జరిగింది . అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రజలకు అవగాహన లేకపోతే అనుమానం ఉంటే, ఉపసంహరించడానికి అభ్యంతరం లేదు. ప్రజలకు ఇష్టంలేని కార్యక్రమం ప్రభుత్వం చేయాల్సిన అవసరం లేదని చెప్పి, ఆ జివోను రద్దు చేశారు. అక్కడ వుడా పరిధి విస్తరించింది . ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలు, పట్టణ ప్రాంతాలకు ఉపాధికోసం, మెరుగైన జీనవంకోసం, వైద్య అవసరకాల కోసం విపరీతంగా రావడం జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా కూడా వలసలు చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. శ్రీకాకుళం ప్రాంతంలో గడచిన 20, 30 సంవత్సరాలుగా గమనించితే రెండు కానిస్టిట్యుయెన్సీలు పోయాయి. అర్బన్ పెరుగుతున్నది. చిన్న చిన్న పట్టణాలకు కూడా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పరిస్థితి ఉన్నది. ఇష్టానుసారంగా పట్టణాలు పెరిగిపోతూ కొత్త ఇబ్బందులు తెస్తున్నాయి. 5 లక్షల మందికి డిజైన్ చేయబడిన హైదరాబాద్ ఈ రోజు గమనించితే 60, 70 లక్షల మందికి వచ్చి డ్రైనేజ్ సిస్టం లేకుండా పోయింది.

మ. 1.00

అలాగే క్రొత్త పట్టణాలు కూడా ఏర్పడుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారంగా సిస్టమెటిక్ అభివృద్ధి చేయడం కోసం ఆ పరిధిని విస్తరించడం జరిగింది. దీని ద్వారా ఆ సంస్థ ఏ ఒక్కరి మీద పన్ను వేసే సందర్భం లేదు. కేవలం వారు ఆ ప్రాంతాల్లో వచ్చిన క్రొత్త కట్టడాలు గానీ, క్రొత్త లే ఔట్‌లు గానీ సిస్టమెటిక్‌గా రెగ్యులేట్ చేస్తుంది. అది దాని లక్ష్యం. అది ఇప్పుడు ఉచ్చరించుకోవలసినటువంటి అవసరం లేదు. అలాగే పి.సి.పి.ఆర్‌కు సంబంధించి ఇప్పటికే ఈ ప్రతిపాదన ఈ సెజ్‌ల్లో నుండి తొమ్మిది వేల ఎకరాల భూమిని ఎవరు అక్వైర్ (acquire) చేశారు. ఎవరు చర్యలు ప్రారంభించినారు. కాంగ్రేసు అధికారంలోకి వచ్చిన తరువాత అందులో కేవలం 3,500 ఎకరాలను మాత్రమే అక్విజిషన్ చేసే కార్యక్రమం జరిగింది. ఇప్పటికే 138 కిలో మీటర్లు విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎప్పుడో జరిగింది. సిస్టమెటిక్‌గా జరుగుతున్నప్పుడు అది జరగకుండా ఎట్లా వుంటుంది? అందుకనే మీరే ప్రారంభించిన ఆ కార్యక్రమాన్ని మేము కొనసాగించడం జరుగుతోంది. దాని కోసం వున్న జి.ఓ.లను ఉపసంహరించుకోవలసిన అవసరం ఎందుకు వస్తుంది? ఆ సమస్య ఉత్పన్నం కాదు. జి.ఓ. 34 కు సంబంధించి గౌరవ మంత్రి గారు చెప్పారు. ఆ అధ్యాయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకొంటుంది. ప్రజలకు అట్లాంటి దానిపైన ఏమి అపోహాలు అక్కర్లేదు. ఏ ఒక్కరి సెంటు భూమిని కూడా ప్రభుత్వం సేకరించదు. ఎవరూ భయపడాల్సినటువంటి అవసరం లేదు. ప్రజల కోరిక మేరకే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వం కోస్టల్ కారిడార్ నిర్ణయాన్ని ఉపసంహరిస్తున్నదా ? మేము ప్రొటెస్ట్ చేస్తాం. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ దాడి వీరభద్రరావు గారు మంత్రి గారు క్లియర్‌గా సమధానం చెప్పారు. ఇంతటితో ఆపండి. ఈ విషయాన్ని ముగించేస్తున్నాను. ఇప్పటికే ఇరవై నిమిషాల సమయాన్ని కేటాయించాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, జి.ఓ. 34 ను ప్రభుత్వం ఖచ్చితంగా ఉపసంహరించడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రభుత్వ సమాధానం కోస్టల్ కారిడార్‌కు సంబంధించి అస్పష్టంగా వుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడి : అధ్యక్షా, ఎన్.టి.ఆర్. ట్రస్ట్‌కు, తారకరామా ట్రస్ట్‌కు వారి ప్రభుత్వ కాలంలో ఎంత భూమి కేటాయించింది కూడా వారు తెలుపవలసి వుంది. అందులో చాలా అనుమానాలున్నాయి. కావాలనే ప్రతిపక్షాలు గొడవలు పెట్టుకుంటున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కోస్టల్ కారిడార్‌ను సర్వే చేయడం కోసం ప్రభుత్వం ఇచ్చినటువంటి జి.ఓ. నెం. 34 ను ఉపసంహరించుకుంటున్నారు. అంటే ఏపిఐఐసి ని సర్వే చేయమన్నది. రేపొద్దున ఇంకోదాన్ని ప్రభుత్వం సర్వే చేయమంటుంది. కోస్టల్ కారిడార్ ప్రతిపాదననే విరమించుకుంటామనేటటువంటి విషయమై ప్రభుత్వం నుండి సమాధానం రాలేదు, మిగిలినవని వుంటాయనే భావనతో గౌరవ మంత్రి గారు సమాధానం చెబుతున్నారు కాబట్టి కోస్టల్ కారిడార్ వుందని వారి మాటల్లో చాలా స్పష్టంగా తెలుస్తుంది. అందుకు నిరసనగా, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, ఈ కోస్టల్ కారిడార్ పై నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోలేదు కాబ ట్టే, స్పష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వలేదు కాబట్టి మేము మా పార్టీ తరుపున వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ మోపిదేవి వెంకట రమణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులకు మీ ద్వారా కోస్టల్ కారిడార్‌కు సంబంధించి అధ్యయన దశలో వున్నటువంటి జి.ఓ.ను ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని చాలా స్పష్టంగా చెప్పినప్పటికి కూడా రాజకీయ లబ్ధికొరకో లేకపోతే వేరే ఉద్దేశంతో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. వున్న విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను ఏమిటంటే కోస్టల్ కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదన ఏదైతే వుందో, ఆ విషయమై గౌరవ రెవిన్యూ శాఖామంత్రిగారు చెప్పిన విధంగా తీరప్రాంతంలో ఒక కనెక్టివిటి తీసుకురావలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి ఒక అంశం. రోడ్లు లేని చోట్ల రోడ్డు వేస్తే తప్పేమిటి. తీరప్రాంతం అభివృద్ధి చెందడం లేదు, సభ్యులకు తీరప్రాంతం అభివృద్ధి చెందాలనే ఆలోచన లేదా ? ఎప్పటికి అలాగే అభివృ ద్ధిచెందడానికి ఆస్కారం లేకుండా, నిలువుదోపిడి క్రింద నిల్చి పోతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజలకు ఉపయోగకరమైనటువంటి ప్రతిష్టాత్మకమైన అంశాన్ని ప్రతిపాధిస్తే, దాన్ని అడ్డుకోవడం గానీ, ప్రజల్లో భయాందోళనలు కల్పించే అంశాన్ని కానివ్వండి ప్రతిపక్షాలు, అక్కడ తీరప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన అంశాన్ని పూర్తిగా ప్రక్కకు పెట్టి, ప్రజల యొక్క ఆలోచనా విధానాన్ని ప్రక్కన పెట్టి రాజకీయ స్వార్థం కోసం అందులో ప్రజలకు లేని, పోని అపోహాలు, ఆందోళనలు కల్గిస్తున్నారు. దానికి సంబంధించి మేము ప్రొటెస్ట్ అయితే ఏమి చేయడం లేదు కానీ, ఇంకోసారి సభ్యులకు కోస్టల్ కారిడార్‌కు సంబంధించిన జి.ఓ. 34 ఏదైతో వుందో, ఆ ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకుంటున్నదని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

## <u>ii) రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మన రాష్ట్రానికి సంభందించిన వ్యక్తుల అనుమానాస్పద మరణాల గురించి</u>

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఈ వరుస ఘటనలపైన శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్నదనే విషయమై మేము ఆందోళన చెందుతూవున్నాం. ఈ సందర్భంగా మేము విషయాన్ని ప్రస్తావించదలచాం. మక్కామసీదు పేలుళ్లకు కారణమైనటువంటి 'వికారుద్దీన్' ను పట్టుకోవడానికి హైదరాబాదులోని సంతోషనగర్ ప్రాంతంలో దుండగులు జరిపినటువంటి కాల్పుల్లో పోలీసులు గాయపడ్డారు. ఇంతటి కఠోరమైనటువంటి నేరస్థులను పట్టుకోవడానికి జరిగిన ఆపరేషన్‌ను చేసినటువంటి సూపర్‌వైజర్‌పై మాకు అనుమానం కల్గుతోంది. అది మొదటిది.

రెండవది ఏమిటంటే అనంతపురం జిల్లా కేంద్రంలో వున్న జైల్లో శ్రీ పరిటాల రవీంద్రను చంపినటువంటి ముద్దాయైన శ్రీ మొద్దు శ్రీను అప్రూవర్‌గా మారి తన ప్రాణానికి రక్షణ కల్పిస్తే కోర్టులో నిజం చెబుతానని న్యాయమూర్తి గారి ఎదుట చెప్పి వున్నారు. అటువంటి క్రిమినల్‌ను బంధించినటువంటి జైల్లో అతను హత్యచేయబడడం రాష్ట్రంలోని ప్రజలకు దిగ్భ్రాంతి కల్గించింది. దీనికి ఎవరు తోడ్పడ్డారు? ఇది ప్రీ ప్లాన్డ్ మర్డర్ అనే అభియోగం వుంది. దీనికి సమాధానం ప్రభుత్వం చెప్పవలసి వుంది. మూడవ అంశం, అటువంటి విషయమే ఇంకొకటి, శ్రీ పట్టోళ్ల గోవర్ధన్ రెడ్డి గారి ప్రాణానికి అపాయం వుందని అతని తల్లి పిటిషన్ సమర్పించిన సంగతి మనకందరికి తెలుసు. ఆయన మీద కూడా దాడి జరిగింది. న్యాయమూర్తి గారు కూడా ముద్దాయిని ప్రస్తుత జైలు నుండి వేరే జైలుకు మార్చవలసిందిగా ఆదేశించారు. జైల్లో ముద్దాయిలకు రక్షణ కల్పించకపోతే, ప్రభుత్వం శాంతి భద్రతలను ఏమి కాపాడినట్లని మేము ప్రశ్నిస్తున్నాం. అలాగే రాష్ట్రంలో రాత్రిళ్లు పెట్రోల్ బంకుల్లో దాడులు జరుగుతున్నాయి. దోపిడీలు జరుగుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భాలున్నాయి. అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో కూడా ఇటువంటి మర్డర్‌లు జరుగుతూనే వున్నాయి. లా అండ్ ఆర్డర్‌ను కాపాడవలసినటువంటి ఐ.పి.ఎస్. అధికారుల్లో సమన్వయం లేకపోవడం వలన మనస్పర్థలు వచ్చి, అంతర్గత విభేదాల వల్లనే ఇలాంటి పరిస్థితులు వచ్చాయని మేము అభిప్రాయపడ్డాం. ఇవి ఎన్నికలకు ముందు ఇలాంటి హత్యలు, ప్రతి హత్యలు జరగడమనేది మన రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదు. ఇలాంటి విషయంలో మన రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడవలసినటువంటి బాధ్యత ఖచ్చితంగా ఈ ప్రభుత్వం పైన వుందని, దీన్ని ప్రజల మనోభావాలను, వారిలో ఆత్మస్థైర్యంను కల్గించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన వుందని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెలియజేస్తున్నాను.

SRI B. KAMALAKER RAO : Sir, This is related to Law and Order. నేను అంశంలోని రెండవ పార్టుకు సంబంధించిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాను. ఏమిటంటే 'అమెరికా సంయుక్త రాష్ట్రంలో మన రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తులు అనుమానస్పద మరణాలు'. ఇది చాలా ముఖ్యమైన అంశం. నేను తక్కువ సమయం తీసుకుని, ముఖ్యమైన విషయాలనే సభ దృష్టికి తీసుకువచ్చి, వాటిని ప్రస్తావించదలచాను. అంశంలోని విషయాలు చాలా దిగ్భ్రాంతిని కల్గించేవిగా వున్నాయి కాబట్టి, మీ ఇండలిజెన్స్‌ను కోరుతున్నాను. ప్రత్యేకించి అమెరికాకు, మన రాష్ట్రం నుండి వివిధ కారణాలతో వెళ్లిన వారు, కొంత మంది చదువుకోవడానికి కానివ్వండి, కొంత మంది ఉద్యోగం చేయడానికి కానివ్వండి, మరి కొంత మంది స్త్రీలు వివాహానంతరం వెళ్లినవారు కానివ్వండి ఎంతో మంది హత్యకు గురైనారు. అటువంటి సంఘటనలు ఈ మధ్యకాలంలో జరిగినవే. ఒకరోజు కిరణ్‌కుమార్, ఇంకోరోజు చంద్రశేఖర్‌రెడ్డి, మరొకరోజు శ్రీనివాసరెడ్డి, సౌమ్యారెడ్డి, అలాగే అరణ్య, ఈ విధంగా ఎంతో మంది ఆంధ్ర పుష్పాలు ఈ మధ్య కాలంలో అమెరికా దేశంలో రాలిపోయాయి. ఇదివరకు ఎప్పుడో ఒకసారి మనం వినేవాళ్లం. కానీ గత రెండు సంవత్సరాల కాలం నుండి ఒక్కొక్క మరణం వింటున్నాం. పోయిన సంవత్సరం నెలరోజుల వ్యవధిలో అలాంటి మరణాలకు సంబంధించిన వార్తలను మనం విన్నాం. కానీ ఈ సంవత్సరం విషయానికి వస్తే, వారానికి ఒక మరణానికి సంబంధించిన సంఘటన మనం వింటూనే వున్నాం. ఇది చాలా విచారించదగ్గ విషయం కనుక దీన్ని ప్రస్తావించక తప్పదు. అమెరికా దేశానికి వెళ్లినటువంటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ఎవరంటే సామాన్య కుటుంబీకులు.

మ. 1.10

MR.CHAIRMAN: You have brought certain cases. Let the Minister come with the reply, then you may give your views to him on that.

శ్రీ బి.కమలాకర్‌రావు: అధ్యక్షా, దీని గురించి ఇదివరకు కూడా వేరే అంశంగా మనం సెమినార్‌ను ఇక్కడ నిర్వహించడం జరిగింది. ఆ సెమినార్‌కు గౌరవ మంత్రి గారిని కూడా ఆహ్వానించడంతో వారు వచ్చారు. గౌరవ

మంత్రిగారి వద్ద అనుభవమున్న అధికారులు పనిచేస్తున్నారు. నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారికి, ప్రభుత్వానికి తెలియజేసేదేమిటంటే అనుభవమున్న అధికారులు, మంత్రులున్నా, అంశం విదేశాలకు సంబంధించినది కనుక సిస్టమ్, విధానంలో కొంత మార్పు తీసుకురావలసిన ఆవశ్యకత వుందని సభకు తెలియజేస్తున్నాను. దాని గురించి గతంలో సభలో కాకుండా, వ్యక్తిగతంగా ఎన్నో పర్యాయాలు చర్చించడం జరిగింది. ఇందులో కో ఆర్డినేషన్ ప్రధానం. తమరు ఇంకా కొంత సమయం కేటాయించినట్లైతే నేను నా అభిప్రాయాలను వ్యక్తపరచదలచాను.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ బి.కమలాకర్ రావు గారు, సమయాన్ని కేటాయించే పరిస్థితి లేదు. గతంలో సెమినార్ పెట్టడం జరిగిందని మీరన్నారు. గౌరవ మంత్రి గారి సమాధానం తదుపరి ఏమైనా క్లారిఫికేషన్స్ చేయండి. అంతేగాని, ఇప్పుడు సమయం కేటాయించడం వీలు కాదు. ఇప్పటికే సమయం మించిపోయింది. ఇంకా రెండు బిల్లులు సభ ఆమోదం పొందాల్సి వుంది. Try to understand. Let the Minister give his statement , on that you C… clarification from him. You have to understand the problem. I appreciate that you held a seminar and also wide publicity on that. మంత్రిగారు సభ్యులు మాట్లాడినటువంటి అంశంపై సమాధానం ఇవ్వండి.

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులకు ప్రథమంగా నా విజ్ఞప్తి. ఏ ప్రభుత్వమైనా సరే, ప్రజల ఆస్థి, ప్రాణాల రక్షణ కొరకు రాజ్యాంగబద్ధంగా కట్టుబడి విధులు నిర్వహించాలి. ఆ విధి నిర్వహణలో మా ప్రభుత్వం తు.చ.తప్పకుండా నిర్వర్తిస్తుందని, అందుకు కృషి చేస్తుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకు మొదటగా చెప్పేదేమిటంటే, ప్రభుత్వానికి పక్షపాతధోరణి గానీ, ప్రీ ప్లాన్డ్ చేయడం గానీ, కుట్రలు చేయడం గానీ, కుతంత్రాలు చేయడమనేటటువంటిది ఉండడానికి వీలు లేదు. కుట్రలు, కుతంత్రాలు, నేరాలు చేసే విధానాన్ని అరికట్టి, ఆందోళన పరిస్థితులు లేకుండా, సామరస్యాన్ని కాపాడాలనేదే ప్రభుత్వాల విధి. అందులో భాగంగానే మేము వాటిని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని ప్రభుత్వ పరంగా నేను గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. అందుకని, మొదటగా గౌరవ సభ్యులు చెప్పినట్టుగా, జైళ్ల లోని ఖైదీల విషయంలో గానీ, ఇతర విషయాల్లో గానీ, ప్రభుత్వం ముందుగా ఆలోచించడమో, లేకపోతే వారిని వేరే రకంగా ట్రీట్ చేయాలనే ఉద్దేశ్యమో ప్రభుత్వానికి లేదనేది నేను ముందుగా తెలియజేస్తున్నాను. మొత్తం మీద రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో పరిస్థితి చాలా సంతృప్తికరంగా వుంది. రాజకీయ హింస, అంతర్గత భద్రత అంశాలు నిరంతర తనిఖీలో వున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలు వారి, వారి డిమాండ్ల విషయంలో నిరసనలు తెలుపడం సహజం. ఈ క్రమంలో చట్ట విరుద్ధమైన నిరసనలు తెలపడం, అప్పుడప్పుడు ప్రజలకు అసౌకర్యం కల్గించేటటువంటి కార్యకలాపాల్లో పాల్గొనడం జరుగుతున్నాయి. ఇవి అనేక పరిణామాలకు దారి తీస్తున్నాయి. అంతేకాకుండా వేర్పాటువాదంపై ఉద్యమాలు పెరగడం, కొన్ని పార్టీలు, ప్రజా సంఘాలచే భూ పోరాటాలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాలు అనేవి రాష్ట్రంలో ఈ మధ్యన జరిగినటువంటి అంశాలు. దానితోపాటు అభివృద్ధి కార్యక్రమాలకై ప్రభుత్వం చేపట్టిన వివిధ ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైనటువంటి కొంత మంది ప్రజలు, లేకపోతే నష్ట పరిహారం విషయంలో....

(అంతరాయం )

అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరినట్లుగా, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిలో భాగంగానే వారు మట్లాడం జరిగింది. కానీ మొత్తం శాంతి భద్రతల అంశం, విషయం మీకు తెలియపరచి, మీ అవగాహన కొరకు, సభ్యులకు కల్గినటువంటి అనుమానాన్ని నివృత్తి చేయడం నా ధర్మమని నేను భావిస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మంత్రి గారు, రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటంకం కల్గడానికి కారణం ప్రజా పోరాటాలని చెబుతున్నారు.

(అంతరాయం )

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నా ఉద్దేశ్యం, ఎవరో అందుకనే ముందుగా ఇచ్చినటువంటి అంశాన్ని democratic spiritతో మీరు స్వీకరించాలని నా విజ్ఞప్తి. ప్రజాస్వామ్యంలో నిరసనలు, దర్నాలు, సత్యాగ్రహాల రూపంలో ప్రభుత్వానికి తెలియజేసి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాలకు కనువిప్పు కల్గేలా చేయాలనే ఉద్దేశంతో, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలు ఆందోళనలు చేస్తుంటాయి. ఇది సహజమేనని నేను అంగీకరించి మొదట్లోనే ఒప్పుకున్నాను. దీన్ని సభ్యులు గమనిస్తే, ఆ తరువాత ఎవరో ఆరోపణ చేసినారని కాదు, వివిధ రకాల పోరాటాలు రాష్ట్రంలో ఉధృతంగా ఈ మధ్యన జరిగినాయి, ఆ పోరాటాల్లో ప్రభుత్వం నిర్వహించిన తీరును నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు వివరించదలచాను. అందుకనే మా వారు తయారు చేసిన ఒక స్టేట్‌మెంట్లో 'వామపక్షాలు' అని వ్రాసి వున్నది. కానీ నేను ఆ మాటను ప్రస్తావించలేదు. దాన్ని సభ్యులు గమనించినట్లైతే నాకు చాలా సంతోషంగా వుంటుంది.

(అంతరాయం )

అధ్యక్షా, కాగితాల పైన ఏది వున్నా, మంత్రి గారు ప్రభుత్వం తరుపున ఏది మాట్లాడితే అదే రికార్డెడ్‌గా భావించాల్సి వస్తుందని గౌరవ అధ్యక్షుల వారికి తెలియజేస్తూ, ఆ విషయాన్ని సభ్యులకు గుర్తు చేయవలసిందిగా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ఏవైనా కొన్ని విషయాలు తప్పుగా సభలో వెల్లడించినా, వ్రాసినా, గణాంకాలు తప్పుగా వున్నా పొరపాటుగా అంశం ముందుకు పోయినప్పటికి ఆ అంశాలను సరిచేసుకోవడమనేది జరుగుతుంది. ఆ విషయం గౌరవ సభ్యులకందరికి కూడా తెలుసు. అందుచేత స్టేట్‌మెంట్‌లో 'వామపక్షాలు' అని వ్రాసిననూ కూడా నేను చెప్పినటువంటిది విస్తృతమైనటువంటి democratic spiritతోటి చేసినదేనని సభ్యులు గమనించాలి. ప్రజా అసౌకర్యాలు కల్గించినప్పుడు, వేర్పాటు వాద ఉద్యమాలు జరిగినాయి. కొన్నిసార్లు కొన్ని పార్టీలు ప్రజా సంఘాలచే, భూపోరాటాలు, విద్యుత్, ఇతర ప్రజా సమస్యలపై అనేక అంశాలపై వివిధ ఆందోళనలు రాష్ట్రంలో జరిగినాయని నేను తెలియజేస్తున్నాను. నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద బాధితులకు చెల్లించే నష్ట పరిహారం విషయంలో, పునరావాసం కల్పించే విషయంలో కూడా రాష్ట్రంలో చాలా ఆందోళనలు జరిగాయి. అవే కాకుండా రైతులకు ఎరువులను పంపిణీ చేసే విషయంలో కూడా ఆందోళనలు జరిగిన మాట వాస్తవమే. ఆ తరువాత ఉగ్రవాద గ్రూపులు, మావోయిస్టుల విధ్వంసాల విషయంలో కూడా రాష్ట్రంలో అక్కడక్కడ చాలా సంఘటనలు జరిగాయి. చెప్పిన అన్ని అంశాలు, విషయాలను దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాల నుండి, ప్రజల ఆందోళనలను అర్థం చేసుకుని, పోలీసులు సంయమనం పాటిస్తూ, నేర్పుతో అదుపు చేస్తూ, ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటూ, హింస చోటు చేసుకున్నప్పుడు ఓర్పుతో పరిస్థితులను అదుపు చేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. కానీ చట్టాన్ని ఉల్లంఘించి, వివరించినప్పుడు చట్టంలో వున్న నిబంధనల ప్రకారం సముచిత ఉల్లంఘన విషయంలో కేసులు నమోదు చేయడం జరుగుతోంది. ఆస్థి నష్టం విషయంలో గానీ, ప్రాణనష్టం విషయంలో గానీ.

మ.1.20

డా. కె. నాగేశ్వర్ : ఫిలాసఫీ చెబుతున్నారు. మేము హైదరాబాదులో జరిగిన సంఘటనల గురించి అడుగు తున్నాం. అందరం హైదరాబాదులో ఉంటున్నాం.

శ్రీ ఎిటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇది వ్యాస రచన పోటీ లాగా వుంది.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : హోం మినిస్టర్‌ని ఇలా విమర్శించవచ్చా?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మీరు నాకు సలహా ఇవ్వండి. గౌరవ సభ్యులు ఏ అంశం మీద నన్ను స్టేట్‌మెంట్ ఇవ్వ మన్నారో, లేక ఏ విషయం మీదనో అర్థం చేసుకుని చెబితే అటువంటి స్టేట్‌మెంట్ ఇస్తాను.

MR. CHAIRMAN : There are two participants. One is Mr. Wilson and another is Mr. Kamalakar Rao. There are two suggestions from them. Please confine to them.

శ్రీ పి. రఘునాథరెడ్డి : మా అంశం కూడా వుంది సార్.

MR. CHAIRMAN : I am not allowing anybody. You are wasting the time of the House. మీరు వస్తారు, పోతారు ఏమిటిది?

శ్రీ పి. రఘునాథరెడ్డి : ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది?

మిస్టర్ ఛైర్మన్ : మీరు చెప్పే అవసరం లేదు. Please take your seat.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, నాకు ఎజెండాలో ఇచ్చిన అంశం law and order situation in the state and suspicious deaths of persons from our State in America ఈ విషయాన్ని రెండు భాగాలు చేసి, అమెరికాలో జరిగిన డెత్స్ విషయంలో సమాధానం ఇవ్వడానికి ఆయనకు పంపించాం. తర్వాత లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారి తరపున నేను సమాధానం చెబుతున్నాను. ఇది మొత్తం రాష్ట్రానికి సంబంధించిన లా అండ్ ఆర్డర్ కనుక విస్తృతమైన అంశాలు. వీటి గురించి చెప్పేటప్పుడు వారికి కావలసిన విషయం ఏదైనా వుంటే అది ప్రశ్నిస్తే సరిపో తుంది. అవేం వద్దు, మా ప్రశ్న వరకూ చెబితే చాలు అంటే ఆ విధంగానే చేద్దాము. అయినా మీరు అంతవరకే కన్‌ఫైన్ కమ్మన్నారు, అంతవరకే చెబుతాను అధ్యక్షా.

(అనుబంధం)

అధ్యక్షా, హైదరాబాదుకు సంబంధించినంత వరకే సభ్యులకు అవసరమైన విషయం అని నేను అవగాహన చేసు కున్నాను. హైదరాబాదు నగరంలో ఎటువంటి ఆందోళనా అవసరం లేదని నేను ప్రజలకు ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తు న్నాను. ఇటువంటి ఉగ్రవాద సంఘటనలు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్నాయి. వీటిని ఎదుర్కోవడంలో అన్ని ప్రభు త్వాలూ కఠినంగా వ్యవహరించాలి. ఇది నిర్వివాదాంశం. ప్రత్యేకించి ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొని, ప్రజలకు ఆందోళన కలగకుండా అవాంఛనీయ పరిస్థితులు సంభవించకుండా చూడటానికి మేము కృతనిశ్చయంతో వుండి కృషి చేస్తున్నాము. అయినప్పటికీ అక్కడ యిక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. వాటిని ఛేదించడానికి, దోషులను పట్టుకోవడా నికి కృషి చేస్తున్నాము.

ముఖ్యంగా నిన్నా మొన్నా జరిగినటువంటి వికారుద్దీన్ విషయం వారు అడగదలచుకున్నారు. ఈ విష యంలో వికారుద్దీన్ అనే అతను ఐఎస్ఐ వ్యక్తి అని ఒక నిర్ణయాత్మక సమాచారం ప్రభుత్వానికి రాలేదు. కాని గత ఒకటి న్నర సంవత్సరాలుగా అతను ఐఎస్ఐ ఏజెంట్‌గా, లేక ఐఎస్ఐ లిటరేచర్‌తో సంచరిస్తున్నట్లు మాకు సమాచారం వుంది. అతని మీద ఒక కేసు నమోదు చేసి, అతని కోసం అన్వేషణ చేస్తున్నాము. గత ఒకటిన్నర సంవత్సరాల నుంచి అతడు అ

జ్ఞాతంలో వున్నాడు. రెండు మూడు రోజుల క్రితమే మా నిఘా యొక్క పటిష్టత మూలంగా ఆయన హైదరాబాదు చేరి నట్లు మాకు సమాచారం. ఇది మా నిఘాకు సంకేతం . ఆ సంకేతాన్ని దృష్టిలో వుంచుకోవలసిందిగా సభ్యులను కోరు తున్నాను. కౌంటర్ సెల్ నిఘా విభాగం మొత్తం పట్టణం అంతా పర్యటన చేసే క్రమంలో హఠాత్తుగా ఒక గంట ముందు ఫలానా ప్రాంతంలో ఇతను కనిపించాడనే వార్త ఈ కౌంటర్ సెల్ నిఘా విభాగానికి తెలిసింది. వారు వెంటనే బయట నుంచి బయటే, దారిలో నుంచే వెళ్లి ఆ ప్రదేశంలో అతను వున్నాడనే విషయం కన్ఫర్మ్ చేసుకోవడానికి నిమిషాల వ్యవ ధిలో అక్కడకు చేరి, హఠాత్తుగా అతడిని పట్టుకునే ప్రయత్నంలో వుండగా అతను పిస్టల్ తీసాడు. దానిని లాక్కునే ప్రయత్నంలో వుండగా, అతడి అనుచరులుగా భావిస్తున్న కొందరు పక్కనే వుండి కాల్పులు చేశారు. మీకు తెలిసిన విష యమే. ఒక హెడ్ కానిస్టేబులు గాయపడి ఆసుపత్రిలో చికిత్సలో వున్నాడు. అవుట్ పేషెంటుగా వుంచారు. వెంటనే ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసి గత రెండు రోజుల నుంచి ఆ వ్యక్తులను, అనుమానితులను పట్టుకోవడం కోసం మొత్తం హైదరాబాదు అంతా పహరాతోబాటు రాష్ట్రం మొత్తాన్ని ఎలర్ట్ చేసి అన్వేషణ సాగిస్తున్నామని తెలియజేస్తున్నాను.

ఈ విషయంలో మీకు వచ్చిన అనుమానాలు – ఆయుధాలు ఎందుకు తీసుకుపోలేదు, ఆయుధాలు మీకు లేవా, ఆయుధాల లోపమా అనేవి కలగడం సహజం. ఈ విషయంపై నేను సమీక్షించడం, అధికారులను ప్రశ్నించడం, దీనిపైన అధ్యయనం చేయడం సాగుతోంది. ఎందుకు ఆయుధాలు తీసుకు పోలేదు? ముందు కేవలం ఆ వ్యక్తిని ఐడింటిఫై చేసి, తిరిగి వచ్చి with all equipments, with all preparations పోవాలని. ఇది సడన్‌గా జరిగిన విషయం అయినప్పటికీ ఈ లోటు ఒక వేళ నిఘా వైఫల్యమా, లేక అధికారుల ఆలోచనా వైఫల్యమా, ఏ పరిస్థితి అనేది ఉన్నతాధికారుల చేత ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. మరొక పక్క వారిని పట్టుకోవడానికి అన్వేషణ జరుగుతోంది. ఏది ఏమైనా ఆ విధంగా వారు తప్పించుకు పోవడం ఆందోళన కరమైన పరిస్థితిగా అర్థం చేసుకున్నాము. వారి కొరకు మా ప్రయత్నాన్ని కూడా మీరు ప్రశంసించవలసిన అవసరం వుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ విషయంలో ప్రభుత్వం చాలా తీవ్రంగా వీటిని ఛేదించడానికి కృషి చేస్తుంది. దీనిలో సభ్యులు జరిగిన లోపా లను గాని, సూచనలను గాని, వారు గుర్తించినవి వుంటే వాటిని ఎత్తి చూపితే అర్థం చేసుకోవడానికి ప్రయత్నం జరుగు తుంది. ఈ ఐఎస్ఐ ఉగ్రవాదాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో తుదముట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది ఒక రాష్ట్రంతోనే అయ్యే పని కాదని సభ్యులకు తెలుసు. ఇది ప్రపంచ వ్యాప్తంగా వుంది. దీని మూలాలు భారత దేశం యొక్క బయట దేశం నుంచి వున్నాయి. అవసరమైన విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు పక్క ప్రభుత్వాలతో సమన్వయం, భారత ప్రభుత్వం సహకారాన్ని తీసుకుని, అవసరం అయితే ప్రపంచ దేశాల సహకారం కూడా తీసుకుని కృషి చేయవలసిన అవసరం వుంది. ఇందులో ఎటువంటి జాప్యం చేసే అవకాశం లేదని మా ప్రభుత్వం తరఫున గుర్తు చేస్తున్నాను.

కమలాకర్ గారు చెప్పిన అమెరికాకు సంబంధించిన విషయం షబ్బీర్ అలీ గారు స్టేట్‌మెంట్ ఇస్తారు. దానితో బాటు ఇదే ఉగ్రవాద విషయంలో ఇంకా రెండు మూడు అంశాలు మళ్లీ రాకుండా చెబుతాను. లుంబినీ, గోకుల్ ఛాట్ విషయాలలో ఇన్వెస్టిగేషన్ చాలా పురోగతిలో వుంది. అలాగే మక్కా మసీదులో జరిగిన పేలుళ్ల విషయం సిబిఐ దర్యాప్తులో వుంది. దాని తర్వాత అనంతపురం జైలులో జరిగిన విషయం గురించి నేను ఇంతకుముందే స్టేట్‌మెంట్ ఇవ్వడంతో బాటు అన్నీ తెలియజేశాను. అక్కడ ప్లాను గాని, ప్లాటు గాని ఏదీ లేదు.

మ. 1.30

అక్కడ కోర్టులో జరుగుతున్న విచారణ నిమిత్తం అంతకు ముందు అక్కడకు శ్రీనివాస రెడ్డిని తీసుకు పోవడం జరిగింది. ఆ తర్వాత కాలువ శ్రీ నివాసులు ఎవరైతే వున్నారో అతను అంటే ఇంకోచోట కర్ణాటక కేసుతో సంబంధం వున్న

అతనిని కూడా ఇక్కడకు విచారణకు తీసుకు రావడం జరిగింది. ఇంకొక కంపార్ట్‌మెంట్‌లో వున్నప్పటికీ, అక్కడ జరిగిన ఒక గొడవ మూలంగా, ఇక్కడ తక్కువ మంది వున్నారన్న ఉద్దేశ్యంతో యిక్కడకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఇది శ్రీనివాస రెడ్డి గారు రాకముందే జరిగిన విషయమని తమరికి గుర్తు చేస్తున్నాను. ఈ విషయంలో అక్కడ డంబుల్స్ గాని, ఇతర ఆయుధాలు గాని వుండ కూడదు. మరి అవి అక్కడ ఎందుకు వున్నాయి? ఎలా వచ్చాయన్న విషయంపై అక్కడ వున్న 6 గురు అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. దర్యాప్తు చేయడం జరుగుతోంది. తర్వాత అక్కడ వున్నటువంటి ఇన్‌మేట్స్ జరిగిన సంఘటనకు ప్రత్యక్ష సాక్షులుగా తెలియజేసిన విషయం వుంది. తర్వాత ప్రతిపక్ష సభ్యులందరూ కూడా అక్కడకు పోయి పరిశీలిస్తామంటే వారికి అనుమతి యివ్వడం జరిగింది.

ఒకసారి అనంతపురంలో పోస్ట్‌మార్టం చేయించడం జరిగింది. తర్వాత ఫోరెన్సిక్‌లో లోపం జరిగిందేమోనని రెండవ సారి కూడా చేయాలని కోరితే మేం గుంటూరులో రెండవ సారి కూడా పోస్ట్‌మార్టెం చేయించడం జరిగింది. వేరు వేరు ప్రొఫెసర్సు ద్వారా చేయించడం జరిగింది. ఆ విషయాలలో విభేదాలు వచ్చినా, అనుమానాలు వచ్చినా, ఎవరికైనా సంబంధం వుందన్నా, కరోబరేషన్ ఎక్కడైనా జరిగినా ఈ మొత్తం మీద తప్పనిసరిగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. కాని కేవలం రాజకీయంగా వున్నటువంటి పరిస్థితులలో మాట్లాడుకుంటున్నప్పటికీ ఇది సరైందా కాదా అన్న దానిని కొంత కాలంలో ప్రూవ్ చేసి నిజం తెలియజేస్తాము.

ఇటువంటి అనేక మైన కేసులలో ముందరనే తొందరపడి అనేక అనుమానాలూ కథనాలూ వార్తా పత్రికలలో రాసినప్పటికీ , ఆ తర్వాత వాటిని రుజువు చేసి, ప్రజల ముందర పెట్టి పారదర్శకంగా ప్రభుత్వం నిలచిన అంశాలు ఎన్నో వున్నాయి. అదే విధంగా ఈ రెండింటిలో జరుగుతోంది. అలాగే పటోళ్ల గోవర్ధన రెడ్డి ఆయన అప్పీలును అంగీకరించి ఆయనను వేరే జైలుకు మార్చడానికి ప్రభుత్వం అనుమతిస్తున్నది, వెంటనే పంపించే ఏర్పాటు చేస్తుంది.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ (అల్ప సంఖ్యాక వర్గాల శాఖ మంత్రి) : అధ్యక్షా, ఈ మధ్యలో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో జరిగిన కొన్ని ఇన్సిడెంట్స్‌లో స్టేట్‌మెంట్ ఇవ్వమని అడిగారు. వ్రాత పూర్వక స్టేట్‌మెంట్ నేను ఇచ్చాను. కమలాకర రావు గారికి కూడా నేను పంపించాను. వారు స్పెసిఫిక్‌గా అడుగుతారా? లేక నేను నా స్టేట్‌మెంట్ చదవి వినిపించాలా? తమరెలా ఆదేశాలిస్తే అలా చేస్తాను.

(అనుబంధం)

MR. CHAIRMAN :- Whatever it is, you give the gist.

SRI MOHD. ALI SHABBIR:- Sri Indrasena Reddy, native of Nizamabad, a student of Silican University అతడు 29-11-2007 లో చనిపోవడం జరిగింది. అతనికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌గా మైనారిటీ ఎన్.ఆర్.ఐ డిపార్ట్‌మెంట్ నుంచి రూ. లక్ష సహాయం చేయడం జరిగింది. అలాగే, అల్లం కిరణ్ కుమార్ నేటివ్ ఆఫ్ గుజలపల్లి, మంథని మండలం , కరీంనగర్ జిల్లాలో అతనిని లూసియానా యూనివర్శిటీలో 13-11-2007 లో చంపేయడం జరిగింది. అతని కుటుంబానికి చెందిన వారికి ఒకరికి జూనియర్ అసిస్టెంట్‌గా జాబ్ యివ్వాలని కూడా మేం సంబంధిత కలెక్టరు గారికి మేం ఆదేశాలు యివ్వడం జరిగింది. తర్వాత మిస్. సుమయ్య తుమ్మల a student of Southern University అక్కడ జరిగింది. Her cousin Mr.Vikram Reddy who was also working in

U.S.A. was found shot dead ఇతనికి గవర్నమెంట్ కూడా డెడ్‌బాడీని ఇక్కడకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. తర్వాత, మిస్ అపర్ణ d/o.........

(అంతరాయం)

అధ్యక్షా, నిన్న మొన్నటి నుంచి నేను చూస్తున్నాను. బిసి, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ గురించి మూడు రోజులు మాట్లాడి మంత్రులు ఆన్సర్ ఇవ్వకుండా క్లారిఫికేషన్ యివ్వమంటే ఎలాగండీ? వారు మూడు రోజులు మాట్లాడారు. సమాచారం అడిగారు. మరి మేం హౌస్‌కు పూర్తి సమాచారం ఇవ్వకపోతే ఎలాగండీ? మాకు సమయం లేదు. మేం వినము, కేవలం మేం అడిగిన దానికే సమాధానం చెప్పాలంటే ఎలాగండీ? మరో సభ్యుడు నేను ఇంత సేపు మాట్లాడాను దానికి సమాధానం ఏది అంటారు.

అధ్యక్షా, తమరు దయచేసి దీనిని గమనించాలి. వారు మూడు రోజులు మాట్లాడారు. మేం వారికి సమాధానం చెప్పడానికి ఇంత ప్రిపేర్ అయ్యాము. ఏమీ మాట్లాడకుండా, సమాధానం ఇవ్వమని అంటే ఎలాగండీ? మేం ఏ విధంగా చెప్పాలి. సగం సగం చెప్పాలంటే ఎలాగండీ? మేం కన్‌ఫ్యూజ్ అవుతున్నాం . వారడిగినట్లుగా ఆల్ రెడీ నోట్ పెట్టాము. కంటెంట్ చెప్పాలంటే, సీరియల్‌గా వస్తే చెప్పగలుగుతాం. అలాగాకుండా, మధ్యలో యిది తీసి వేయండి. అది పెట్టండి అంటే ఎలాగండీ?

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, అమెరికాలో జరిగినటువంటి సంఘటనలు. అక్కడ జరిగినటువంటి సంఘటనలకు అక్కడున్న పోలీసులు లేక అక్కడి ప్రభుత్వం ఇన్వెస్టిగేషన్‌లో వుంది. ఈ విషయం యొక్క సమాచారం మాత్రమే మేం తెప్పించడం జరిగింది. తెచ్చిన సమాచారం మీకు అందజేశాము. ఎంబసీకి అక్కడ ప్రభుత్వం తరఫున , భారత సర్కారు తరఫున రాసి, ఇందులో న్యాయం జరపడానికి, న్యాయంగా పూర్తి చేయడానికి అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, పోయిన నెల ఇక్కడే అమెరికన్ కౌన్సిలింగ్ జనరల్ ఆఫీసు 14 నవంబర్‌లో ప్రారంభించడం జరిగింది. దానిలోవున్న కౌన్సిల్ జనరల్ గారిని నేను ఈ విషయంలో పిలిపించి మాట్లాడటం జరిగింది. వారు ఈ జరిగిన డెత్స్ అన్నిటికీ కూడా విచారం వ్యక్తం చేస్తూ, ఆయన ఆ దేశంలో ఈ విషయమై సంబంధిత అధికారులతో, ప్రభుత్వాలతో మాట్లాడి యికపై యిలాంటివి కాకుండా చూసేందుకు , జాగ్రత్తలు తీసుకునేందుకు కొన్ని గైడ్‌లెన్సు కూడా ఇష్యూ చేస్తానని నాకు స్వయంగా హామీ యివ్వడం జరిగింది. అలాగే, ఇక్కడున్న ఇండియన్ ఎంబాసిడర్సుతో కూడా మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం కంటిన్యూగా ఆ ప్రభుత్వంతో మినిస్టరీ ఆఫ్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ ద్వారా మేం ప్రెజర్ తీసుకువస్తున్నాము. అప్పటికప్పుడు సమాచారం కూడా యిస్తున్నాము. డెడ్‌బాడీస్ తీసుకువచ్చేందుకు సహకరిస్తున్నాము. అక్కడ నుంచి వచ్చిన వారికి ఇక్కడ ఆర్థిక సహాయం అందిస్తున్నాము. ఒక కేసులో, అదే కాల్చి గాయపడిన విద్యార్థి కేసులో తల్లిదండ్రులను అక్కడకు అంటే వారిని అమెరికాకు పంపించేందుకు ముఖ్యమంత్రి గారి రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 4 లక్షలు ఫ్లైట్ టికెట్ నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఆ విధంగా టికెట్ యిచ్చే నిమిత్తం మా ఎన్.ఆర్.ఐ డిపార్ట్‌మెంట్ చేపడుతోందని కూడా నేను తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## **70** ప నియమం క్రింద ప్రభుత్వ దృష్టికి తేబడిన అంశాలు

### **i)** రుద్రం కోట **-** ఆర్లపెంట మధ్య ఇందిరా సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పోలవరం పథకంలో డిజైన్ మార్పు**,** ఇతర అవకతవకల గురించి

MR. CHAIRMAN: Under Rule 70, in the first Call Attention the Minister has agreed to hold a meeting , it is deemed to have been answered.

SRI PONNALA LAKSHMAIAH (MINISTER FOR MAJOR MEDIUM IRRIGATION): Indira Dummugudem Lift Irrigation Scheme is proposed at Rudramkota(V) in Velalrpadu (M) of Khammam District to supply irrigation water to 2,00,000 Acres of remote, backward, drought prone upland areas in Khammam district of Telangana region and Krishna and West Godavari districts of Andhra region and also to provide drinking water facilities enroute the canal system.

Administrative approval was accorded by the Government, vide G.O.Ms.No.249, I & CAD (PW.Maj.Irr,III(A2) Department, dated 30.12.2005 for 1824 crores. The execution of the scheme is divided into 7 packages, in which 3 packages(No. 21, 22 and 31) mainly comprise approach channels and pressure mains in between Rudramkota and Arlapenta, Package no.1/2 comprises of three pump houses meant to lift the required water from the foreshore of Indira Sagar (Polavaram) project near Rudramkota (v) to the Cistern at Arlapenta (v). The balance three packages, viz., packages no.49, 50 and 51 comprise gravity canals and distributary network beyond Arlapenta cistern. All these packages are takenup under E.P.C.system.

Agreements were concluded; vide 5 SE/2007-08, dated 18.05.2007, 6 SE/2007-08, dated 23.05.2007, 9 SE, dated 06.07.2007 and 4 SE/2007-2008, dt.17.5.2007 for packages no.21, 22 and 31 and works grounded. The period of contract is 56 months and the anticipated year of completion of the scheme is 2012.

Under E.P.C. system, the conventional method of giving the quantities against each item of work, while calling for the tenders, is dispensed with. Only project information regarding project features, major components as available are given in project profile of bid documents. Scope of work and basic project parameters of the project will be defined in the bid documents. The bidders shall have to review the data/information provided in the bid documents and satisfy themselves. The contract will quote the bid price in lump sum after careful analysis of cost involved for the performance work considering all basic parameters.

In respect of E.P.C. works, drawings given, list and indexed in bid documents are only indicative of the system as a whole. The contractor will carry out investigation to prepare detailed layout, designs and drawings of all the components of the work as per I.S.codes, I.R.C codes and guidelines issued by the department/government and submit them for approval. As long as there is no change in the basic parameters/scope of work, the agencies are at liberty to adopt latest design techniques for various components of the package and to offer economical design without any modification to the Basic Project Parameters and the agreement amount. Due to such proposals there may be increase and decrease in lengths of approach channels and pressure mains without any change in Basic Project Parameters.

In respect of Packages No.21, 22 and 31 of Indira Sagar Rudramkota Lift Irrigation Scheme, the Agencies of the packages have conducted detailed survey as per the I.S.codes and guidelines of the department and as per the terms and conditions of the agreements and submitted the alignment and H.P.s proposals/designs. The Chief Engineer has inspected the alignments of the three packages and approved them. Then, the designs were submitted to the Chief Engineer, Central Designs Organization has approved the designs of Pressure Mains and in turn, was approved by him.

Investigation for the Package No.1/2 has been conducted by the Agency. Submission of the drawings/designs and approvals by the Competent Authorities are at different stages as pump houses contain lot of components.

In respect of the Packages No.21, 22, 31 and ½ of Indira Sagar Rudramkota Lift Irrigation Scheme, which comprise of works in between Rudramkota and Arlapenta, there is no change in Basic Project Parameters as per the approved alignment and designs and there are no irregularities in execution of the packages.

మ. 1.40

**ii) చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్న అప్రంటీస్ ఉపధ్యాయుల సమస్యల పరిష్కారానికై రక్షణ చర్యలను తీసుకోవలసిన ఆవస్యకతను గురించి**

SRI C. DAMODAR RAJANARASIMHA (MINISTER FOR SCHOOL EDUCATION):

Sir, the Government have introduced the system of appointment of teachers under the "Apprenticeship" method in 1984. Under this method, up on selection teachers are being appointed initially for a period of two years as "Apprentice Teachers" in Government Schools, Panchayat Raj Schools and Municipal Schools in the State. Thereupon, on completion of two years of apprenticeship period, the teachers are regularized.

In the year 2000 also GO Ms. No.72, Education Department, dt. 3-7-2000 orders were issued stipulating four years apprenticeship period to the DSC-2000 selected candidates. In GO Ms. No.75, Education (Ser-VI) Deptt. dt. 19-6-2001 the apprenticeship period for the teachers was reduced from 4 years to 2 years.

Till 2001 they were paid a stipend of Rs.1200/- and Rs.1500/- to the SGT and other equivalent cadres for the 1st year and the 2nd year respectively. Similarly, the teachers appointed to the School assistant posts and equivalent cadre were paid Rs.1500/- and Rs.1800/- per month as stipend for the 1st and 2nd year respectively. The same has been enhanced to GO Ms. No.33 Edn (Ser-VII) Dept. dt. 1-5-2006, from Rs.1800/- to Rs.2250/- and Rs.2250/- to Rs.2700/- per month respectively from the DSC-2003. The remuneration has been enhanced again in GO MS No. 81 Edn, dt. 13-6-2008 from 1800 to 3600 in respect of SGTs for 1st year from Rs.2250/- to Rs.4500/- per month for the second year. In respect of School Assistants from 2250/- to Rs.4400/- per month for 1st year and Rs.2700/- to Rs.4500/- to Rs.5400/- per month for the 2nd year.

These teachers are appointed in regular posts on apprentice basis for the 1st two years after completion of apprentice period they are absorbed as regular teachers with regular scale of pay.

Their issue for counting apprentice period for snaction of notional increments and counting of pensionary benefits is being examined by the Government.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు కొంత వివరంగా చెప్పారు. కాని మా పాయింట్ ఏమిటంటే, అసలు రెగ్యులర్ పోస్టులలో డి.ఎస్.సి. ద్వారా ఫుల్లీ క్వాలిఫైడ్ టీచర్స్‌ను అపాయింట్ చేయడం జరిగింది. మరి వాళ్లను అప్రెంటిస్ అని పిలవడం కరెక్టు అవునా కాదా అన్న విషయాన్ని లాయరు గారైనటువంటి మంత్రి గారు ఒక సారి ఆలోచించాలి. ఫండమెంటల్ రూల్ సబ్‌సడరీ రూల్ అండర్ 104 లో ఈ విషయం చాలా స్పష్టంగా వుంది. Apprentice means a person who has deputed for training and with a view to get employed in Government service. Sir, ఇది ఫండమెంటల్ రూల్సులో వుంది. మీ జీవోలు అన్నీ దీనికి అనుగుణంగానే వుండాలి తప్ప దీనికి భిన్నంగా వుండటానికి వీలు లేదు. అప్రెంటిస్ అని ఎప్పుడంటారంటే, యింకా క్వాలిఫికేషన్సు పూర్తికాక, అతనికి అనుభవం కావలసి వచ్చినప్పుడు వేరే వేరే చోట్ల ట్రెయినింగు అయి, ఆ తర్వాత రెగ్యులర్ పోస్టులో చేసేప్పుడు వుండే పీరియడ్‌ను మాత్రమే అప్రెంటిస్ అని అంటారు.

మంత్రి గారూ, యిక్కడ జీవోలోనే పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలు వున్నాయి. దీనిని కూడా మీరు గమనించాలి. మీరు అప్రెంటిస్‌కు తప్పుగా టైటిల్ యిచ్చారు. ఎప్పుడైతే మీరు అప్రెంటిస్‌కు తప్పుగా టైటిల్ యిచ్చారో, మీరు యిచ్చిన రిక్రూట్‌మెంట్ జీవోలో apprentice period shall count for prohibition.. అని వుంది. అప్రెంటిస్ అంటే ప్రొబెషన్ ఎలా కౌంట్ అవుతుంది? అప్రెంటిస్ అంటే ప్రొబెషన్ కౌంట్ కాకూడదు. అప్రెంటిస్ కాదు

అంటే ప్రొబెషన్ కౌంటు అవుతుంది. కాని మీరే రకరకాల జీవోలు యిచ్చి, 1996 నుంచి లక్షా 94 వేల మందిని యిబ్బంది పెడుతున్నారు. మళ్లీ రేపు రిక్రూట్ చేయబోతున్నారు. అందుచేత దయచేసి మీరు లా ను కూడా జాగ్రత్తగా చూసి, రిక్రూట్‌మెంట్‌ను చూసి వాళ్లు కనుక అన్ ట్రైన్డ్ అయితే మీరు ఆ పేరు పెట్టుకోండి గాని, క్వాలిఫైడ్ అయి, డి.ఎస్.సి ద్వారా అప్పాయింట్ అయిన వారిని అప్రెంటిస్ పేరుతో వేధించ వద్దు.

ఈ విషయంపై మీరు చాలా సార్లు అంగీకరించారు. అయితే, మొన్న సమ్మె సందర్భంగా చర్చలు జరిగాయి. ఆ చర్చలు జరిగితే, అందులో వచ్చే ఏప్రిల్,2009 తర్వాత ఈ విషయమై ఆలోచన చేస్తామన్నారు. ఏప్రిల్ – మే అన్నది కాదు అధ్యక్షా, మీరు ఎంత తొందరగా మీ పాలసీని మార్చుకుని దానిని రెక్టిఫై చేస్తే అంత మంచిది. లేకపోతే, 2008 డి.ఎస్.సి వాళ్లందరూ కూడా బాధపడ్తారు. దయచేసి ఈ జీవో కావాలంటే కూడా నేను మీకు యివ్వగలను. లేదూ మీ దగ్గరుంటే మంచిదే. ఒకసారి చూసి, అప్రెంటిస్ పేరు మీద మీరు చేసిన పొరపాటును, ఆ టైటిల్ పెట్టడం ద్వారా జరుగుతున్న దోపిడీని నివారించాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ అప్రెంటిస్ టీచర్సు అనేటువంటిది ఏ డిపార్ట్‌మెంట్‌లో లేదు. ఒక్క విద్యా శాఖలోనే వుంది. టీచర్సు క్వాలిఫైడ్ అయి, డి.ఎస్.సి.లో సెలక్టయి, రెగ్యులర్ పోస్టులు వున్నప్పటికీ కూడా తక్కువ జీతంతో స్టైఫండ్‌లాగా వారిని అపాయింట్ చేయడం అన్నది చాలా కష్టమైన పని. నిజంగా ఆ టీచర్సు అర్థాకలితో భోజనం చేయడం మంచిది కాదు.

నాకు అర్థం కానిది ఒకటే. ఆ విధంగా అర్థాకలితో వుండటం ఎవరికీ సాధ్యం కాదు. 1994 విజయ భాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శ్రీధర్ శర్మ గారు సెక్రటరీగా వున్నప్పుడు, పి.వి.రంగా రావు గారు - ఇప్పుడు మాజీ మంత్రి కూడా అయిపోయారు ఇప్పుడు ఎమ్మెల్సీ అయ్యారు - మీరు ఎండాకాలం వరకూ మీరు ఆగండి, ఎండాకాలంలో రద్దు చేస్తాం అంటే, మేం నమ్మాము. అలాంటి ఎండాకాలాలు ఇప్పటికి 16 గడచిపోయాయి. నాకు అర్థం కానిది ఒకటే. ఇప్పటి వరకూ వారికి రెగ్యులర్‌గా దొరికే లాభాలు వారికి దొరకడం లేదు. తక్కువ జీతాలు యివ్వడమే కాదు. రెండు సంవత్సరాల పాటు పని చేసిన కాలాన్ని పెన్షన్‌కు గుర్తించడంలేదు. రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు రావడం లేదు. మరి వాటితోబాటు జిపిఎఫ్ సౌకర్యం కూడా రావడం లేదు. జిపిఎఫ్ సౌకర్యం రాకపోవడం వల్ల వారు రెగ్యులర్ స్కేల్ అయినా, ఆ స్కేలు ఫిక్సేషన్ అయినా కూడా ఇన్‌కం టాక్సు రాయితీ కూడా వారికి దొరకడం లేదు. కాబట్టి వారు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2002–03 బ్యాచ్ వారు. అదే విధంగా, 1994 వ సంవత్సరపు బ్యాచ్ నుంచి ప్రతి రెండు సంవత్సరాలలో అపాయింట్ అయిన వారు కూడా సర్వీసు పెన్షన్ కలిపి రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు యిస్తే కొంతైనా వారికి ఊరట కలుగుతుందని నేను మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. మరి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎవరడిగినా వారందరికీ ఎన్నో కోరికలు తీరుస్తున్నారు కాబట్టి, ఈ ఉపాధ్యాయుల విషయంలో కూడా సానుకూలత తెలుపాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఈ అప్రెంటిస్ సమస్య గురించి విద్యా మంత్రి గారు గత ప్రభుత్వాల నుంచి జరిగిన విషయాలన్నీ ఇందులో పొందుపరచడం జరిగింది. గత ప్రభుత్వంలో తక్కువ యిచ్చారు, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పెంచామని చెప్పడం జరిగింది. ఇది వెట్టి చాకిరీ చేయించుకోవడం తప్ప వేరే కాదని నా యొక్క అభిప్రాయమని మనవి చేస్తున్నాను. అంటే ఎమ్.ఏ, ఎమ్.ఎడ్., బి.ఎ., బి.ఎడ్. చేసినటువంటి వ్యక్తిని రూ. 1200 లేక రూ. 1500 లు యిచ్చి ఉద్యోగం చేయించుకోవడం న్యాయమా అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రెండవది, ఈ మధ్యనే జాక్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులంతా సమ్మె చేశారు. ఒక లక్షా 71 వేల మందిని తేల్చేశారు గవర్నమెంట్. లక్షా 71 వేల మందిని అప్రెంటిస్ టీచర్సుకు సంబంధించి తేది. 1-4-2009 తర్వాత నోషనల్ ఇంక్రిమెంట్సు యిస్తాను, పెన్షను కౌంటు చేస్తాను, అంతవరకూ మాట్లాడ వద్దు అని ముఖ్య మంత్రి గారు చెప్పిన మీదటనే గౌరవంగా వారు సమ్మెను విరమించుకున్నారు. నాపాయింట్ ఏమిటంటే, ముఖ్యమంత్రి గారు అంగీకరించిన అంశాన్ని అంతవరకూ వెయిట్ చేయించకుండా, వారు ఈ విషయంలో సింపథటిక్‌గా ఆలోచన చేస్తామని చెప్పారు కాబట్టి, వెంటనే ఆటోమేటిక్ అడ్వాన్సమెంట్ యివ్వాలని కోరుతున్నాను. ఎలాగూ జీవో యిచ్చారు. జీవో నెంబర్ 38లో వున్న ఒక్క చిన్న పొరపాటును నేను యిక్కడ అధికారులకు స్పష్టంగా చెప్పదలచుకున్నాను, ముఖ్యమంత్రి గారి నోటి నుండి వచ్చిన అంశాన్ని జీవోలో పొందుపరచకుండా, పెన్షన్ పదం పెట్టకుండా, ఈ రోజు ఈ డిమాండు కంటిన్యూషన్‌కు వచ్చిన నేపథ్యం జరిగిందని. కాబట్టి, నేను విద్యా శాఖా మంత్రి గారిని కోరేది, వారికి యిచ్చిన హామీని నెరవేర్చి టీచర్ల ఆర్థిక వేదనను పరిష్కరించాలని. వారు అడిగేది గొంతెమ్మ కోరిక కాదు సార్. న్యాయమైన కోరిక. రెండు నోషనల్ ఇంక్రిమెంట్సు ఇవ్వడం అన్నది, పెన్షన్ కౌంట్ చేయడం అన్నది న్యాయమైన కోరిక. ఇది పరిష్కరించడానికి ముఖ్యమంత్రి గారే హామీ యిచ్చారు కాబట్టి, త్వరగా చేయవలసిందిగా మేం డిమాండు చేస్తున్నాం. ముందుగా చేయమని మేం ఈ సందర్భంగా డిమాండు చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి : అధ్యక్షా, రెగ్యులర్ పోస్టులలో పని చేస్తున్నారు కాబట్టి, యిది న్యాయమైన కోరికే. ఇప్పటికే చాలా కాలంగా పెండింగు వుంది కాబట్టి, విద్యా శాఖ మంత్రి గారికి మీ ద్వారా తెలియజేసేది ఏమంటే, దీనిని సత్వరం పరిష్కరించి వాళ్లకు న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజ నర్సింహ : అధ్యక్షా, గౌరవ సభ్యులు దాచూరి రామి రెడ్డి గారు, బి. మోహన రెడ్డి గారు, పోచిమ్ రెడ్డి సుబ్బా రెడ్డి గారు, టి.జి.వి. కృష్ణా రెడ్డి గారు ఈ లక్షా 71 వేల టీచర్సుకు సంబంధించిన అప్రెంటిస్ వ్యవస్థ మీద ప్రభుత్వం స్పందించాలి అన్నారు.

మ. 1.50

ఖచ్చితంగా ఈ అప్రెంటీస్‌షిప్ విధానాన్ని రద్దు చేయాలి, ఆ రెండు సంవత్సరాల అప్రెంటీస్‌షిప్ కాలాన్ని పెన్షన్‌కు వర్తింపచేయాలి, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లను ఇవ్వాలని చెప్పి, నేను ఈ శాఖకు మంత్రినైనప్పటినుండి టీచర్ల సంఘాల నాయకులు, గౌరవ శాసన మండలి సభ్యులు నా దృష్టికి తెస్తూ, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సభ్యులు శ్రీ దాచూరి రామిరెడ్డిగారు అప్రెంటీస్‌షిప్ వ్యవస్థ దాని యొక్క నిర్వచనం రెగ్యులర్ బేసిస్‌లో అపాయింట్ అయిన ఉద్యోగులకు వర్తించదూ అనే ఒక భావనను వ్యక్తం చేసారు. ఈ అప్రెంటీస్‌షిప్ వ్యవస్థ అనేది 1994లో మొదలైయ్యింది. ఈ నాలుగున్నర సంవత్సరాలలో మొదలైయ్యింది కాదు. అయినా, టీచర్లకు సబంధించి ఏ అంశం ఉన్నా, ఏ సమస్య ఉన్నా, దాని పైన సానుకూలంగా స్పందిస్తూ, అనేకసార్లు టీచర్ల సంఘాలతోగాని, గౌరవ శాసన మండలి సభ్యులతోగాని చర్చలు జరిపాం. ఈ మధ్య కాలంలోనే 13 రోజుల సమ్మె జరిగింది. అయినా, ఒక vengeance attitude లేకుండా, టీచర్లంటే మా వాళ్లు అనే భావనతో వున్నాము. ఏది జరిగినప్పటికీ వారికి మా పై విశ్వాసం ఉంది. మేము వారి యొక్క సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాము. ఆ 13 రోజుల సమ్మె దినాలను కూడా డ్యూటీగా పరిగణించామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అది చాలా గొప్పవిషయం.

శ్రీ సి.దామోదర రాజనరసింహ: అదేరకంగా, గతంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం ఐఆర్ 22 శాతం ఎక్కడా ప్రకటించలేదు. 22 శాతం ఐఆర్‌లో సింహభాగం రూ.583 కోట్లు కేవలం మా ఉపాధ్యాయులకే వర్తించిందని నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఉపాధ్యాయులకు సంబంధించి ప్రధానమైన సమస్య అప్రెంటీస్‌షిప్ విధానం. ఒక బహిరంగ సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, అప్రెంటీస్‌షిప్ వ్యవస్థనేగాని, ఆర్థికపరమైన ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఉన్న ఏ సమస్యనైనాగాని వచ్చే ఆర్థిక సంవత్సరం చర్చించుకుందాం, పరిష్కరించే మార్గాన్ని మనం వెతుక్కుందామని చెప్పి ప్రకటించిన విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. దానికి తోడు ఇంకా కొన్ని అంశాలున్నాయి. మొన్న సమ్మెజరిగిన సమయంలో ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన చర్చలు జరిగాయి. దానిపైన కూడా కొన్ని అంశాలు కోర్టులో వున్నాయి. వాటికి సంధించిన మినిట్స్ కాపీని కూడా అందరికీ ఇవ్వడం జరిగింది. దాని పైన త్వరలో సానుకూలమైన నిర్ణయాలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అప్రెంటీస్‌షిప్ విధానం అనేది కరెక్టేనా? చెప్పండి.

శ్రీ పాల్వాయి గోవర్థన్ రెడ్డి: అది తెలుగు దేశం పార్టీ హయాంలో పెట్టారండి.

డా.కె.నాగేశ్వర్: అధ్యక్షా, సానుకూలమైన నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు గనుక, వచ్చే సంవత్సరం ఇచ్చే జీ.ఓ.ను ఇప్పుడే ఎందుకివ్వరు?

శ్రీ సి.దామోదర రాజనరసింహ: అప్రెంటీస్‌షిప్ దాని డెఫినిషను ఒక రెగ్యులర్ ఎంప్లాయికి వర్తించకూడదు. నేను సభ్యులు కె.నాగేశ్వర్ గారికి చెబుతున్నాను. వచ్చే సంవత్సరానికి సంబంధించిన జీ.ఓ.ను ఇప్పుడే ఎందుకివ్వరని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల ఎనిమిది మాసాలలో ఏం మాటిచ్చిందో, ఆ మాట నిలబెట్టుకున్న ఘనత ఈ ప్రభుత్వానిది, రాజశేఖరరెడ్డి గారిది. అప్రెంటిస్ షిప్ వ్యవస్థ ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది కాదు. గత పద్నాలుగు సంవత్సరాల నుంచి ఈ వ్యవస్థ కొనసాగుతున్నది.

(అంతరాయం)

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: ఏ పార్టీకి సంబంధించిన ప్రభుత్వం తీసుకువచ్చింది?

శ్రీ సి. దామోదర రాజనరసింహ: శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ అప్రెంటిస్‌షిప్ వ్యవస్థను తీసుకొచ్చారు. ఆ తరువాత తొమ్మిదిన్నర సంవత్సరాలు మీ పార్టీ పదవిలో వుంది. ఆ తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఏ ఒక్క రోజు కూడా టీచర్లకు న్యాయం చేయలేదు. ఇవాళ 22 శాతం ఐఆర్ ఇచ్చిన ఘనత మాది. రేపొద్దున కూడా ఏప్రిల్‌లో అప్రెంటిస్‌షిప్ వ్యవస్థకు సంబంధించిన ఖచ్చితమైన న్యాయం ఈ ప్రభుత్వం చేయబోతోందని సభాముఖంగా మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

(అంతరాయం)

## ప్రభుత్వ బిల్లులు

## i) 2008, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురపాలక శాసనాల (నాలుగవ సవరణ) బిల్లు

## (ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI KONERU RANGA RAO : Sir, with your permission, I beg to move :

"That the Andhra Pradesh Muncipal Laws (Fourth Amendment) Bill be taken into Consideration."

MR. CHAIRMAN : Motion moved. Now, discussion on the bill.

శ్రీ బి. చెంగళ్ రాయుడు : అధ్యక్షా, ఈ మున్సిపల్ అమెండ్‌మెంట్ బిల్లు ద్వారా నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టేందుకు, మూడు సంవత్సరాలకు బదులు, నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రవేశపెట్టినది చాలా అర్ధవంతంగా ఉంది. వాస్తవంగా ఒకసారి ఎన్నికకాబడిన వ్యక్తి 5 సంవత్సరాలు పనిచేసే విధంగా తీసుకువచ్చుంటే ఇంకా బాగుండేది. అయినప్పటికీ కూడా దీన్ని నాలుగు సంవత్సరాల వరకు తీసుకొచ్చారు కాబట్టి, దీన్ని మనసా, వాచా పూర్తిగా సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశ పెట్టిన మున్సిపల్ సవరణ బిల్లు మనం బురద అంటించుకుని కడుక్కున్నట్లుగా వుంది. వాస్తవానికి గతంలో ఎన్.టి. రామారావు గారు అందుకనే మున్సిపల్ ఛైర్మన్లకు గాని, ఎంపిపిలకు ప్రత్యక్ష ఎన్నికలు పెడితే, దాన్ని ఈ ప్రభుత్వమే ఎత్తివేసి పరోక్ష ఎన్నికలు పెట్టడం జరిగింది. ఈ రోజున పరోక్ష ఎన్నికలుపెట్టి, ప్రజాస్వామ్యపు హక్కులను ప్రజలకు కాలరాయడమే కాకుండా, ఈ రోజున మళ్లా ఇప్పుడున్న కౌన్సిలర్లకు, కార్పోరేటర్లకు వున్న ప్రజాస్వామ్యపు హ క్కులను కూడా కాలరాసే విధంగా, ఈ రోజున మూడు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాలకు పెంచారంటే, ఇంచుమించు ఐదేళ్లు చేసినట్లు. మీరు ఆ హక్కును ఎలా కాలరాస్తారని అడుగుతున్నాను. దీన్ని ఈ రోజున మనం అంగీకరిస్తే, రేపు మీరు చీఫ్ మినిస్టర్‌కు కూడా అభిశంసన తీర్మానం అవసరం లేదని చెప్పి, దాన్ని కూడా రద్దు చేసుకునే అవకాశం వుంది.

(అంతరాయం)

కనుక అధ్యక్షా, దయచేసి మీరు అనవసరమైన ఇబ్బందులకన్నా, మళ్లీ ప్రత్యక్ష ఎన్నికలు పెడతారా, లేదా? ఆ విధానానికి బిల్లు పెడితే మేము సమర్థిస్తామని తెలియజేస్తూ, అదేవిధంగా ఈ బిల్లు మూడు సంవత్సరాలలోపు తీసుకువస్తే బాగుండేది, పోని తీసుకువచ్చినా మూడేళ్ల కాలం దాటిపోయింది. ఇప్పటికే కొంతమంది ఛైర్మన్లని దింపివేయడం జరిగింది. మరి దానికేం జవాబు చెబుతారు? వారి పరిస్థితి ఏమిటి? ఈ బిల్లు వారికి వర్తిస్తుందా, లేదా ? అదేవిధంగా ఆల్‌రెడీ కొన్ని మున్సిపాలిటీల్లో నోటీసులిచ్చున్నారు, టెక్నికల్‌గా ఆ నోటీసుల పరిస్థితేమిటి? ఈ బిల్లు ఆ నోటీసులకు వర్తింపబడి, ఆ నోటీసులు రద్దు అవుతాయా, లేదా? ఈ విషయాలను చెప్పాల్సిందిగా కోరుతున్నాను. అదేరకంగా, కృష్ణా జిల్లాలో కొత్తగా మున్సిపాలిటీలేవో ప్రవేశపెడతామని ఇటీవల మంత్రిగారు చెప్పారు. మరి ఆ మునిసిపాలిటీలేవి? ఎప్పటిలోపు వాటిని చేస్తున్నారనేది తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత, ఈ ప్రభుత్వం చాలా మందికి చాలా చేసిందని అంటున్నారు. ఆ కౌన్సిలర్లని, కార్పోరేటర్లని చాలా వాడుకుంటున్నారు. కాని వాళ్లకు కనీసం గౌరవ వేతనాలు ఇవ్వడం లేదు. మంత్రిగారూ... మీ కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లే ఎక్కువమంది

వున్నారు. కనీసం వాళ్లకి ఆ గౌరవ వేతనాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా వుందేమో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN : Reply by the Minister for Municipal Administration.

డా.కోనేరు రంగారావు : అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు, అవసరమైనటువంటి బిల్లు కూడానూ.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్ : చాలా పెద్ద బిల్లు సార్.

డా. కోనేరు రంగారావు : అధ్యక్షా, రాజేంద్రప్రసాద్ గారు ఇంటర్‌ప్రెట్ చేసి, ఇందులో వారి సందేహాలన్నీ వెలిబుచ్చారు గాని, అలాంటి ప్రమాదకరమైన పరిస్థితులు లేవు. ఈ బిల్లు పెట్టడానికి ముఖ్యమైన ఉద్దేశమేమంటే, ఇవాళ్ల రాష్ట్రంలో దాదాపు రు. 9 వేల కోట్ల పనులు జరుగుతున్నాయి. జెఎన్ఎన్‌యూఆర్ఎం గాని, దానికి అనుబంధ సంస్థలకు సంబంధించినవి గాని, కేంద్ర ప్రభుత్వం నుండి మన రాష్ట్రం చాలా నిధులను తీసుకువచ్చి పనులు చేస్తున్నారు.

మ. 2.00

కేంద్ర ప్రభుత్వం నుంచి మన రాష్ట్రం చాలా నిధులను తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా అవిశ్వాస తీర్మాన కార్యక్రమాలు పెట్టినట్లయితే జరుగుతున్నటువంటి కార్యక్రమాలన్ని కూడా కన్‌ఫ్యూజ్ అవుతాయి. దీనివల్ల గందరగోళాలు ఏర్పడతాయి. మళ్లీ అవిశ్వాస తీర్మానాలు పెట్టి తద్వారా మళ్లీ ఛైర్మన్‌ను ఎన్నుకునే సరికి రెండు మాసాలైనా టైం పడుతుంది. అందువల్ల అలాంటి పరిస్థితులు లేకుండా జరుగుతున్నటువంటి అభివృద్ధి నిరాటంకంగా, మంచిగా జరగాలి, ఎందుకంటే ఇవి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాబట్టి వాటిని మనం సకాలంలో వాడుకోవాలి. అందుచేత మంచిగా జరుగుతుందనే ఉద్దేశ్యంతోనే గందరగోళం లేకుండా మూడు సంవత్సరాలను నాలుగు సంవత్సరాలకు పెంచడం జరిగింది. అది అయిదు సంవత్సరాలు పెడితే బాగుంటుందని గౌరవ సభ్యులు ఒకరు అడిగారు. నాలుగు సంవత్సరాలు మీరు అవిశ్వాస తీర్మానం పెట్టడానికి వీలు లేదంటే అయిదవ సంవత్సరం ఎవరూ పెట్టరు, పెట్టడానికి అవకాశమే ఉండదు. అందుచేతనే ఈ బిల్లు సదుద్దేశ్యంతో పెట్టిన బిల్లు.

రాష్ట్ర అభివృద్ధికి సంబంధించినటువంటి పరిస్థితులను పరిశీలన చేసి ఆ ఉద్దేశ్యంతో ఈ విధంగా జరుగుతున్నటువంటి కార్యక్రమాలకు కొంచం ఆటంకాలు కలుగకుండా ఉండాలనేటటువంటి సద్భావంతో పెట్టినటువంటి బిల్లు తప్ప ఏ ఉద్దేశ్యాలు దీంట్లో లేవు. అందుచేత గౌరవ సభ్యులను అందరిని కూడా ఈ బిల్లును ఆమోదించి జరుగుతున్న అభివృద్ధిని వారు కూడా బలపరచాలని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులను అభ్యర్థిస్తున్నాను.

(అంతరాయం)

అమెండుమెంటు వస్తే ఇంకేం ఉండదు. రాజేంద్రప్రసాద్‌గారు, ఇప్పుడు ఈ అమెండుమెంటు ఒకటి రెండు మునిసిపాలిటీలలోనే ఆమోదించబడ్డాయి. కొంత మంది కోర్టుకు వెళితే స్టే వచ్చింది. కొంత మంది పెట్టిన నోటీసులు వారేమీ ప్రెస్ చేయడం లేదు. అమెండుమెంటు వచ్చిందంటే ఆటోమేటిక్‌గా అన్ని రద్దు అయిపోతాయి. అందుచేత ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 be taken into consideration".

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR.CHAIRMAN: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

**CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: The question is:

“That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill”.

(PAUSE)

“The motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill”.

(అంతరాయం)

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, ఎవ్వరూ ఏ విషయంలోనూ ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇది మంచి ఉద్దేశ్యంతో పెట్టిన బిల్లు. మీరందరూ అప్రిషియేట్ చేయాలి. వేలాది కోట్ల రూపాయలు మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చాయి. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్న విషయం మీకందరికీ తెలుసు. లీగల్‌గా ఏ విధంగా జరగాలో ఆ విధంగానే జరుగుతుంది. This is a very good bill, useful bill, but you all must come forward to support this good bill.

Sir, I beg to move:
“That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 be passed".
MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Fourth Amendment) Bill, 2008 be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now, L.A. Bill No. 35 of 2008. Minister for School Education.

**ii) 2008, ఆంధ్రప్రదేశ్ విద్య (సవరణ) బిల్లు**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI C. DAMODAR RAJANARASIMHA (MINISTER FOR SCHOOL EDUCATION): Sri, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2008.

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Education (Amendment) Bill, 2008".

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

SRI C. DAMODAR RAJANARASIMHA : Sri, I beg to move:

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now sailent features of the Bill.

SRI C. DAMODAR RAJANARASIMHA : I am fortunate that on this day I was born and today I am bringing a bill in this august House, a bill with absolute social justice, justice to the S.Cs., S.Ts. and B.Cs. Being a dalit, I got this opportunity to bring this bill in this House. These are the salient features. The main object is to amend A.P.Education Act, 1982 to provide reservation in Private Educational Institutions namely private recognized aided and unaided schools private aided and un-aided intermediate degree B.Ed. colleges and other educational institutions in the State. This has been necessitated to provide statutory backing to the rules providing communal rotation / roaster to all the private educational institutions. The existing Rule 12 (6) of G.O.Ms.No.1, Education, dated 1.1.1994 relating to the rule of reservation was struck down by the Hon'ble High Court and Supreme Court as there are no provisions in the Act. The proposed amendment will provide job opportunity to the educated meritorious youth belonging to S.Cs.S.Ts. and B.Cs. in all the recognized Aided and un-aided private educational institutions in the State ensuring social justice, consequent on the issue of amendment to the A.P. Education Act 1982. The respective department will frame the rules as required.

(అంతరాయం)

MR.CHAIRMAN:-.Girisham Teacher nick name is given to him. అది కాదండీ బాబు రాజేంద్ర ప్రసాద్ కన్యాశుల్కంలో గిరీశం అనే ఆయన he is a good teacher. His nick name is given to you. Please take your seat, I will allow.

SRI JUPUDI PRABHAKER RAO:- Sir, the State Government wants to provide reservations for SCs, STs & OBCs. ఈ సామాజిక న్యాయం కోసం డా.బాబా సాహెబ్ ఇచ్చినటువంటి రాజ్యాంగం కొన్ని సంవత్సరాలుగా రెండు కోట్ల దళితులు అడుగుతున్నటువంటి ఒక అంశంపై డా.రాజశేఖర్‌రెడ్డి గారు సాహసోపేతమైనటువంటి నిర్ణయం ఇది. ప్రైవేట్ రంగంలో నడుస్తున్న విద్యా సంస్థలు ఏవైతే ఉన్నాయో అవి ఎయిడెడ్ కానివ్వండి, అన్-ఎయిడెడ్ కానివ్వండి, నారాయణ, చైతన్య, నలంద, రామోజీరావు గారి నాయకత్వంలో

నడుస్తున్నటువంటి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కానివ్వండి, అదే విధంగా వందలు వేలుగా పుట్టుకొచ్చినటువంటి ఇంజనీరింగ్ కాలేజెస్ కానివ్వండి - వీటన్నింటిలో దళిత నిరుద్యోగులకు ఎవరు ఉద్యోగాలు ఇవ్వడం లేదు, దీని గురించి అనేక సార్లు డా.రాజేశేఖర్ రెడ్డి గారిని గత మూడు సంవత్సరాలుగా మాల మహానాడు తరఫున అడుగుతున్నాం.

మ. 2 .10

రీసెంట్‌గా వారంరోజుల క్రితం, సార్, ఈ రాష్ట్రంలో మీరు అడిగినవన్నీ ఇస్తున్నారు . రెండు కోట్ల మంది దళితులు అడుగుతున్నారు అని ముఖ్యమంత్రిగారిని అడిగినపుడు, ఈ సమస్య మీద మీకు అడ్డువస్తున్న విషయంపైన ఖచ్చితంగా ఆలోచిస్తామని వారంరోజుల క్రిందట చెప్పడం జరిగింది. ఆ సందర్భంగా నిన్న అసెంబ్లీలో ఒక చట్టం చేసి ఈ రాష్ట్రంలో ప్రైవేటురంగంలో రిజర్వేషన్ ఇవ్వాలని, రిజర్వేషన్లకు అంకురార్పణ చేసిన డా. వైఎస్ రాజశేఖర రెడ్డిగారిని మేము అభినందిస్తున్నాను. వేలాదిగా వున్న దళిత యువకులు, యువతులు అందరూ కూడా ఈ రాజ్యాంగం కల్పించిన హక్కు సద్వినియోగం చెసుకోవాలి. రూ. 100 కోట్ల స్కాలర్‌షిప్ స్కామ్ చేసిన తెలుగుదేశం ప్రభుత్వాన్ని నిలదీయమని ఒక్కరూ కూడా మాట్లాడలేదు. బిజినెస్ స్కూల్స్ పెట్టి, రిజర్వేషన్ ఎందుకివ్వలేదు, అంటే దళితుల దగ్గర నైపుణ్యాం ఉండదు అని పక్కకు తోసేసిన విధానం కనిపిస్తుంది . గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్ అని పేరుపెట్టి వందల వేలుగా పుట్టుకొచ్చిన ఎంఎన్‌సిలలో రిజర్వేషన్ కావాలి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కావాలి, ఇంజనీరింగ్ కాలేజ్‌లలో ఎంటెక్ చేసి పట్టభద్రులైన , పిజిచేసి, విద్యార్థులు ఉన్నారు, ఉద్యోగాలు కావాలి అంటే, వీరికి సబ్జక్టు తెలియదు, ఏవిధంగా పాసయ్యారో మాకు తెలియదు అని హేళన చేసిన గత ప్రభుత్వాన్ని మేము ప్రశ్నిస్తున్నాము, అడుగుతున్నాము . రాజేంద్రప్రసాద్‌గారు చరిత్ర వాస్తవాలు తెలుసుకోవాలని మేము కోరుతున్నాను . ఇది మీ చరిత్ర కాబట్టి మీ చరిత్రను మీరు అంగీకరించాలి . దళితులకు ఏ మాత్రం ఉపయోగపడని మీ ప్రభుత్వం మీరు చేసిన విధానాన్ని మేము స్పష్టం చేయదలచుకున్నాము. అడిగిన విషయాన్ని ఇవ్వకపోగా, దళితులపై మాట్లాడే అధికారం మీకు లేదని తెలుపుతున్నాము. దళితులకు రిజర్వేషన్ కావాలి, అభివృద్ధి కావాలి అని అడిగితే, దళితులను చీల్చిన ఘనత మీది. చరిత్ర హీనులంటారు. కనుక ఇది మేము ధైర్యంగా చెబుతున్నాము. దళితులకు స్కాలర్‌షిప్స్ ఇప్పించడంలో కూడా మీరు విఫలం అయ్యారు .

(ఇంటరప్షన్)

రిజర్వేషన్ గత ప్రభుత్వం ఇవ్వలేకపోయారని చెబితే బాధపడితే దానికి మేము చేసేది ఏమీ లేదు. ఈ ప్రభుత్వం తెచ్చిన ఈ ఎమెండ్‌మెంట్‌కు సంబంధించి ఈ ప్రభుత్వాన్ని తప్పకుండా శ్లాఘించాల్సిన బాధ్యత మనమీద ఉంది . దీనిని అంగీకరించి తీరాలి . రెండు కోట్లమంది దళితులకు సంబంధించి వారికి ఉపయోగపడే ఈ నిర్ణయాన్ని మీరు ఎందుకు క్రిటిసైజ్ చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు . This is not the way.

MR.CHAIRMAN: Please take your seat. అందరూ కూర్చోండి . మీకు బిల్ పాస్ కావాలని ఉందా లేదా?

శ్రీ జూపూడి ప్రభాకర రావు : ఇందులో భుజాలు తడుముకోవాల్సిన అవసరం లేదు . ఈ దేశంలో 85 శాతం మంది ఈ దేశంలో రాష్ట్రంలో ఆకలితో బాధపడుతుంటే వారి ఆకలి తీర్చడానికి వచ్చిన ఈ బిల్‌ను

పాస్ చేసుకోడానికి కొంచెం ఓపిక పట్టాలని కోరుతున్నాను. గుమ్మడికాయల దొంగలు భుజాలు తడుముకోవలసిన అవసరం లేదు.

(ఇంటరప్షన్స్ )

మిస్టర్ ఛైర్మన్ః కూర్చోండి . ఎమిటి ? కొట్టాడడానికి వచ్చారా ఇక్కడకు ?

శ్రీ పి. వి . రంగారావు ః అధ్యక్షా, నాపేరు ప్రత్యేకంగా ఇక్కడ ప్రస్తావించడం జరిగింది కాబట్టి ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాను . ఉపాధ్యాయ మిత్రులు ప్రత్యేకంగా నాపేరు తీసుకున్నారు కాబట్టి ఒక విషయం స్పష్టంచేసి తరువాత మంత్రిగారిని అభినందిస్తాను . డిసెంబరు 11, 1994 లో కాంగ్రెస్ ప్రభుత్వం లేదు, ఆ తరువాత ఎన్ టి రామారావుగారి ప్రభుత్వం వచ్చింది . 11 జనవరి, 1994 వరకు నేను ఎడ్యుకేషన్ మినిస్టరుగా ఉన్నాను . అప్పుడు ఈ జివో రాలేదు . అప్రంటీస్ అనే పదం నేను ఉపయోగించలేదు . నేను రాసినపదం ప్రొబేషనరీ . ప్రొబేషనరీ అనే పదం తీసివేసి, అప్రంటీస్ అని రాసింది మా తరువాత వచ్చిన ప్రభుత్వం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కాదు . అది నేను స్పష్టం చేస్తున్నాను. మా మిత్రుడు చిరంజీవి రాజ నర్సింహ చాలా పుణ్యాం చేసుకున్నాడు . వారి పుట్టినరోజునాడు దళితులకు ఉపయోగించే అద్భుతమైన ఎమెండ్‌మెంట్ తెచ్చారు . వారి తండ్రి మా నాన్నగారి దగ్గర మంత్రిగా పనిచేశారు . ఈ రోజు ఆయన కొడుకు దళితుల మంచికోసం ప్రైవేటు సంస్థలకు ఈ రిజర్వేషన్ ఇవ్వడం అనేది ఆయన చేసుకున్న అదృష్టంగా భావిస్తూ, హృదయపూర్వకంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు అందజేస్తూ, 'తుమ్ జీయో హజారోసాల్ హర్ సాల్ కే హోదిన్ పచాస్ సాల్'. May god bless you.

శ్రీ కె . ఎస్ . లక్ష్మణ రావు ః అధ్యక్షా, ఈరోజు విద్యామంత్రిగారు ఈ బిల్‌ను ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను . రెండు విషయాలు చెప్పదలచుకున్నాను . ఈ బిల్‌లో ఎయిడెడ్ విద్యాసంస్థలలో రిజర్వేషన్ అన్నారు . 1995-96 నుండి ఎయిడెడ్ పాఠశాలలకు రిక్రూట్‌మెంట్ లేదు . ఈ బిల్ పర్పస్ సర్వ్ కావాలంటే ఎయిడెడ్ పాఠశాలలకు రిక్రూట్‌మెంట్‌కు అనుమతి ఇస్తే బిల్‌కు అర్థం ఉంటుంది . అన్ ఎయిడెడ్ ప్రైవేటు విద్యాసంస్థల వారు వారి ఇష్టం వచ్చినట్లుగా టీచర్లను రిక్రూట్ చేసుకుంటున్నారు. ఈ బిల్ చట్టం అయిన తరువాత దీని పర్పస్ నెరవేరాలంటే ఐదుగురు ప్రభుత్వ ప్రతినిధులు సభ్యులుగా ఉండేవిధంగా ఒక కమిటీని ఉంచి, దానికి జివో జారీ చేస్తూ, బిఇడి, డిఇడి క్వాలిఫికేషన్ రిజరేషన్స్‌లో ఉండేవిధంగా జివో తెస్తే ఇది సక్రమంగా అమలుకావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి మంత్రిగారు ఖచ్చితంగా ఆ విధమైన చర్యలు చేపట్టాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ మల్లు భట్టి విక్రమార్క ః అధ్యక్షా, ఈ భారతదేశంలో ఉన్న సామాజిక అంతరాలను తొలగించి, సమసమాజ స్థాపనకు పనిచేయాలనే దానిలో భాగంగా అనేక సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాలు, పార్టీలు చేసిన అనేక కార్యక్రమాలలో భాగంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ప్రైవేటు విద్యా సంస్థలలో కూడా ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో తెచ్చిన ఈ బిల్‌ను మనసా వాచా సమర్థించుతూ, దీనిని తీసుకుని వచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని, విద్యాశాఖ మంత్రిగారిని అభినందిస్తున్నాను .

మ. 2.20

ఈ కార్యక్రమములో మరొక చిన్న సూచన ఏమిటంటే ప్రైవేటు పాఠశాలల్లో ఏ విధంగా ఐతే ఉద్యోగస్థులకు రిజర్వేషన్ కల్పిస్తున్నారో, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో, కార్పొరేట్ పాఠశాలల్లో, పెద్దయెత్తున ఈ వర్గాలకు ఉపయోగపడడం కోసం విద్యార్థులకు కూడా ఆ కాలేజీల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించేందుకు తోడ్పడితే ఇంకా పెద్దయెత్తున మేలు జరుగుతుందనే ఉద్దేశంతో మీ ద్వారా నేను గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి స్కూల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఖచ్చితంగా విద్యార్థులకు అడ్మిషన్ టైమ్‌లో కూడా కల్పించాలని నేను మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, మొట్టమొదటిగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖామాత్యుల వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లును స్వాగతిస్తున్నాం. కానీ చట్టం చేసి, దాన్ని గాలిలో వదిలివేయకుండా చట్టం అమలుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. ఎందుకంటే 1982 సంవత్సరంలో విద్యా చట్టం తీసుకుని వచ్చిన తర్వాత జి.ఓ.యం.ఎస్. నెం.1 ను తీసుకువచ్చారు. ఆ జి.ఓ.లో వున్న లొసుగుల కారణంగా ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం సుప్రీమ్ కోర్టుకు వెళ్లడం జరిగింది. సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన జడ్జిమెంటుకు అనుకూలంగా ఈ రోజున సభలో బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. "Already right to education bill"లో ఇది పొందుపరచబడినటువంటి అంశం. దాన్ని ఈ విధంగా బిల్లు రూపంలో సభ ముందు వుంచినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. యస్.సి., యస్.టి., బి.సి. లకు సంబంధించినటువంటి రిజర్వేషన్ అనేది ఊరికే కాగితాల్లో వ్రాసుకోవడానికి కాకుండా అమలుకు అవకాశం కల్పించే పద్ధతిలో జరిగినప్పుడు మాత్రమే ఈ బిల్లుకు సార్థకత చేకూరగలదని నేను భావిస్తున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, విద్యా చట్టంలో మార్పుకు సంబంధించిన బిల్లును ఈరోజు వరకు అంటే రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి శ్రీ సి.దామోదర రాజనర్సింహ గారి జన్మ దినం వరకు ఎందుకు దాచి వుంచారో మాకు తెలియదు గానీ, వారికి నా తరుపున ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రెండవది వారు వంద సంవత్సరాలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులతూగాలని చెప్పి వారిని మీద్వారా ఆశీర్వదిస్తున్నాను. యస్.సి., యస్.టి., బి.సి. కులాల కొరకై ఇటువంటి బిల్లు తీసుకురావడం ఎంతో ముదావహం. ఎంతో ధైర్యంతో ఈ బిల్లును తీసుకువచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారైన శ్రీ వైఎస్. రాజశేఖరరెడ్డి గారికి, రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ మంత్రి గారైన శ్రీ సి. దామోదర రాజనర్సింహ గారికి నా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఐతే ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలు చాలా బలోపేతంగా వున్నాయి. ఎంత బలోపేతంగా వున్నాయంటే ఇన్ని రోజుల వరకు వారిపై అదుపు, ఆజ్ఞ లేకుండా, డబ్బులు పెద్ద యెత్తున సంపాదించుకుని చాలా బలంగా పటిష్టమైన స్థితిలో వున్నాయనే విషయాన్ని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఖచ్చితంగా రిజర్వేషన్ విధానాన్ని పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎప్పుడైతే మనం ప్రైవేటు స్కూల్స్, కళాశాలల గురించి ఆలోచన చేస్తున్నామో, ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో మొత్తం 6,500 సక్సెస్ పాఠశాలలను నెలకొల్పనున్నారు. అందులో అన్ని సబ్జక్టులకు ఉపాధ్యాయులను ఇచ్చారు. కానీ ఫిజికల్ డైరెక్టర్ మరియు పండిట్ గ్రేడ్ 1 టీచర్ల సంఖ్యను మాత్రం తగ్గించారు. ఆ పోస్టుల్లో ఉపాధ్యాయులను అవసరం మేరకు నియమించినట్లైతే, రాష్ట్రంలో విద్య విషయానికి సంబంధించి చరిత్ర సృష్టించడం ఖాయమనే విషయాన్ని నేను మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తూ, ఈ బిల్లును నేను మనసారా ఆమోదిస్తున్నాను.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, గౌరవ విద్యా శాఖ మంత్రి, శ్రీ సి.దామోదర రాజనర్సింహ గారికి సభ తరుపున, సభ్యులందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, ఇంత చక్కటి బిల్లును వారి జన్మదిన సందర్భంగా సభలో ప్రవేశపెట్టినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఇదే రోజున ఉపాధ్యాయుల నియామకపు

డి.యస్.సి. నోటిఫికేషన్ కూడా ప్రకటించి వుండింటే, నిరుద్యోగులు కూడా మంత్రి గారి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకునే వారు. నేను ఈ సందర్భంగా ఒక సూచన చేయదలచాను. ప్రధానంగా ఎద్దైతే నియామకాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించారో, అదే విధంగా పేద విద్యార్థులకు సీట్ల సౌకర్యాన్ని కల్పిస్తూ, ఆ విధానాన్ని మన ఆధీనంలో వుంచుకుని నియంత్రణ చేసేందుకుచర్యలు తీసుకోవాలి. ఎందుకంటే ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలపై ప్రభుత్వానికి నియంత్రణ వుండటం లేదు కాబట్టి, పూర్తి నియంత్రణకై , ప్రతి మూడు జిల్లాలకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయుల తరుపున శాసన మండలి నందు సభ్యులు వున్నారు, మేము ఉపాధ్యాయుల సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై వాటిపై పూర్తి అవగాహన వున్నవారం కాబట్టి, నియంత్రణకు సంబంధించి ఒక బోర్డును ఏర్పాటు చేసి అందులో ఉపాధ్యాయుల నియోజకవర్గాల నుండి ఎన్నికైనటువంటి మండలి సభ్యులను సభ్యులుగా చేర్చి, విధులు, అధికారాలను అప్పజెప్పినట్లైతే, మేము పర్యవేక్షించి, సలహాలిచ్చి ప్రభుత్వానికి మా యొక్క సహాయ సహకారాలందించగలమని చెప్పి, మీద్వారా గౌరవ మంత్రి గారికి నేను సూచన చేస్తున్నాను.

శ్రీ చుక్కారామయ్య: అధ్యక్షా, ఈ రకమైన బిల్లును సభలో ప్రవేశపెట్టడం, ఈనాడున్నటువంటి ఎకానమీ దృష్ట్యా చాలా అవసరం. మనం లిబ్రలైజేషన్, ప్రైవేటైజేషన్‌కు ఒప్పుకున్నాం కాబట్టి ఈనాడు ప్రొడక్షన్ అంతా ప్రైవేటు యాజమాన్యం లో జరుగుతున్నది. నలభై సంవత్సరాల క్రితం ఫ్యాక్టరీలన్నీ కూడా ప్రభుత్వ ఆధీనంలో నడిచేవి కాబట్టి వాటిల్లో రిజర్వేషన్ విధానం ప్రభుత్వ ఆధీనంతో నడిచేది. కానీ ఈనాడు మనం తీసుకున్నటువంటి ఎకానమి దృష్ట్యా ప్రైవేటు యాజమాన్యంతో జరుగుతున్నది. అందువలన ఫ్యాక్టరీల్లో వాళ్లకు కావలిసిన వ్యక్తులతో నియామకాలు జరుగుతున్నాయి. ఈనాడు బిల్లును ప్రవేశపెట్టడం వలన కనీసం సమాజ పరివర్తనకు అవకాశం వుంటుంది కాబట్టి మీరు ఈ బిల్లును సభ లో ప్రవేశపెట్టినందుకు నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని అభినందిస్తూ, రిజర్వేషన్ విధానాన్ని కేవలం స్కూళ్ల వరకే పరిమితం చేయకుండా, పరిశ్రమల్లో కూడా ఆ విధానం తీసుకురావల్సిన అవసరముందని నేను మీకు మనవి చేస్తున్నాను. అది చాలా ప్రధానం. ఎందుకంటే ప్రభుత్వం రిజర్వేషన్ విధానం కేవలం స్కూళ్ల వరకే పరిమితం చేస్తుంది. స్కూళ్లకే కాకుండా, టీచర్ల నియామకంలో మాత్రమే కాకుండా విద్యార్థులకు అడ్మిషన్ టైమ్‌లో రిజర్వేషన్ అవకాశాలను ఎక్కువగా కల్పించండి, అప్పుడు బిల్లుకు సార్థకత కల్గుతుందనేది నా అభిప్రాయం. రిజర్వేషన్ ఫర్ స్టూడెంట్స్. అదే కాకుండా దీన్ని పరిశ్రమలకు కూడా వర్తింపజేయండి. చివరకు మన యొక్క వ్యక్తిగత టాలెంట్‌ను, ఎక్సలెన్సీని కూడా కాపాడుకోవాలనే ఉద్దేశంతో, డి.ఇడి., బి.ఇడి. కోర్సుల్లో టాలెంటెడ్ యస్.సి. స్టూడెంట్స్‌ను తీసుకుని వారికి స్కాలర్‌షిప్పు ఇచ్చే సౌకర్యాన్ని కల్పించినట్లైతే, మంచి టీచర్లతో ఈ యొక్క ప్రొవిజన్‌ను ఉపయోగించుకుని ఉత్తమమైన ఉపాధ్యాయ వృత్తిలో రాణించడానికి అవకాశం వుంటుంది. ఎప్పుడైనా సరే టాలెంటను మాత్రం కాంప్రమైజ్ చేయకండి. దానివల్ల మనకు రాబోయే కాలంలో స్టాండెర్డ్స్ పడిపోవడానికి ఆస్కారం వుంటుంది. కాబట్టి ప్రభుత్వం ఇంత ఉదారంగా ముందుకు వచ్చినప్పుడు, స్టాండెర్డ్స్‌ను కూడా కాపాడుకునే విధంగా ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వానికి నేను మీద్వారా తెలియజేస్తూ, మరొకసారి విద్యా శాఖ మంత్రిగారికి నా అభినందనలు తెలుపుకుంటూ, నాలుగు కాలల పాటు నిలిచే ఇలాంటి బిల్లుకు నా ఆమోదాన్ని తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, బిల్లును సభయందు ఏకగ్రీవంగా అంగీకరించి ఆమోదించాల్సింది. చర్చ మాత్రమే జరగాల్సింది. కానీ వివాదాలు జరగాల్సిన అవసరం లేదు. ఇంత చర్చ అటువంటి మంచి ఉత్తమమైన బిల్లుకు అవసరం లేదనేదే నా భావన. అయితే, ఈ బిల్లు అమలు కావడానికి సంబంధించి మాకంతా భయాందోళనలు వున్నాయి. అమలు కావడం చాలా కష్టం. బిల్లు కాగితాల్లో మాత్రమే వుంది. అసలుకు ప్రైవేటు స్కూళ్లల్లో యాజమాన్యాలు ఉపాధ్యాయ నియమకాలు ఏ విధంగా చేస్తున్నారనే దానిపైన ఎవరికి ఎలాంటి స్పష్టత, అధికారం లేదు. యాజమాన్యాలు మెయింటెనెన్స్ చేస్తున్నటువంటి టీచర్ల రిజిష్టర్లు నిజానికి వారికి సంబంధించినటువంటివి కావు. రిజిష్టర్‌లో వున్న

వివరాలు పేరు, అక్కడ పనిచేస్తున్నటువంటి టీచర్ల పేరు. రేపు కూడా నిజానికి మీరు చెప్పిన విధంగానే పేర్లు, వివరాలు వుంటాయి. కానీ పనిచేసేటటువంటి టీచర్లలో మాత్రం ఒక్కరు కూడా ఇలాంటి వాళ్లు వుండరు. ఈ రకమైన పద్ధతి చాలా స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు, ఏ మెకానిజం దీన్ని అమలు చేయడానికి ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఏర్పరుస్తారనేది చాలా కీలకమైన అంశంగా ఉంటుంది. దీన్ని మంత్రి గారు గమనించాలి. రెండవది దీన్ని అన్నిరకాల విద్యా సంస్థలకు వర్తింపజేస్తున్నారా? లేకపోతే, కేవలం పాఠశాల విద్యకే పరిమితం చేస్తున్నారా? ఎందుకంటే ప్రైవేటు రంగంలో రాష్ట్రంలో చాలా బి.ఇడి. కళాశాలలు నెలకోల్పబడ్డాయి. డైట్‌లో డి.ఇడి. కళాశాలలు బయట చాలా వచ్చినవి. వాటన్నిట్లో కూడా ఈ విధానం వర్తింపజేసేవిధంగా అమలు చేయండి. అక్కడ చాలా ముఖ్యం. టీచర్లను తయారుచేసే సంస్థల్లో ఒక దళితుడు అక్కడ న్యాయంగా వుండినట్లైతే, న్యాయమైనటువంటి పద్ధతుల్లో అతను విద్యార్థులను తయారు చేయడానికి అవకాశం వుంటుంది. దాన్ని ప్రభుత్వం ఉపయోగించుకోవాలని నా సూచన. అట్లాగే ఢిల్లీ కోర్టు ఒక జడ్జిమెంటు ఇచ్చింది. దానిపై తర్జనభర్జనలు జరిగాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఖచ్చితంగా 25 శాతం మంది విద్యార్థులను బయటివాళ్లను చేర్చుకోవాలని చెప్పి కోర్టు తీర్పు ఇచ్చింది. సందీప్ ఆ తీర్పుపై పెద్ద ప్రయత్నం చేశాడు. దాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇప్పుడు కాకున్నా, వేరొక సందర్భంలో దాన్ని ఉపయోగించుకుని ఖచ్చితంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం మేరకు దళిత విద్యార్థులు వుండే విధంగా చూసినప్పుడే, ఈ బిల్లుకు మరింత పరిపుష్టత ఏర్పడుతుందని మీకు మనవి చేస్తూ, విద్యా మంత్రి గారి జన్మ దిన సందర్భంగా ఇలాంటి బిల్లు తెస్తునందుకు, తెచ్చే అవకాశం మీకు దక్కినందుకు కూడా మీకు నా ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఈ బిల్లును నూటికి నూరు పాళ్లు బలపరుస్తున్నాం.

శ్రీ జి.తిప్పేస్వామి: అధ్యక్షా, మొట్టమొదటిసారిగా రాష్ట్ర విద్యా శాఖా మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సభ తరుపున ప్రత్యేకంగా రాష్ట్ర విద్యా శాఖా మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

శ్రీ జి.తిప్పేస్వామి: నా తరుపున కూడా ప్రత్యేకంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ఈనాడు విద్యారంగంలో యస్.సి., యస్.టి., బి.సి. కులాలకు రిజర్వేషన్ విధానం కల్పించేందుకు తీసుకువచ్చేది ఈ బిల్లు. ఒక విప్లవాత్మకమైన నిర్ణయాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి గారైన డా.వైయస్.రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో తీసుకోవడమనేది చాలా హర్షించదగిన విషయం.

మ. 2.30

ఒక దమ్ము, ధైర్యం, తాహతు ఉన్నటువంటి నేత మన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు. ఆ విధంగా ఉండడంతోనే మరి ఈ రోజు తీసుకువచ్చాము. మహాత్మా జ్యోతీరావు పూలే ఆదర్శం తోను, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనూ, ఈ రోజు, ఈ బిల్లుని తేవడం, మన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని అభినందిస్తూ, మరి ఈ రోజు మన కాంగ్రెస్ పార్టీ మూలాన ఈ పాటికి ఇంతమంది చెప్పిన విధంగా గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ ప్రైవేటైజేషన్ రావడంతో, మరి ఈరోజు అనేకమైనటువంటి ఎం.ఎన్.సి. కంపెనీలు ఈ దేశంలో రాబోతున్నాయి, వచ్చాయి, ప్రైవేటు రంగంలో కూడా, కర్మాగారాలలో కూడా రిజర్వేషన్ తీసుకోవలసిన అవసరం చాలా ఉంది. మరి ఇందులో మన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు భారతదేశంలో మొట్టమొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఈ యొక్క

బిల్లును, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో కూడా ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పించడానికి మీ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా చాలా సంతోషమైనటువంటి విషయం, నా యొక్క సూచన ఏమిటంటే ఈ యొక్క బిల్లు ఏమైతే తెచ్చినారో, చిత్తశుద్ధితో అమలయ్యే విధంగా చూడవలసిన బాధ్యత అధికారుల మీద ఉంది. ఆ విధంగా ఆదేశించాలని, డైరెక్ట్ చెయ్యాలని కోరుకుంటూ మన ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారిని, మన విద్యాశాఖా మంత్రి దామోదర రాజనర్సింహ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఈ బిల్లుని సమర్థిస్తున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ : ఛైర్మన్‌గారు, గౌరవ శాసన మండలి సభ్యులు అందరూ కూడా వారి వారి సూచనలు, సలహాలు, అనుమానాలు వ్యక్తం చేశారు. అధ్యక్షా, లక్ష్మణ్ రావుగారు 'ఎయిడెడ్ పాఠశాలలలో రిక్రూట్‌మెంట్ నిలిపివేయడం జరిగింది, ఏ రకంగా ఈ రిజర్వేషన్ ప్రక్రియను విజయవంతంగా అమలు చేస్తారు ' అనే సందేహాన్ని వారు వ్యక్తం చేశారు. మిత్రులు భట్టిగారు కూడా 'విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో కూడా రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి' అనే విషయాన్ని వ్యక్తం చేశారు. సుబ్బారెడ్డిగారు 'గాలిలో దీపంలాగా ఉండకూడదు, ఆచరణ సాధ్యం కావాలి, సంపూర్ణత ఉండాలి' అని చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ రెడ్డిగారు 'పీ.ఈ.టీ., పీ.డీ.గా లాంగ్వేజ్ పండిట్లు అందరికీ కూడా స్కూల్ అసిస్టెంట్లుగా ప్రకటించాలని, సక్సెస్ స్కూల్స్‌కి ప్రకటించాలి' అని చెప్పి వారుగా సలహా ఇచ్చారు. ప్రధానంగా బాల సుబ్రహ్మణ్యం గారు 'చాలా కష్టాలు ఉంటాయి, ఇందులో ఆచరణలో' అని చెప్పేసి, ఆయన వ్యక్తం చేశారు. తరువాత పెద్దలు చుక్కా రామయ్యగారు 'ఈ లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌కు సంబంధించి చాలా మటుకు ఈ ప్రొడక్షన్ అనేది ప్రైవేటు రంగంలో జరుగుతుంది కనుక దాని పైన కూడా దృష్టి సారించి ఆ రంగంలో కూడా రిజర్వేషన్లు కావాలి' అని చెప్పేసి వారు సలహా ఇచ్చారు. అధ్యక్షా, ఏది ఏమైనా ఈ బిల్లు, ఒక యాక్ట్ కాబోతున్నది. ఈ బిల్లు విజయవంతంగా రాష్ట్రంలో ఉన్న అన్ని విద్యాసంస్థలలో రిజర్వేషన్ ప్రక్రియను విజయవంతంగా అమలుపరచాలంటే, జిల్లా స్థాయిలో ఒక వ్యవస్థని ఏర్పాటు చేయాలి. ఆ వ్యవస్థను ఏర్పాటు చేసి, నిష్ణాతులైన విద్యావంతులకు, అరుదైన అవకాశం ఇచ్చి, వారికి ఆ ఉద్యోగ అవకాశం, ఉద్యోగ భద్రత ఇస్తే, వారి జీవితాలు సెటిల్ అవుతాయి. రాష్ట్ర స్థాయిలోగానీ, జిల్లా స్థాయిలో గానీ యంత్రాంగాన్ని పటిష్ట పరచాలా, ఒక కమిటీని వేయాలా, ఏ రకంగా నియంత్రించాలి అన్న అంశంపైన ప్రభుత్వం పరిశీలన చేసి, రూల్స్ ఫ్రేమ్ చేస్తుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రభుత్వానికి నిబద్ధత ఉంది, పట్టుదల ఉంది, కమిట్ మెంట్ ఉంది, సోషల్ జస్టిస్, అందరికీ న్యాయం చేకూర్చాలి అన్న పట్టుదలతోటి ఈ యొక్క యాక్ట్‌ను విజయవంతంగా ఎస్.సి.లకు, ఎస్.టి.లకు, బి.సి.లకు వర్తించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN : The question is –

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered..

## CLAUSES 2 AND 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE.

MR. CHAIRMAN.: There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula land Long Title.

The Question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI C. DAMODAR RAJANARSIMHA : Sir, I beg to move.

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 be passed."

MR.CHAIRMAN : - Motion moved. The question is :

"That the Andhra Pradesh Education (Amendment) Bill, 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR. CHAIRMAN: Now Statatics for the sixth session.

**ఆరవ సమావేశపు గణాంక వివరముల పట్టిక**

**(01-12-2008 నుండి 05-12-2008 వరకు)**

| | |
|---|---|
| 1. No. of days for which the Council sat. | 5. |
| 2. No. of hours for which the Council worked. | 14 Hrs.42 Mts. |
| 3. No. of Starred Questions answered orally. | 32. |
| 4. No. of answers to -starred questions placed on the Table of the House on 5.12.2008. | 25. |
| 5. No. of answers to Un-starred questions placed on the Table of the House on 5.12. 2008. | 1. |
| 6. No. of Notices under Rule 311 and Statement made by the Ministers. | 2. |
| 7. No. of Supplementaries. | 73. |
| 8. No. of answers to Short Notice Questions placed on Table of the House on 5.12.2008. | 5. |
| 9. No. of Notices under Rule 70 admitted and statements Made by the Ministers. | 2. |
| 10. No. of speeches made by the Members. | 38 |
| 11. No. of statements made by the Ministers. | 13 |
| 12, No. of Bills passed. | 4 |
| 13. No. of Short Discussions. | 1. |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 5.12. 2008**

| | |
|---|---|
| 1. Indian National Congress. | 39 |
| 2. Telugu Desam Party. | 13 |
| 3. Communist Party of India (Marxists) | 01 |
| 4. Communist Party of India. | 02 |
| 5. All India Majlis Ittehad-Ul-Muslimeen. | 01 |
| 6. Progressive Democratic Front. | 07 |
| 7. Democratic Peoples Front. | 04 |
| 8. Independents. | 06. |
| 9. Nominated. | 12 |
| 10. Vacant. | 05 |
| Total | 90 |

MR. CHAIRMAN: - With the consent of the House, I adjourn the House sine die.

(The House then adjourned sine die at 2.35 p.m).

*****